RNI TELTEL/2024/89620

# నేటి శుభోదయం

ప్రతి క్షణం – ప్రజల కోసం

తెలుగు దినపత్రిక







ప్రచురణ : తెలంగాణ, సంపుటి 02, సంచిక 328, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -12, మంగళవారం - 03 - మార్చి - 2026 , వెల రూ.5/-

## పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో 24X7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు

- అవసరమైన సమన్వయం, సహాయం అందించేందుకు ఈ కంట్రోల్ రూమ్ పనిచేస్తుంది
- 3 ప్రస్తుతం ఇరాన్, గల్ఫ్ తదితర ప్రాంతాల్లో ఉన్న తెలంగాణ పౌరులు, తెలంగాణలో ఉన్న వారి కుటుంబ సభ్యులు ఎలాంటి ఇబ్బందులు, ప్రయాణ అంతరాయాలు,




అత్యవసర పరిస్థితులు ఎదురైతే ఈ కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చు.

## ఇజ్రాయెల్ ప్రధాని కార్యాలయంపై దాడి చేశాం...




ఢిల్లీ: మధ్యప్రాచ్యంలో యుద్ధ మేఘాలు మరింత ముదురుతున్నాయి. ఇరాన్–ఇజ్రాయెల్ మధ్య జరుగుతున్న భీకర పోరు సోమవారం నాటికి మూడో రోజుకు చేరుకోగా, పరిస్థితి ఊహించని మలుపులు తిరుగుతోంది. ఇజ్రాయెల్ ప్రధానమంత్రి

# ఏపీ, తెలంగాణ కాంగ్రెస్ నేతలతో రాహుల్ గాంధీ సమావేశం

### తెలంగాణలో జరగనున్న రాజ్యసభ ఎన్నికలపై ఈ పర్యటనలో ప్రధానంగా చర్చలు

- తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పీఏసీల సంయుక్త భేటీకి రాహుల్ గాంధీ
- డీసీసీ అధ్యక్షుల శిక్షణా శిబిరంలో పాల్గొని దిశానిర్దేశం
- తెలంగాణలో రెండు రాజ్యసభ స్థానాల ఎన్నికలపై ప్రధానంగా చర్చ
- అభ్యర్థుల ఎంపికపై కసరత్తు.. రేసులో పలువురు సీనియర్ నేతలు
- రెండు సీట్లు గెలుచుకోవడంపై ధీమాతో ఉన్న కాంగ్రెస్ అధిష్ఠానం



ఢిల్లీ: లోక్‌సభ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాహుల్ గాంధీ తెలంగాణలో పర్యటించారు. తెలంగాణ, ఏపీ కాంగ్రెస్ పార్టీల రాజకీయ వ్యవహారాల కమిటీల (పీఏసీ) సంయుక్త సమావేశంలో ఆయన పాల్గొన్నారు. వికారాబాద్‌లోని ఎస్‌ఏపీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో ఈ సమావేశం జరిగింది. పార్టీ సంస్థాగత బలోపేతం, ముఖ్యంగా తెలంగాణలో జరగనున్న రాజ్యసభ ఎన్నికలపై ఈ పర్యటనలో ప్రధానంగా చర్చలు జరిగాయి. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి మిగతా.. 2లో




## ‘వెలుగుమట్ల’లో అక్రమంగా వసూలు చేసిన సొమ్మును పేదలకు ఇప్పిస్తాం

### అర్హులకు 15 లోపు ఇళ్లు మంజూరు చేస్తాం

### రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

ఖమ్మం: వెలుగుమట్ల వినోబాభావే నగర్ భూదాన్ భూముల్లో తొలగించిన ఇళ్ల నిర్వాసితుల్లో నిరుపేదలు ఉన్నమాట వాస్తవమేనని, అర్హులకు ఈ నెల 15వ తేదీలోపు నివాసస్థలంతో పాటు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ముగ్గు పోస్తామని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. మిగతా.. 2లో

## శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశం.. అఫిడవిట్ దాఖలు చేయాలని దేవస్వమ్ బోర్డు నిర్ణయం




మహిళలందరికీ ప్రవేశం కల్పిస్తూ 2018లో సుప్రీంకోర్టు తీర్పు

తీర్పును సమీక్షించాలని కోరుతూ దాఖలైన పిటిషన్లు

## గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న ప్రవాసాంధ్రులను సురక్షితంగా తీసుకురావాలి

- యుద్ధ వాతావరణం కారణంగా వేలాది మంది ఆందోళన
- విమాన సర్వీసుల రద్దుతో ఎక్కడికక్కడ నిలిచిపోయిన ప్రయాణికులు
- కేంద్రంతో సమన్వయం చేసుకుని ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని సూచన
- బాధితుల కోసం



కంట్రోల్ రూమ్, హెల్ప్‌లైన్ నెంబర్లు ఏర్పాటు చేయాలి

అమరావతి: మధ్య ప్రాచ్య దేశాల్లో నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో అక్కడ చిక్కుకుపోయిన ప్రవాసాంధ్రులను తక్షణమే సురక్షితంగా మిగతా.. 2లో



## పశ్చిమాసియా ఉద్రిక్తతలపై ప్రధాని మోదీ ఆందోళన

- భారత్ ఎప్పుడూ శాంతికి కట్టుబడి ఉంటుందన్న మోదీ
- దౌత్యం, చర్చల ద్వారానే పరిష్కారం కనుగొనాలనేది మన దేశ విధానమని వ్యాఖ్య
- పశ్చిమాసియా దేశాలలో ఉన్న మన పౌరుల భద్రతపై కేంద్ర అప్రమత్తంగా ఉందన్న ప్రధాని

ఢిల్లీ: పశ్చిమాసియాలో నెలకొన్న ప్రస్తుత పరిస్థితులు అత్యంత ఆందోళనకరంగా ఉన్నాయని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. ఢిల్లీలో కెనడా ప్రధాని మార్క్ కార్నీతో జరిపిన ద్వైపాక్షిక చర్చల అనంతరం నిర్వహించిన ఉమ్మడి మీడియా సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్ ఎప్పుడూ శాంతి, స్థిరత్వానికి కట్టుబడి ఉంటుందని, ఎలాంటి వివాదాలకైనా దౌత్యం, చర్చల ద్వారానే పరిష్కారం కనుగొనాలన్నది మిగతా.. 2లో




### ఈసారి ఎండలు మామూలుగా ఉండవు!

- తెలుగు రాష్ట్రాల్లో ఎండలు మండుతాయన్న ఐఎండీ
- సాధారణం కంటే ఎక్కువ రోజులు వడగాల్పుల ప్రభావం

అమరావతి/హైదరాబాద్: తెలుగు రాష్ట్రాల ప్రజలకు భారత వాతావరణ శాఖ (ఐఎండీ) గట్టి హెచ్చరికలు జారీ చేసింది. ఈ ఏడాది మార్చి నుంచి మే నెల వరకు (ఎంఏఎం సీజన్... మార్చి–ఏప్రిల్–మే) ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లో ఎండల తీవ్రత అత్యధికంగా ఉండనుందని స్పష్టం చేసింది.

మిగతా.. 2లో

## పెద్దల ఇళ్లను బుల్డోజర్లతో పడగొడతాం




కాంగ్రెస్ సర్కార్‌కు బండి సంజయ్ వార్నింగ్


గాంధీ విగ్రహం పేరుతో పేదల ఇళ్లు కూల్చివేస్తున్నారన్న బండి సంజయ్

తాము అధికారంలోకి వచ్చాక పెద్దల ఇళ్లను కూల్చివేస్తామని హెచ్చరిక

మూటల కోసమే రాహుల్ గాంధీ తెలంగాణకు వచ్చారని విమర్శ

# డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు

- దీపం పథకం గ్యాస్ డెలివరీకి డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు
- రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్టాండ్లలో టాయిలెట్ల మరమ్మతులకు ఆదేశం
- బాణసంచా ప్రమాదాల నివారణపై శివకాశీ వెళ్లి అధ్యయనం చేయాలని సూచన
- రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో అవినీతికి తావులేని అధికారులకే బాధ్యతలు



అమరావతి: రాష్ట్రంలో ప్రభుత్వ పాలన, వివిధ శాఖల పనితీరుపై ప్రజల్లో సానుకూల దృక్పథం (పాజిటివ్ పర్సెప్షన్) పెరిగేలా అధికారులు కృషి చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. అమరావతిలోని క్యాంపు కార్యాలయంలో ఆర్టీజీఎస్, పబ్లిక్ పర్సెప్షన్‌పై సోమవారం ఆయన ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ నెల నుంచి ప్రభుత్వ సేవలపై ప్రజల సంతృప్తి స్థాయి కనీసం 80 నుంచి 90 శాతానికి తగ్గకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సంక్షేమ పథకాల అమలులో అలసత్వం వహించకూడదని సీఎం హెచ్చరించారు. మిగతా.. 2లో

## రాహుల్ జీ .. 2 లక్షల ఉద్యోగాలేవి?..

నిలదీసిన కవిత




### శ్రీరాహుల్ గాంధీ తెలంగాణ పర్యటన వేళ కవిత ట్వీట్

- 2 లక్షల ఉద్యోగాల హామీ ఏమైందని సూటి ప్రశ్న
- హామీ ఇచ్చి రెండున్నరేళ్లు గడిచిందని విమర్శ
- ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని డిమాండ్

హైదరాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి సోషల్ మీడియా వేదికగా

## రాజధాని నగరాన్ని జ్యుడిషియల్ హబ్‌గా మారుస్తాం




- అమరావతిలో నేషనల్ జ్యుడిషియల్ అకాడమీ ఏర్పాటు చేయండి
- అందుకు సహకరించాలని సీజేఐకి సీఎం చంద్రబాబు వినతి
- మధ్యవర్తిత్వంతో కేసులు పరిష్కరిస్తే రూ.10వేలు ఇస్తామని వెల్లడి

## అతిపెద్ద సౌదీ ఆయిల్ రిఫైనరీపై దాడి..
## ప్రపంచ వ్యాప్తంగా పెట్రోలియం ధరలు పెరిగే అవకాశం

ఢిల్లీ: పశ్చిమాసియాలో యుద్ధం భీకర రూపం దాల్చింది. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ మృతికి ప్రతీకారంగా ఇరాన్ తన క్షిపణి, డ్రోన్ దాడులతో గల్ఫ్ దేశాలపై విరుచుకుపడుతోంది. ఈ ఉదయం సౌదీ అరాంకోకు చెందిన అతిపెద్ద చమురుశుద్ధి కర్మాగారం 'రాస్ తనూరా'పై ఇరాన్ డ్రోన్లతో దాడి చేయడంతో సౌదీ ప్రభుత్వం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఈ దాడి కారణంగా సౌదీ అరాంకో తన కార్యకలాపాలను తాత్కాలికంగా నిలిపివేసింది. సౌదీ రక్షణ శాఖ ఈ డ్రోన్లను అడ్డుకున్నట్లు ప్రకటించినప్పటికీ, ప్లాంట్ వద్ద అగ్నిప్రమాదం సంభవించినట్లు అంతర్జాతీయ మీడియా సంస్థలు వెల్లడించాయి. కేవలం సౌదీ అరేబియానే కాకుండా యూఏఈ, ఖతార్, కువైట్, బహ్రెయిన్ వంటి దేశాల్లోని అమెరికా సైనిక స్థావరాలను కూడా లక్ష్యంగా చేసుకుని ఇరాన్ క్షిపణి దాడులను ముమ్మరం చేసింది. ఈ దాడుల ప్రభావం అంతర్జాతీయ ఇంధన మార్కెట్‌పై తీవ్రంగా పడింది. ప్రపంచ చమురు సరఫరాలో 20 శాతం వాటా కలిగిన 'హోర్ముజ్ జలసంధి' గుండా నౌకల రాకపోకలు దాదాపుగా నిలిచిపోయాయి. భద్రతా కారణాల దృష్ట్యా షిప్పింగ్ కంపెనీలు తమ సేవలను నిలిపివేయడంతో ప్రపంచవ్యాప్తంగా చమురు కొరత ఏర్పడే ప్రమాదం కనిపిస్తోంది. దీని ప్రభావంతో బ్రెంట్ క్రూడ్ ఆయిల్ ధర ఒక్కసారిగా 13 శాతం పెరిగి బ్యారెల్‌కు 80 డాలర్లకు చేరుకుంది. ఒకవేళ ఈ ఉద్రిక్తతలు ఇలాగే కొనసాగితే చమురు ధర 100 డాలర్లను దాటవచ్చని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇదిలా ఉంటే, ఇరాన్ దాడులను సౌదీ అరేబియా తీవ్రంగా ఖండించింది. తమ భూభాగాన్ని లేదా గగనతలాన్ని ఇరాన్ పై దాడులకు అనుమతించేది లేదని తాము అమెరికా, ఇజ్రాయెల్ లకు స్పష్టం చేసినప్పటికీ... తమపై ఇరాన్ దాడులకు దిగిందని సౌదీ అసహనం వ్యక్తం చేసింది. ఈ చర్యలపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఇరాన్ రాయబారికి సమన్లు జారీ చేసింది.

## ప్లాన్ మార్చిన ఇరాన్...
## గల్ఫ్ దేశాల నగరాల్లో బాంబుల మోత

ఢిల్లీ: గల్ఫ్ దేశాల్లో సోమవారం ఉదయం భయానక వాతావరణం నెలకొంది. దుబాయ్, అబుదాబి, దోహాతో పాటు పలు ప్రధాన నగరాల్లో భారీ పేలుళ్ల శబ్దాలు వినిపించాయి. ఇరాన్ తన పొరుగు దేశాలపై దాడులను తీవ్రతరం చేయడంతో గల్ఫ్ ప్రాంతం ఉలిక్కిపడింది. ఇప్పటివరకు సైనిక స్థావరాలపై దాడులకే పరిమితమైన ఇరాన్... ఇప్పుడు వ్యూహం మార్చింది. తాజాగా పౌర నివాసాలు, విమానాశ్రయాలు, షాపింగ్ మాల్స్ పై దాడులు చేస్తుండడం తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఒకవైపు ఇజ్రాయెల్, హిజ్బుల్లా మధ్య పరస్పర దాడులు కొనసాగుతుండగా, ఇరాన్ తన దాడులను ముమ్మరం చేయడం యుద్ధ మేఘాలను మరింత ముదురుస్తోంది. బహ్రెయిన్‌లో రాత్రిపూట భారీ శబ్దాలు, సైరన్ల మోతతో ప్రజలు నిద్రలేచారు. ఇక్కడ ఉన్న అమెరికా నేవీ ఫిఫ్త్ ఫ్లీట్ హెడ్ క్వార్టర్స్‌ను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ తొలుత దాడులు ప్రారంభించినట్లు కనిపించినా, ఆ తర్వాత లక్ష్యాలను మార్చుకుంది. గల్ఫ్ దేశాల సంపదకు చిహ్నాలుగా ఉన్న ఎత్తైన నివాస భవనాలు, లగ్జరీ హోటళ్లు, ఆధునిక విమానాశ్రయ టెర్మినల్స్‌పై కూడా ఇరాన్ దాడులకు తెగబడింది. ఈ దాడులను తిప్పికొట్టేందుకు ఆయా దేశాల ఎయిర్ డిఫెన్స్ సిస్టమ్స్ నిరంతరాయంగా పనిచేస్తున్నాయి. కువైట్‌లోని అమెరికా వైమానిక స్థావరం సమీపంలో ఒక యుద్ధ విమానం కూలిపోయినట్లు సిఎన్ఎన్ జియోలొకేట్ చేసిన వీడియో ద్వారా వెల్లడైంది. అమెరికా, ఇజ్రాయెల్ సంయుక్తంగా తమ భూభాగంపై చేసిన దాడులకు ప్రతీకారంగా ఇరాన్ ఈ దాడులను ముమ్మరం చేసింది. వాషింగ్టన్‌తో తాము ఎలాంటి చర్చలు జరపబోమని ఇరాన్ సీనియర్ అధికారి ఒకరు స్పష్టం చేశారు. మరోవైపు, కువైట్‌లో ముగ్గురు అమెరికా సైనికులు మరణించిన నేపథ్యంలో, మరింత ప్రాణనష్టం సంభవించే అవకాశాలున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ అంగీకరించారు. యూనైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) రక్షణ మంత్రిత్వ శాఖ కీలక ప్రకటన చేసింది. ఆదివారం ఒక్కరోజే తాము 165 బాలిస్టిక్ క్షిపణులు, రెండు క్రూయిజ్ మిసైళ్లు, 541 ఇరాన్ డ్రోన్లను అడ్డుకున్నట్లు తెలిపింది. అయినప్పటికీ, పేలుళ్ల ధాటికి ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. సౌదీ అరేబియా, ఒమన్ దేశాలపై ప్రభావం కొంత తక్కువగా ఉంది. ఒమన్‌లోని దుక్మ్ వాణిజ్య నౌకాశ్రయంపై డ్రోన్ దాడి జరగగా, సౌదీ అరేబియాలోని రియాద్, తూర్పు ప్రావిన్స్‌ల వైపు వచ్చిన దాడులను విజయవంతంగా అడ్డుకున్నట్లు అక్కడి అధికారులు తెలిపారు. 2019లో సౌదీ ఆరామ్‌కోపై జరిగిన దాడుల కంటే ప్రస్తుత దాడుల తీవ్రత, సమన్వయం చాలా ప్రమాదకర స్థాయిలో ఉండటం గల్ఫ్ ప్రాంత భవిష్యత్తుపై ఆందోళన రేకెత్తిస్తోంది.

## పాకిస్థాన్ కీలక సైనిక స్థావరాలపై
## ఆఫ్ఘనిస్థాన్ వైమానిక దాడులు

ఢిల్లీ: పాకిస్థాన్‌లోని కీలక సైనిక స్థావరాలపై తమ వైమానిక దళం దాడులు నిర్వహించిందని ఆఫ్ఘనిస్థాన్ రక్షణ శాఖ ప్రకటించింది. భారతదేశం ఆపరేషన్ సిందూర్ చేపట్టినప్పుడు రావల్పిండిలోని నూర్ ఖాన్ వైమానిక స్థావరం ధ్వంసమైంది. దీనిని పాకిస్థాన్ రిపేర్ చేసుకుంటోంది. ఇప్పుడు ఆఫ్ఘనిస్థాన్ ఆ విమానాశ్రయాన్ని కూడా లక్ష్యంగా చేసుకుంది. పాకిస్థాన్, ఆఫ్ఘనిస్థాన్ మధ్య గత కొన్నిరోజులుగా ఉద్రిక్తతలు కొనసాగుతోన్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో పాక్ కీలక సైనిక స్థావరాలపై దాడులు నిర్వహించినట్లు ఆఫ్ఘనిస్థాన్ వెల్లడించింది. నూర్ ఖాన్ ఎయిర్ బేస్‌తో పాటు క్వెట్టాలోని 12వ కార్ప్స్ ప్రధాన కార్యాలయం, ఖైబర్ పఖ్తుంఖ్వాలోని పలు కీలకమైన పాక్ సైనిక స్థావరాలను కూడా లక్ష్యంగా చేసుకున్నట్లు వెల్లడించింది. తమ దేశంలోని వివిధ ప్రాంతాలపై పాకిస్థాన్ వైమానిక దాడులు నిర్వహించిందని ఆందోళన వ్యక్తం చేసింది. పాకిస్థాన్ సైనిక చొరబాట్లకు ప్రతీకారంగా ఈ దాడులు నిర్వహించినట్లు ఆఫ్ఘనిస్థాన్ రక్షణ శాఖ ప్రకటించింది. తాము చేసిన దాడిలో నూర్ ఖాన్ ఎయిర్ బేస్‌తో పాటు పలు సైనిక స్థావరాలు దెబ్బతిన్నాయని తెలిపింది. మరోవైపు, ఆఫ్ఘనిస్థాన్‌లోని జలాలాబాద్‌లో పాకిస్థాన్ యుద్ధ విమానాన్ని కూల్చివేసినట్లు తాలిబన్లు తెలిపారు. విమాన పైలట్ తమ అదుపులో ఉన్నట్లు వెల్లడించింది.

## పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో
## న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో
## 24X7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు

హైదరాబాద్: పశ్చిమాసియాలో నెలకొన్న పరిస్థితుల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ పౌరుల కోసం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో 24×7 కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశారు. 3 న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్ సీనియర్ అధికారులు భారత విదేశాంగ మంత్రిత్వ శాఖతో పాటు సంబంధిత భారత రాయబార కార్యాలయాలతో ఇప్పటికే నిరంతరం సంప్రదింపులు జరుపుతూ పరిస్థితులను అంచనా వేస్తున్నారు. 3 ఆయా దేశాల్లో నివసిస్తున్న, చిక్కుకున్న తెలంగాణ పౌరులు, వారి కుటుంబ సభ్యుల నుంచి వస్తున్న సమాచారాన్ని దృష్టిలో ఉంచుకుని, తెలంగాణ ప్రభుత్వం న్యూ ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసింది. అవసరమైన సమన్వయం, సహాయం అందించేందుకు ఈ కంట్రోల్ రూమ్ పనిచేస్తుంది. 3 ప్రస్తుతం ఇరాన్, గల్ఫ్ తదితర ప్రాంతాల్లో ఉన్న తెలంగాణ పౌరులు, తెలంగాణలో ఉన్న వారి కుటుంబ సభ్యులు ఎలాంటి ఇబ్బందులు, ప్రయాణ అంతరాయాలు, అత్యవసర పరిస్థితులు ఎదురైతే ఈ కంట్రోల్ రూమ్‌ను సంప్రదించవచ్చు.

3 24×7 కంట్రోల్ రూమ్ ఫోన్ నంబర్లు:

(న్యూ ఢిల్లీలోని తెలంగాణ భవన్ నుంచి పనిచేస్తుంది), ÷శ్రీమతి వందన బరువా : +91 9871999044

÷శ్రీ సీహెచ్. చక్రవర్తి : +91 9958322143

÷శ్రీ జావేద్ హుస్సేన్ : 9910014749

÷శ్రీ రక్షిత్ నాయక్ : +91 9643723157

3 మధ్యప్రాచ్య ప్రాంత పరిస్థితులను తెలంగాణ ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తూ, కేంద్ర విదేశాంగ మంత్రిత్వ శాఖతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన సహాయాన్ని అందించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది.

## ద్వేషాల దహనం..స్నేహాల వికాసం




హోలీడ పండుగ మాత్రమే కాదు
ప్రేమకు,ఐక్యతకు ప్రతీక

ద్వేషం కన్నా ప్రేమ గొప్పది
అహంకారం కన్నా ఆప్యాయత మిన్నది
అంధకారం కన్నా వెలుగు శాశ్వతం
మనిషి మనిషిని హృదయంతో ఆలింగనం చేసుకునే
ఆ పరమ పర్వమేడ హోలీ

వసంత వీచికలతో వెలిగే వేళలో
విరిసే రంగుల విరాజిల్లే వేడుక
వెలుగుల వేడుకై వచ్చేది హోలీడ
మనసుల మేడల్లో మమతల దీపాలను
వెలిగించేది రంగోళి

రంగుల చినుకులలో నవ్వుల హారం
రాగాల మేళంలో స్నేహాల జ్ఞాపకం
చెలిమి చినుకులు చిమ్మే ప్రతిక్షణం
చిరునవ్వుల పూలవనమవుతుంది జీవితండ

అగ్నిలో హోలికా ద్వేషం దహనం
అహంకారానికి ఆవాసం లేని ఆవరణం
దు మీద మంచి గెలిచే శాశ్వత సత్యం
మనుగడలో మిగిలే మానవ ధర్మండ

రంగుల వెన్నెలలో రాసుకున్న కథలు
రేపటి ఆశలకు అవుతాయి కొత్త దారులు

**అభి ఉప్పుల**
**కవి & గేయరచయిత**



## పెద్దల ఇళ్లను బుల్డోజర్లతో పడగొడతాం
### కాంగ్రెస్ సర్కార్‌కు బండి సంజయ్ వార్నింగ్

హైదరాబాద్: మూసీ పునరుజ్జీవన ప్రాజెక్టులో భాగంగా గాంధీ విగ్రహం ఏర్పాటు కోసం పేదల ఇళ్లను కూల్చివేయడంపై కేంద్ర సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియాతో మాట్లాడిన ఆయన... ప్రభుత్వం అనుసరిస్తున్న తీరుపై సంచలన వ్యాఖ్యలు చేశారు. బఫర్ జోన్, ఎఫ్టీఎల్ సాకుతో సామాన్యుల ఇళ్లను కూలిస్తే, తాము అధికారంలోకి వచ్చాక పెద్దల ఇళ్లను బుల్డోజర్లతో కూల్చివేస్తామని హెచ్చరించారు. గాంధీ విగ్రహం ఏర్పాటు చేసే సాకుతో వందలాది కుటుంబాలను రోడ్డున పడేయడం గాంధీ సిద్ధాంతాలకే విరుద్ధమని మండిపడ్డారు. గతంలో ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీకి చెందిన కాలేజీల కూల్చివేత విషయంలో విద్యార్థుల పరీక్షలను సాకుగా చూపిన ప్రభుత్వం... ఇప్పుడు ఖమ్మంలో కూల్చివేతలు చేస్తున్నప్పుడు ఇంటర్ విద్యార్థుల పరీక్షలు, భవిష్యత్తు గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. ఒవైసీని ప్రసన్నం చేసుకోవడం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం హిందువులపై కక్ష సాధింపు చర్యలకు దిగుతోందని బండి సంజయ్ ఆరోపించారు. హిందువులను జైల్లో వేస్తూ వేధింపులకు గురిచేస్తున్నారని, దీనికి ప్రజలంతా ఏకమై బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. బీజేపీ నేతలు తలుచుకుంటే కాంగ్రెస్ నాయకులు బయట తిరగలేరని, ఇప్పటికే ఆ పార్టీలో అంతర్యుద్ధం మొదలైందని ఎద్దేవా చేశారు. ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ తెలంగాణ పర్యటనపై స్పందిస్తూ... ఆయన కేవలం 'మూటల' కోసమే రాష్ట్రానికి వచ్చారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. పాలన గాలికి వదిలేసి, ప్రజల ఆస్తులను ధ్వంసం చేస్తూ రాజకీయాలు చేస్తున్నారని దుయ్యబట్టారు. పేదల పక్షాన బీజేపీ పోరాటం ఆగదని, అవసరమైతే బుల్డోజర్లతోనే సమాధానం చెబుతామని బండి సంజయ్ అన్నారు.

## డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు

మొదటి పేజి తరువాయి

ముఖ్యంగా పెన్షన్ల పంపిణీలో ఇంకా లోటుపాట్లు ఉన్న 'స్వర్ణ' గ్రామాలు, వార్డులపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అట్టడుగు స్థానంలో ఉన్న ప్రాంతాల్లో కూడా పంపిణీ సమర్థంగా జరగాలన్నారు. అలాగే, దీపం పథకం కింద అందిస్తున్న ఉచిత గ్యాస్ సిలిండర్ల డెలివరీకి ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజారవాణాపై సమీక్షిస్తూ.. ఆర్టీసీ బస్సు సర్వీసులు బాగానే ఉన్నప్పటికీ, బస్టాండ్లలో మౌలిక వసతులు అంతంతమాత్రంగానే ఉన్నాయని సీఎం అసంతృప్తి వ్యక్తం చేశారు. ముఖ్యంగా పుంగనూరు, వెంకటగిరి, పెనుకొండ, ప్రొద్దుటూరు, ఎమ్మిగనూరు, శ్రీకాళహస్తి బస్టాండ్లలో తాగునీరు, టాయిలెట్స్, ఫ్యాన్స్, సీటింగ్ ఏర్పాట్లపై ప్రయాణికుల నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని ప్రస్తావించారు. ప్రయాణికుడు బస్టాండ్‌కు వచ్చిన దగ్గరి నుంచి గమ్యస్థానం చేరేవరకూ ప్రయాణం సౌకర్యవంతంగా ఉండాలని, రాష్ట్రంలోని అన్ని బస్టాండ్లలో టాయిలెట్ల మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో వరుస ప్రమాదాల నేపథ్యంలో యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారు. బాణసంచా పేలుడు ఘటనలు పునరావృతం కాకుండా ఉండేందుకు ఎలాంటి రక్షణ చర్యలు తీసుకోవాలో తెలుసుకునేందుకు తమిళనాడులోని శివకాశీకి వెళ్లి అధ్యయనం చేయాలని అధికారులను ఆదేశించారు. రిజిస్ట్రేషన్ శాఖ పనితీరుపై చర్చిస్తూ... స్లాట్ బుకింగ్, డిజిటల్ సేవలపై ప్రజల్లో సంతృప్తి ఉందని అధికారులు వివరించారు. దీనిపై స్పందించిన సీఎం, అవినీతికి ఆస్కారం లేకుండా రాష్ట్రంలోని మొత్తం 295 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో నిజాయతీ కలిగిన అధికారులకే బాధ్యతలు ఇవ్వాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి 'వాట్సాప్ మనమిత్ర' సేవలను నూటికి నూరు శాతం వినియోగించుకునేలా అవగాహన కల్పించాలన్నారు. అన్ని శాఖల పనితీరు మెరుగుపరుచుకునేందుకు అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించాలని సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## ఏపీ, తెలంగాణ కాంగ్రెస్ నేతలతో రాహుల్ గాంధీ సమావేశం

మొదటి పేజి తరువాయి

ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో కలిసి శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్న రాహుల్ గాంధీకి సీఎం రేవంత్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. అక్కడి నుంచి సీఎం రేవంత్‌తో కలిసి ఆయన వికారాబాద్‌కు బయలుదేరారు. వికారాబాద్‌లో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల రాహుల్‌కు స్వాగతం పలికారు. పీఏసీ సమావేశం అనంతరం రాహుల్ గాంధీ అనంతగిరి హిల్స్‌లోని హరిత రిసార్ట్‌కు వెళ్లారు. అక్కడ తెలంగాణ, ఏపీకి చెందిన నూతన డీసీసీ అధ్యక్షుల కోసం ఏర్పాటు చేసిన 10 రోజుల శిక్షణా శిబిరం ముగింపు కార్యక్రమంలో పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో పార్టీని బలోపేతం చేసే లక్ష్యంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులను ఉద్దేశించి రాహుల్ ప్రసంగించి, పార్టీని బలోపేతం చేయడానికి సమర్థవంతంగా పనిచేయాలని దిశానిర్దేశం చేశారు. ఈ పర్యటనలో భాగంగా తెలంగాణలో ఖాళీ అవుతున్న రెండు రాజ్యసభ స్థానాల ఎన్నికలపై రాహుల్ గాంధీ రాష్ట్ర నాయకత్వంతో చర్చించారు. ఈ నెల 16న ఎన్నికలు జరగనుండగా, నామినేషన్ల దాఖలుకు 5 చివరి తేదీ. కాంగ్రెస్ సీనియర్ నేతలు శ్యామ్ మోహన్ అనంతుల, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, వి. హనుమంతరావు, ప్రణాళికా సంఘం ఛైర్మన్ జి. చిన్నారెడ్డి, మాజీ ఎంపీ మధు యాష్కీ గౌడ్, రైతు సంక్షేమ కమిషన్ ఛైర్మన్ ఎం. కోదండరెడ్డి తదితరులు రాజ్యసభ టికెట్లను ఆశిస్తున్నారు. ప్రస్తుతం సిట్టింగ్ సభ్యులుగా ఉన్న అభిషేక్ మను సింఘ్వీ, కేఆర్ సురేశ్ రెడ్డి పదవీకాలం ఏప్రిల్ 9తో ముగియనుంది. 119 మంది సభ్యులున్న అసెంబ్లీలో కాంగ్రెస్‌కు 66 మంది ఎమ్మెల్యేలు, మిత్రపక్షం సీపీఐకి ఒకరు, స్నేహపూర్వక పార్టీ ఎంఐఎంకు ఏడుగురు సభ్యుల మద్దతు ఉండటంతో రెండు స్థానాలనూ సునాయాసంగా గెలుచుకునే అవకాశం ఉంది. సింఘ్వీని మళ్లీ నామినేట్ చేసేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం మొగ్గు చూపుతున్నట్లు సమాచారం. అభ్యర్థులపై అధికారిక ప్రకటన ఈ నెల 4న వెలువడే అవకాశం ఉంది.

## గల్ఫ్ దేశాల్లో చిక్కుకున్న ప్రవాసాంధ్రులను సురక్షితంగా తీసుకురావాలి

మొదటి పేజి తరువాయి

అమరావతి: మధ్య ప్రాచ్య దేశాల్లో నెలకొన్న యుద్ధ వాతావరణం నేపథ్యంలో అక్కడ చిక్కుకుపోయిన ప్రవాసాంధ్రులను తక్షణమే సురక్షితంగా రాష్ట్రానికి తీసుకురావాలని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్ ప్రభుత్వాన్ని కోరారు. గల్ఫ్ దేశాల్లో ఏపీకి చెందిన వేలాది మంది ఉపాధి పొందుతున్నారని, ప్రస్తుతం అక్కడ నెలకొన్న ఉద్రిక్త పరిస్థితుల వల్ల వారి భద్రత ప్రశ్నార్థకంగా మారిందని తెలిపారు. అక్కడ అనిశ్చితి నెలకొనడంతో పాటు పలు విమానాశ్రయాల్లో ఆంక్షలు, విమాన సర్వీసుల రద్దు కారణంగా చాలామంది ఎక్కడికక్కడ చిక్కుకుపోయి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని జగన్ పేర్కొన్నారు. ఈ క్లిష్ట సమయంలో రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి, కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. గల్ఫ్ దేశాల్లోని భారత రాయబార కార్యాలయాలతో సంప్రదింపులు జరిపి, ప్రత్యేక ఏర్పాట్ల ద్వారా తెలుగు వారందరినీ వెనక్కి రప్పించేందుకు చొరవ చూపాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, అక్కడి వారి పరిస్థితిని ఎప్పటికప్పుడు వారి కుటుంబ సభ్యులకు తెలియజేసేందుకు రాష్ట్రంలో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, హెల్ప్‌లైన్ నెంబర్లను అందుబాటులోకి తేవాలని సూచించారు. ప్రవాసాంధ్రుల భద్రత, వారి సురక్షిత ప్రయాణం ప్రభుత్వ బాధ్యతని, ఈ సంక్షోభ సమయంలో రాజకీయాలకు అతీతంగా వ్యవహరించి సత్వరమే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## డీఎంకే తరపున రోజా ప్రచారం..
### చంద్రబాబుపై విమర్శలు

అమరావతి: తమిళనాడు శాసనసభ ఎన్నికలకు సమయం దగ్గరపడుతోంది. అన్ని రాజకీయ పార్టీలు ప్రచారంలో తలమునకలయ్యాయి. ఈ నేపథ్యంలో, తమిళ రాజకీయాల్లో వైసీపీ ఫైర్‌బ్రాండ్, మాజీ మంత్రి ఆర్కే రోజా సందడి చేశారు. ముఖ్యమంత్రి, డీఎంకే అధినేత స్టాలిన్ పుట్టినరోజు (మార్చి 1) వేడుకల్లో పాల్గొన్న ఆమె, రాబోయే ఎన్నికల్లో డీఎంకేకు మద్దతుగా తన గళాన్ని వినిపించారు. ఈ సందర్భంగా స్టాలిన్ అందిస్తున్న అద్భుతమైన సంక్షేమ పథకాలను రోజా ఆకాశానికెత్తారు. ముఖ్యంగా తమిళనాడులో మహిళల ఆర్థిక భద్రత కోసం ప్రతినెలా వారి ఖాతాల్లో నేరుగా వెయ్యి రూపాయలు జమ చేయడం వంటి పథకాలు మహిళా సాధికారతకు నిదర్శనమని ఆమె కొనియాడారు. ఇదే తరుణంలో ఆంధ్రప్రదేశ్ రాజకీయాలను ప్రస్తావిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై ఆమె తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఏపీలో మహిళలకు నేరుగా నగదు అందిస్తామని హామీ ఇచ్చి రెండేళ్లు గడుస్తున్నా, ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని విమర్శించారు. తమిళనాడు ముఖ్యమంత్రి స్టాలిన్ పట్ల ప్రజల్లో ఉన్న ఆదరణను చూసి ప్రతిపక్షాలకు భయం పట్టుకుందని రోజా వ్యాఖ్యానించారు. ఇటీవల మహిళల ఖాతాల్లో ఒకేసారి ఐదు వేల రూపాయలు జమ చేయడంతో విపక్ష నేతలకు ఏం చేయాలో పాలుపోవడం లేదని ఎద్దేవా చేశారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని తాను పూర్తిస్థాయిలో సమర్థిస్తున్నానని, దీనివల్ల కూలి పనులకు వెళ్లే పేద మహిళలకు, విద్యార్థులకు ఎంతో ఆర్థిక వెసులుబాటు కలుగుతుందని అభిప్రాయపడ్డారు. ఇంతటి గొప్ప మనసున్న నాయకుడిని తమిళ ప్రజలు భారీ మెజారిటీతో మళ్లీ గెలిపించుకోవాలని, సంక్షేమ పథకాల ద్వారా పొందుతున్న లబ్ధికి ప్రతిఫలంగా స్టాలిన్‌కు ఓటు వేసి రుణం తీర్చుకోవాలని ఆమె పిలుపునిచ్చారు. ఒకవైపు ఏపీ రాజకీయాల్లో చురుగ్గా ఉంటూనే, తమిళ గడ్డపై డీఎంకే తరపున రోజా గళం విప్పడం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది.

## పశ్చిమాసియా ఉద్రిక్తతలపై ప్రధాని మోదీ ఆందోళన

మొదటి పేజి తరువాయి

మన దేశ చిరకాల విధానమని ఆయన గుర్తుచేశారు. యుద్ధం ఏ సమస్యకు పరిష్కారం కాదని, ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లో సంయమనం పాటించాలని కోరారు. ముఖ్యంగా పశ్చిమాసియా దేశాల్లో నివసిస్తున్న లక్షలాది మంది భారతీయుల భద్రతపై కేంద్ర ప్రభుత్వం అత్యంత అప్రమత్తంగా ఉందని మోదీ తెలిపారు. అక్కడి పరిస్థితులను ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని, భారత పౌరుల క్షేమం కోసం ఆయా దేశాల ప్రభుత్వాలతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని చెప్పారు.

## తెలుగు రాష్ట్రాలపై భానుడి ప్రతాపం..

మొదటి పేజి తరువాయి

సాధారణంగా వేసవిలో ఉండే ఉష్ణోగ్రతల కంటే ఈసారి పరిస్థితి మరింత తీవ్రంగా ఉంటుందని, ముఖ్యంగా వడగాల్పుల రోజులు గణనీయంగా పెరుగుతాయని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్ర వెల్లడించారు. ఇప్పటికే ఫిబ్రవరి నెలలో 2001 తర్వాత అత్యల్ప వర్షపాతం నమోదు కావడం, చలి తీవ్రత తక్కువగా ఉండటం రాబోయే కఠిన వేసవికి సంకేతాలని అధికారులు విశ్లేషిస్తున్నారు.

తెలంగాణ, ఏపీల్లో పరిస్థితి ఇలా.. ఈ వేసవిలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో వడగాల్పులు వీచే రోజుల సంఖ్య 3 నుంచి 15 రోజుల వరకు, కొన్ని ప్రాంతాల్లో అంతకంటే ఎక్కువగా ఉండే అవకాశం ఉంది. ముఖ్యంగా తెలంగాణలోని ఉత్తర జిల్లాలపై సూర్యుడు నిప్పులు చెరిగే ప్రమాదం ఉంది. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, మెదక్, సిద్దిపేట్, హనుమకొండ జిల్లాల్లో పగటి ఉష్ణోగ్రతలు 45 డిగ్రీల సెల్సియస్‌ను దాటే అవకాశాలు మెండుగా ఉన్నాయి. గత ఏడాదితో పోలిస్తే ఈసారి ఎండల తీవ్రత ఎక్కువగా ఉంటుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు. హైదరాబాద్‌లోనూ ఉష్ణోగ్రతలు 42 డిగ్రీల పైనే నమోదయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. ఎన్సో న్యూట్రల్ పరిస్థితులు ఏర్పడుతుండటంతో వాతావరణంలో ఈ మార్పులు చోటుచేసుకుంటున్నాయి.

ఆరోగ్య భద్రత ముఖ్యం

తీవ్రమైన ఎండల కారణంగా వృద్ధులు, చిన్నారులు, దీర్ఘకాలిక అనారోగ్య సమస్యలు ఉన్నవారు బయట తిరగడం తగ్గించుకోవాలని ఐఎండీ సూచించింది. పెరిగే ఉష్ణోగ్రతలు ప్రజల ఆరోగ్యంపైనే కాకుండా నీటి వనరులు, విద్యుత్ డిమాండ్‌పైనా తీవ్ర ప్రభావం చూపే అవకాశం ఉంది. ప్రభుత్వ యంత్రాంగం, స్థానిక సంస్థలు నీటి ఎద్దడి తలెత్తకుండా, వడదెబ్బ మరణాలు సంభవించకుండా ముందుగానే ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని వాతావరణ శాఖ సూచించింది. మరోవైపు పొరుగున ఉన్న తమిళనాడులోనూ పరిస్థితి భిన్నంగా ఏమీ లేదు. అక్కడ కూడా మార్చి నుంచి మే వరకు మూడు నెలల పాటు తీవ్రమైన ఉష్ణోగ్రతలు నమోదవుతాయని ఐఎండీ తెలిపింది. ముఖ్యంగా ఆ రాష్ట్ర ఉత్తర జిల్లాల్లో సాధారణం కంటే 2 నుంచి 3 డిగ్రీల ఉష్ణోగ్రతలు ఎక్కువగా నమోదు కానున్నాయి. అయితే, కోమరిన్ ప్రాంతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో పశ్చిమ కనుమల ప్రాంతాల్లోని జిల్లాల్లో మాత్రం రాబోయే రెండు నుంచి ఐదు రోజుల పాటు మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని, ఇది స్థానికులకు కాస్త ఉపశమనం కలిగించవచ్చని వాతావరణ కేంద్రం పేర్కొంది. మిగిలిన ప్రాంతాల్లో మాత్రం పొడి వాతావరణంతో పాటు, చెన్నై వంటి నగరాల్లో ఉదయం వేళల్లో పొగమంచు కనిపించే అవకాశం ఉంది.

## రాహుల్ జీ .. 2 లక్షల ఉద్యోగాలేవి?.. నిలదీసిన కవిత

హైదరాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి సోషల్ మీడియా వేదికగా పలు ప్రశ్నలు సంధించారు. డీసీసీ అధ్యక్షుల శిక్షణ కార్యక్రమం కోసం రాహుల్ గాంధీ తెలంగాణకు వస్తున్న సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఎన్నికల హామీలను గుర్తుచేస్తూ ఆమె ట్వీట్ చేశారు. "రాహుల్ గాంధీ జీ.. దో లాక్ నౌకరీ దో" అంటూ విమర్శలు గుప్పించారు. కాంగ్రెస్‌ను గెలిపిస్తే ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి ఇప్పటికే రెండున్నరేళ్లు గడిచిపోయిందని కవిత విమర్శించారు. "మీ హామీని నమ్మి శిక్ష అనుభవిస్తున్న మా నిరుద్యోగుల గోడు మీకు పట్టదా?" అని ఆమె రాహుల్‌ను సూటిగా ప్రశ్నించారు. పార్టీని గద్దెనెక్కించడానికి నిచ్చెనమెట్లుగా నిలిచిన యువత ఆశలను కాంగ్రెస్ చిదిమేసిందని ఆరోపించారు. ఉద్యోగాలు అడిగితే పోలీసులతో అణచివేస్తున్నారని ఆమె మండిపడ్డారు. యూత్ డిక్లరేషన్ బోగస్‌గా మారిందని, జాబ్ క్యాలెండర్ అడ్రస్ లేకుండా పోయిందని కవిత విమర్శించారు. కాంగ్రెస్ అంటేనే మోసం, వంచన అనే మాటను నిలబెట్టుకుందని ఆమె వ్యాఖ్యానించారు. తెలంగాణ పోరాటాల పురిటిగడ్డ అని గుర్తుచేసిన కవిత, ఇచ్చిన హామీని నిలబెట్టుకుని 2 లక్షల ఉద్యోగాల భర్తీ ప్రక్రియను వెంటనే అమలు చేయించాలని రాహుల్ గాంధీని డిమాండ్ చేశారు.

## శబరిమల ఆలయంలోకి మహిళల ప్రవేశం..
## అఫిడవిట్ దాఖలు చేయాలని దేవస్వమ్ బోర్డు నిర్ణయం

ఢిల్లీ: శబరిమల ఆలయంలోకి మహిళలందరికీ ప్రవేశం కల్పిస్తూ 2018లో సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చిన విషయం తెలిసిందే. ఈ తీర్పును ట్రావెన్ కోర్ దేవస్వమ్ బోర్డు మొదటి నుంచి వ్యతిరేకిస్తోంది. ఈ తీర్పును సమీక్షించాలని కోరుతూ సుప్రీంకోర్టులో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. వీటిపై సుప్రీంకోర్టు విచారణ చేపట్టిన నేపథ్యంలో అఫిడవిట్ దాఖలు చేయాలని ట్రావెన్ కోర్ దేవస్వమ్ బోర్డు నిర్ణయించింది. శబరిమల అయ్యప్పస్వామి ఆలయంలో శతాబ్దాలుగా కొనసాగుతున్న ఆచారాలను, సంప్రదాయాలను కాపాడేందుకు ట్రావెన్‌కోర్ దేవస్వమ్ బోర్డు ఈ కీలక నిర్ణయం తీసుకున్నది. ఆలయంలో దశాబ్దాలుగా కొనసాగుతోన్న సంప్రదాయాన్ని తాము సమర్థిస్తున్నామని, మహిళల ప్రవేశంపై అదే ఆచారం కొనసాగాలని బోర్డు తెలిపింది. మార్చి 14వ తేదీ లోగా సుప్రీంకోర్టులో అఫిడవిట్ దాఖలు చేయాలని బోర్డు సమావేశంలో నిర్ణయించారు. మహిళల ప్రవేశానికి సంబంధించి పాత సంప్రదాయాన్నే కొనసాగించాలనే విషయంలో బోర్డులో ఎవరికీ భిన్నాభిప్రాయాలు లేవని బోర్డు సభ్యులు తెలిపారు. దేవాలయం పవిత్రతను, పురాతన సంప్రదాయాలను కాపాడటమే బోర్డు ప్రాథమిక బాధ్యత అన్నారు. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును సవాల్ చేస్తూ అఫిడవిట్ సమర్పిస్తామని వెల్లడించారు.

## రాజధాని నగరాన్ని జ్యుడిషియల్ హబ్‌గా మారుస్తాం

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతిలో నేషనల్ జ్యుడిషియల్ అకాడమీ ఏర్పాటుచేయాలని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సీజేఐ) జస్టిస్ సూర్యకాంత్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు విన్నవించారు. అవకాశమిస్తే నిర్మాణాల బాధ్యత తీసుకొని, అన్నివిధాలా సహకరిస్తామన్నారు. రాజధానిలో నిర్మించే 'జస్టిస్ సిటీ'ని దేశంలోనే అత్యుత్తమంగా తీర్చిదిద్దాలనుకుంటున్నామని.. అందుకు అవసరమైన సూచనలు, సలహాలిచ్చి మార్గదర్శకత్వం చేయాలని సీజేఐని కోరారు. జ్యుడిషియల్ అకాడమీ, మధ్యవర్తిత్వ కేంద్రం, రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, అంతర్జాతీయ న్యాయ విశ్వవిద్యాలయం, బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా భవనం లాంటివన్నీ ఈ 'జస్టిస్ సిటీ'లో ఉంటాయని చెప్పారు. న్యాయవ్యవస్థ, పరిపాలనకు సంబంధించిన ప్రతి విభాగం ఇక్కడ ఉండేలా చూస్తామన్నారు. అమరావతిని జ్యుడిషియల్ హబ్‌గా తీర్చిదిద్దుతామని ప్రకటించారు. విజయవాడలో ఆదివారం 'మధ్యవర్తిత్వంపై రాష్ట్రస్థాయి చర్చ' నిర్వహించారు. సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ ముఖ్య అతిథిగా పాల్గొన్న కార్యక్రమంలో చంద్రబాబు ప్రసంగించారు. సీజేఐ సూచనల మేరకు ఏపీ జ్యుడిషియల్ అకాడమీ కోసం మరికొంత భూమి కేటాయిస్తామని సీఎం తెలిపారు. సీజేఐ సహా సుప్రీంకోర్టు న్యాయమూర్తులు రోజంతా అమరావతిలో, తిరుపతిలో గడపటం ఆనందంగా ఉందని, రాష్ట్ర చరిత్రలో ఇదో చారిత్రక సందర్భమన్నారు. సీఎం ప్రసంగంలోని ప్రధానాంశాలు... మధ్యవర్తిత్వంతో కేసులు పరిష్కారమైతే ఒక్కో కేసుకు మధ్యవర్తులకు ప్రస్తుతం రూ.3 వేలు చెల్లిస్తున్నాం. దీన్ని రూ.10 వేలకు పెంచుతున్నాం. కేసులు పరిష్కారం కాకపోయినా సరే మధ్యవర్తిత్వం వహించినందుకు రూ.3 వేలు చెల్లిస్తాం. సంప్రదింపుల ద్వారా చేపట్టిన అత్యుత్తమ ప్రాజెక్టు రాజధాని అమరావతి. ప్రపంచంలో ఇలాంటిది ఇంకెక్కడా లేదు. సంప్రదింపులతో 29వేల మంది రైతుల నుంచి 33వేల ఎకరాల భూమిని స్వచ్ఛందంగా సమీకరించి రాజధానిని నిర్మిస్తున్నాం. ఇది ల్యాండ్ మానిటైజేషన్ ప్రాజెక్ట్. ప్రతి ఒక్కరూ అమరావతిలో ఓ ఇంటి స్థలం ఉంచుకోండి. ఇక్కడ అత్యుత్తమ జీవన ప్రమాణాలుంటాయి. కాలుష్యరహిత నగరంగా అమరావతి ఉంటుంది.

## 'వెలుగుమట్ల'లో అక్రమంగా
## వసూలు చేసిన సొమ్మును పేదలకు ఇప్పిస్తాం

ఖమ్మం: వెలుగుమట్ల వినోబాభావే నగర్ భూదాన్ భూముల్లో తొలగించిన ఇళ్ల నిర్వాసితుల్లో నిరుపేదలు ఉన్నమాట వాస్తవమేనని, అర్హులకు ఈ నెల 15వ తేదీలోపు నివాసస్థలంతో పాటు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ముగ్గు పోస్తామని రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. సమావేశంలో మంత్రి మాట్లాడారు. ఇళ్ల కూల్చివేత విషయంలో కొందరు రాజకీయ నాయకులు తోచినట్లు మాట్లాడుతున్నారని తెలిపారు. భూదాన్ భూముల్లో కొందరు ఎనిమిదేళ్ల క్రితం, మరికొందరు ఏడెనిమిది నెలల క్రితం మొత్తం 720 కుటుంబాలు గృహాలు నిర్మించుకొని నివసిస్తున్నాయని, కూల్చివేత అనంతరం పూర్తి స్థాయిలో సర్వే చేయడంతో నిజాలు వెలుగులోకి వచ్చాయని తెలిపారు. ఇల్లు కట్టుకున్న వారిలో కొందరు ప్రభుత్వోద్యోగులున్నారని, కొద్దిమంది గతంలో ఇందిరమ్మ ఇళ్లు పొందారని, మిగిలిన వారిలో పేదలు ఉన్నారన్నారు. పేదల దీవెనతో ఏర్పడిన ప్రభుత్వంలో ఎవరికీ అన్యాయం చేయొద్దని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని, అందుకే భరోసా ఇవ్వడానికి వచ్చినట్లు చెప్పారు. గతంలోనూ ఇళ్లను కూలగొట్టారని, ఇప్పుడూ కూల్చడంతో రెండుసార్లు నష్టపోయామని బాధితులు చెబుతున్నారన్నారు. వెలుగుమట్లలో పేదలు ఉచితంగా గృహాలు నిర్మించుకోలేదన్నారు. రూ.30 వేలతో మొదలుపెట్టి రూ.8 లక్షల వరకు అక్కడ స్థానిక నాయకులు కొందరు వసూలు చేశారని మంత్రి ఆరోపించారు. సామాజిక, ఆర్థిక సర్వేలో అర్హులను గుర్తిస్తున్నామని, రాజకీయాలకు అతీతంగా వారికి నివాస యోగ్యమైన స్థలం కేటాయించి ఇందిరమ్మ ఇళు మంజూరు చేస్తామన్నారు. అక్కడ మౌలిక వసతులతో పాటు అంగన్‌వాడీ కేంద్రం, సర్కారు బడి ఏర్పాటు చేస్తామని భరోసా ఇచ్చారు. ఆరేళ్లుగా నిద్రలేని రాత్రులు గడుపుతున్నామని, ఏ ప్రభుత్వమైనా కూల్చుతుందని భయపడుతూనే ఉన్నామని బాధితులు చెబుతున్నారని, దళారుల మాటలు నమ్మి మోసపోయామని మొరపెట్టుకున్నారని చెప్పారు. వారి నుంచి వసూలు చేసిన సొమ్ము బాధితులకు ఇప్పిస్తామన్నారు. కొందరు మాజీ మంత్రులు చిల్లర రాజకీయాలు చేస్తున్నారని, విపక్షాలు నిజాలు మాట్లాడాలని పేర్కొన్నారు

# శ్రీ లక్ష్మీనరసింహస్వామిని దర్శించుకున్న టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు నాశెట్టి సుమన్ కుమార్



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి భీంగల్ పట్టణం (నేటిశుభోదయ) మార్చి 02.: భీంగల్ పట్టణంలో ఆధ్యాత్మిక పర్యటనలో భాగంగా లింభాచల శ్రీ లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానంలో టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు శ్రీ నాశెట్టి సుమన్ కుమార్, జిల్లా కార్యదర్శి నేతికుంట శేఖర్, స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా బెజ్జోర గ్రామసర్పంచ్ మెస్ కార్తీక్, ఉపసర్పంచ్ లింబయ్యలతో కలిసి గుట్టపైకి చేరుకుని స్వామివారి సన్నిధిలో భక్తి శ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. జిల్లా ప్రజల శాంతి, సౌఖ్యం, గ్రామాభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రత్యేక అర్చనలు నిర్వహించినట్లు తెలిపారు. అనంతరం ఆలయ ప్రధాన అర్చకులు శ్రీ నంభి లింబాద్రి శర్మ వారికి దీక్షా వస్త్రాలతో సన్మానం చేసి, స్వామివారి ఆశీర్వాదలు అందజేసి తీర్థప్రసాదలు ఇచ్చారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సుమన్ కుమార్ మాట్లాడుతూ భక్తి, విశ్వాసాలు మనసుకు ఆధ్యాత్మిక శాంతిని ఇచ్చి సమాజ అభ్యున్నతికి దోహదపడతాయని పేర్కొన్నారు. దేవాలయాల అభివృద్ధికి అందరు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో రాష్ట్ర కార్యదర్శి పోల శ్రీనివాస్, భీంగల్ యూనిట్ అధ్యక్షులు సృజన్ కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు, గ్రామ నాయకులు మరియు భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది.

## చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో పట్టణ చైర్మన్, వైస్ చైర్మన్ పద్మశాలి కుల కౌన్సిలర్ లకు సన్మాన




సదాశివపేట ఫిబ్రవరి 2 నేటి శుభోదయ ప్రతినిధి : సదాశివపేట పట్టణంలోని స్థానిక చేనేత సహకార సంఘంలో పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో పట్టణ చైర్మన్, వైస్ చైర్మన్ పద్మశాలి కుల నలుగురు కౌన్సిలర్ లకు సన్మాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్బంగా సదాశివపేట పట్టణంలో పద్మశాలి కుల సంఘ భవన నిర్మాణం కోసం ల్యాండ్ అలాట్మెంట్ (భూమి కేటాయింపు) కల్పించేందుకు తూర్పు జగ్గారెడ్డి మరియు నిర్మల జగ్గారెడ్డి సహకారంతో కృషి చేస్తానని హామీ ఇస్తూ, పట్టణ వైస్ చైర్ పర్సన్ శ్రీమతి రేణుక చిరంజీవి రూ.1,00,000 (ఒక లక్ష రూపాయలు) ఆర్థిక సహాయం అందజేశారు.అదే విధంగా, ఇండ్ల స్థలాలు లేని పద్మశాలి పేదలకు ప్రభుత్వ పరంగా ఇండ్ల స్థలాలు ఇప్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటానని ఆమె హామీ ఇచ్చారు. అర్హులైన ప్రతి కుటుంబానికి న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ శ్రీ అంజమ్మ సత్యనారాయణ. ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అలాగే కౌన్సిలర్లు శ్రీమతి బిట్ల నికిత ప్రేమ్, శ్రీమతి ప్రియాంక పవన్, శ్రీ ఫణి క్రిష్ణ, శ్రీమతి నాగుల మణెమ్మ విజయ్ హాజరై తమ మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిలుగా పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు గుండు సత్యనారాయణ గారు, రాష్ట్ర యువజన అధ్యక్షుడు గంధమల్లె రాజు గారు, ఈ కార్యక్రమ సభాధ్యక్షులు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షుడు శ్రీ మునిపల్లి విశ్వనాథం గారు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి శ్రీ నక్క ప్రభాకర్ గారు, మార్కండేయ మందిరం చైర్మన్ లడ్డు (వెంకన్న) గారు, కుల సంఘం పెద్దలు గున్నాల సత్యం, చిలువేరి వెంకన్న, సిద్ధాపురం రాములు, యెన్నం మల్లేశం, నాగారం గోపాల్, పోల సిద్దిరాములు, మాణిక్యం, జి.క్రిష్ణ, కొంగరి ప్రభు, నాగారం పెంటన్న, మద్దెల రమేష్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, పద్మశాలి సంఘ అభివృద్ధికి మరియు పేదల సంక్షేమానికి అందరూ కలిసి సహకరించాలని పిలుపునిచ్చారు. సంఘ ప్రతినిధులు విరాళం అందించినందుకు మరియు హామీలు ఇచ్చినందుకు వైస్ చైర్ పర్సన్ రేణుక చిరంజీవి గారికి కృతజ్ఞతలు తెలిపారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం






( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 02:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల కేంద్రంలోని పెద్దపులి నాగారం గ్రామంలో.. ఆదివారం రోజు 2013-14 సంవత్సరంలో పదవ తరగతి పూర్తిచేసుకుని అనంతరం ఇంటర్ మరియు డిగ్రీ కాలేజీలు అంటూ చాలామంది విద్యార్థినీ విద్యార్థులు విడిపోవడం జరిగింది కొంతమంది పెళ్లిళ్లు చేసుకొని స్నేహితులకు దూరమవడం జరిగింది 12 సంవత్సరాల తర్వాత 2026 వ సంవత్సరంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులతో పాటు టీచర్స్ ని ఆహ్వానించడం జరిగింది చిన్ననాటి విద్యార్థిని విద్యార్థులు ప్రతి ఒక్కరూ ఒకే చోట కలుసుకోవడం ఎక్కడో పుట్టి ఎక్కడో పెరిగి ఒక్కటైనా చోటు అదే స్కూల్ అంటూ విద్యార్థులంతా ఏకమైన సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించడం జరిగింది . ఈ విధంగా విద్యార్థిని విద్యార్థులు కలుసుకున్న సందర్భంగా ఆనందంగా ఉందని తెలియజేశారు

# కరాటే పోటీలలో విజయం సాధించిన

## 9వ తరగతి విద్యార్థినిలు








( నేటి శుభోదయ ప్రతినిధి మహేశ్వరం మార్చ్ 02:): రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండలం పెద్దపులి నాగారం గ్రామానికి చెందిన జిల్లా ఉన్నత పాఠశాల విద్యార్థులు 9వ తరగతికి చెందిన అమ్మాయిలు కుమారి శ్రీవల్లి, కీర్తన, వెంకటలక్ష్మి, ఆదివారం కాటేదాన్ లో నిర్వహించిన ఆటల పోటీలలో విజయం సాధించడం జరిగింది ఆల్ స్టైల్ మాస్టర్స్ ఆర్స్ ఆర్గనైజేషన్ వాళ్ళ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిర్వహించడం జరిగింది ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య గౌడ్ మాట్లాడుతూ విద్యార్థినిలు విద్యార్థులు ఇలాంటి క్రీడలలో పాల్గొని గ్రామానికి మరియు స్కూల్ కి మంచి పేరు తీసుకొని రావాలని తెలియజేస్తూ రాష్ట్రస్థాయిలో గెలుపొందిన ముగ్గురి అమ్మాయిలను అభినందించారు గ్రామస్తులు సైతం విద్యార్థులను అభినందించారు

# ప్రజా విశ్వాసం కోల్పోయిన కాంగ్రెస్

## డాక్టర్ మెతుకు ఆనంద్




నేటి శుభోదయ వికారాబాద్ 02మార్చి : రాహుల్ గాంధీపై డాక్టర్ మెతుకు ఆనంద్ తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలులో స్పష్టత లేదని, ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలపై ప్రత్యక్ష సమాధానం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో విషాహార ఘటనలు, మైనారిటీ గురుకులాల్లో ఫుడ్‌పాయిజన్ కేసులు, గిరిజన రైతులపై నమోదైన కేసులు, పేదల ఇళ్ల కూల్చివేతలు వంటి అంశాలపై స్పందన లేదని ఆరోపించారు. కామారెడ్డి డిక్లరేషన్‌లో బీసీలకు ఇచ్చిన హామీలు, సంవత్సరానికి రెండు లక్షల ఉద్యోగాల భర్తీ వాగ్దానం, మొత్తం 420 హామీల అమలుపై కార్యాచరణ కనిపించడంలేదని విమర్శించారు. అలాగే సీఎం రేవంత్ రెడ్డి హామీల అమలులో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ప్రజలు ఆశతో ఓటు వేసారని, ఆ ఆశలు నెరవేరకపోతే భవిష్యత్తులో తగిన నిర్ణయం తీసుకుంటారని హెచ్చరించారు.

# అర్జీల పరిష్కారం సత్వరమే పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష




మంథని/పెద్దపల్లి, మార్చి- 02 నేటి శుభోదయ: అర్జీల పరిష్కారం సత్వరమే చేయాలని, ప్రజావాణి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చి అర్జీలను పెండింగ్ లో ఉంచకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ప్రజల నుండి దరఖాస్తులను స్వీకరించారు. మంథని మండలం ఎక్లాస్ పూర్ గ్రామానికి చెందిన పి. ఓదెలు తనకు ఖానాపూర్ గ్రామ శివారులోని సర్వే నెంబర్ 48/38 లో వారసత్వంగా ఒక ఎకరం భూమి ఉందని, ఆ భూమి మరణించిన తన తండ్రి పేరు మీద ఉందని, అట్టి భూమి తన పేరు మీద మార్చి పట్టా పాస్ పుస్తకం జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ మంథని కు రాస్తూ క్షేత్రస్థాయిలో విచారణ చేసి అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. పెద్దపల్లి పట్టణం తిలక్ నగర్ కు చెందిన బి. శ్యామల తనకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీ.డీ. హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి పట్టణం రంగంపల్లి కు చెందిన కే.కవిత తమ దివ్యంగులమని ఆ కోటాలో తమకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా పీ.డీ. హౌసింగ్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. పెద్దపల్లి జిల్లాకు చెందిన బానోతు రాజేష్ నాయక్ సీఎం కప్పు క్రీడా పోటీలలో తన కుమారుడు బానోతు రెడ్యా నాయక్ కు గాయాలయిందని, అతని చికిత్స కోసం అవసరమైన ఆర్థిక సహాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా డివైఎస్ఓ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ చైర్పర్సన్ ను డాక్టర్ కాపా చంద్రకళను సన్మానించిన లయన్స్ క్లబ్ జిల్లా 320 ఈ గవర్నర్

### వైరా క్లబ్ నుండి ఆరుగురు గా కౌన్సిలర్ లుగా గెలవడం అభినందనీయం

### పి ఎం జె ఎం మదన్మోహన్ రేపాల




వైరా, నేటి శుభోదయ ::: ఇంటర్నేషనల్ లయన్స్ క్లబ్ డిస్టిక్ 320 ఈ గవర్నర్ మదన్మోహన్ రేపాల ఆధ్వర్యంలో ఆదివారంరాత్రి వైరాలోని మున్సిపాలిటీ చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ ను శాలువాతోఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ గవర్నర్ మదన్ రేపాల మాట్లాడుతూ పట్టణ ప్రజలు కౌన్సిలర్లు సహకారాలతో పట్టణ సమస్యలు పరిష్కరించడం పాటు మౌలిక వసతులు కల్పించాలని పట్టణాన్ని సుందరీ కారణంగా తీర్చిదిద్ది ప్రజల్లో మంచి పేరు తీసుకురావాలని ఆయన అన్నారు. లయన్స్ క్లబ్ సభ్యులు ఆరుగురు గెలుపొందటం పట్ల అభినందించారు. ప్రజలకు సేవనం దించడంలోని సంతృప్తి ద్వారా ప్రజల మనల్ని పొందుగలుగుతామని ఈ మున్సిపల్ ఎన్నికలు వైరాలో నిరూపించాయని



ఆయన తెలిపారు. జిల్లా 320లో లయన్స్ సభ్యులు నలుగురు మున్సిపల్ చైర్మన్ లు గా బాధ్యతలు స్వీకరించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో 20 వార్డు కౌన్సిలర్ ఉంద్రు వరలక్ష్మి, మున్సిపల్ వార్డులో అత్యధిక మెజార్టీతో గెలుపొందడం అభినందించ తగ్గ విషయమని ఆయన తెలిపారు. వరలక్ష్మి శ్యాంబాబు, దంపతులను ఆయన ఈ సందర్భంగా అభినందించి సన్మానించారు. ఈ సన్మాన కార్యక్రమంలో లయన్ లేడీ విజయలక్ష్మీ విడిజీ వన్ లయన్ , కేవీ ప్రసాద్, విడిజీ టు కోడే సతీష్ కుమార్, పాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ లు యానాల మోహన్ రెడ్డి, యరాల ప్రభాకర్ రెడ్డి, డిసిఎస్ రామకృష్ణ చిలుకూరి, డిసిటి అశోక్ రెడ్డి గట్టుపల్లి, డిస్ట్రిక్ట్ మార్కెటింగ్ కోఆర్డినేటర్ లగడపాటి ప్రభాకర్ రావు, జిల్లా నాయకులు శ్రీకాంత్ తోటకూర తదితరులు పాల్గొన్నారు.

# మెకానిక్ కుటుంబానికి ఆర్థిక సాయం



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ టూవీలర్ మెకానిక్ మహంకాళి రామాచారి దాదాపుగా 25 సంవత్సరాలుగా మెకానిక్ వృత్తిలో కొనసాగు తున్నారు. గత నెల రోజుల క్రితం కంటి ఆపరేషన్ చేయించుకోవడం జరిగింది. డాక్టర్లు చూసిన మేరకు దాదాపుగా రెండు నెలలు విశ్రాంతి అవసరమని తెలిపారు . అనంతరం రామాచారి కి యూనియన్ తరుపున సహాయ సహకారాలు అందించాలని కోరారు .కమిటీ సభ్యులు సూచనల మేరకు సోమవారం 15 వేల రూపాయలు చెక్కును ఖమ్మం కార్పొరేషన్ టూ వీలర్ మెకానిక్ పట్టణ సహాయ కార్యదర్శి గడ్డం లాలయ్య, ప్రచార కార్యదర్శి తూము సత్యం ల చేతుల మీదుగా రామాచారి కి 15 వేల రూపాయలు చెక్కును అందించారు. ఖమ్మం కార్పొరేషన్ టూవీలర్ మెకానిక్ యూనియన్



అధ్యక్షులు వంగాల కొండలరావు మాట్లాడుతూ మెకానికల్ అందరిని అసంఘటిత కార్మికులను గుర్తించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు . ఈ కార్యక్రమంలో మురళి, నాగేశ్వరరావు, అబ్బాస్, వెంకట్, చాందు, నరేష్, శేషు, మీరా, తదితరు మెకానిక్ సోదరులు పాల్గొన్నారు.

# గజ్వేల్ పట్టణంలో ఘనంగా హోలీ కామదహనం




గజ్వేల్, 02 ఫిబ్రవరి 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : గజ్వేల్ పట్టణంలోని 14వ వార్డు భారత్ నగర్‌లో హోలీ పండుగను పురస్కరించుకుని హోలీ కామదహణ కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. స్థానిక కౌన్సిలర్ గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్ నేతృత్వంలో జరిగిన ఈ వేడుకల్లో భక్తులు, వార్డు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అర్చకులు రాజు పంతులు వేద మంత్రోచ్చారణల మధ్య శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పద్మభాయి నర్సింగరావు, కౌన్సిలర్ గుంటుకు లక్ష్మీ శ్రీనివాస్ మాట్లాడుతూ చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా హోలీ పండుగను జరుపుకుంటామని, పట్టణ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ




కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు కళ్యాణ్ కర్ నర్సింగరావు, 5వ వార్డు కౌన్సిలర్ నక్క రాములు, కొమురవెల్లి ఆలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ, కొండపోచమ్మ ఆలయ మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ పాల్గొన్నారు. వీరితో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులు, మార్వాడీ వర్గానికి చెందిన ప్రజలు, పెద్ద ఎత్తున మహిళలు, చిన్నారులు పాల్గొని రంగుల పండుగను ఉత్సాహంగా జరుపుకున్నారు.

# ప్రజా సేవలో అంకుబాబు ముద్ర అభినందనీయం

## సుదీర్ఘ కాలం సమర్థవంతంగా సేవలు అందించిన ఎంపీడీవో అంకుబాబు

## కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు



కొత్తగూడెం, లక్ష్మీదేవిపల్లి, నేటి శుభోదయ ::: ఎంపీడీవోగా ప్రజా సేవలో అంకుబాబు అభినందనీయుడని, ప్రభుత్వ శాఖల అధికారులు తన పదవీకాలంలో ప్రజలకు అందించిన సేవలే శాశ్వతంగా గుర్తుండి పోతాయని గుర్తించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో)గా సుదీర్ఘకాలం పనిచేసిన అంకుబాబు పదవీ విరమణ మహోత్సవం చాతకొండ రోడ్డులోని ఓం సాయి ఫంక్షన్ హాలో సోమవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా ముఖ్య అతిథులుగా హాజరై అంకుబాబు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కూనంనేని మాట్లాడుతూ ప్రభుత్వ అధికారిగా అంకుబాబు సామాన్య ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, మండల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. ప్రజల మనసు గెలుచుకున్న



అధికారిగా ఆయన సేవా నిరతిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. నిబద్ధతతో పనిచేసే అధికారుల వల్లనే ప్రభుత్వ పథకాలు అర్హులకు చేరుతాయని, అంకుబాబు తన పదవీ కాలంలో ఎక్కడా రాజీ పడకుండా పనిచేశారని ప్రశంసించారు. సుదీర్ఘ సర్వీసు పూర్తి చేసుకున్న ఆయన శేష జీవితం సుఖ సంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు.

# మంత్రి పొన్నం ప్రభాకర్‌ను సన్మానించిన

## - నంగునూరి సత్యనారాయణ



గజ్వేల్ 02 మార్చ్ 2026 : నేటి శుభోదయ: సిద్దిపేట జిల్లా : కొమురవెల్లి మల్లికార్జున స్వామి ఆలయ డైరెక్టర్ నంగునూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్ర రవాణా మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. కొమురవెల్లి మల్లన్న క్షేత్రాన్ని దర్శించుకున్న మంత్రికి సత్యనారాయణ శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నంగునూరి సత్యనారాయణ మాట్లాడుతూ కొమురవెల్లి మల్లికార్జున స్వామిని దర్శించుకోవడానికి వచ్చిన మంత్రి పొన్నం ప్రభాకర్ ను కలవడం సంతోషంగా ఉంది. స్వామి వారి ఆశీస్సులు వారికి ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటూ, వారిని మర్యాదపూర్వకంగా సత్కరించి అభినందనలు తెలపడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

# హోలీ శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎంపీ నామ

## చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక హోలీ : మాజీ ఎంపీ నామ



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: రంగుల పండుగ హోలీ సందర్భంగా రాష్ట్ర ప్రజలందరికీ బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. హోలీ పండుగ చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని తెలిపారు. పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని రసాయనాలతో తయారైన హానికర రంగులను ఉపయోగించకుండా సహజసిద్ధమైన రంగులతో హోలీ జరుపుకోవాలని ప్రజలకు సూచించారు. సమాజంలో ఐక్యత, స్నేహభావం, పరస్పర గౌరవాన్ని పెంపొందించే ఉత్సవంగా హోలీ నిలవాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామీణ ప్రాంతాల నుండి పట్టణాల వరకు ప్రతి ఇంటిలో ఆనందం వెల్లివిరియాలని కోరుకున్నారు. మన సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని గుర్తు చేస్తూ, వాటి విలువలను భావి తరాలకు అందించేలా పిల్లల్లో అవగాహన పెంపొందించాల్సిన అవసరం ఉందని తెలిపారు. హోలీ పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో సంతోషాలు, సంబరాలు నింపాలని నామ కోరుకున్నారు.

# మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ




వైరా, నేటి శుభోదయ ::: వైరా మున్సిపాలిటీ వైరా నూతన బస్టాండ్ నందు ఆర్యవైశ్య మహాసభ, వాసవి డైమండ్ క్లబ్ , వాసవి వనిత క్లబ్ వైరా వారి ఆధ్వర్యంలో మజ్జిగ ప్యాకెట్లు, ఓ ఆర్ ఎస్, మంచినీళ్ల ప్యాకెట్లను నెమలి జాతరకు వెళ్లి ప్రయాణికులకు అందించారు. ఈ కార్యక్రమం వర్తక సంఘం అధ్యక్షులు వనమా విశ్వేశ్వరరావు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య కళ్యాణమండపం అధ్యక్షులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, కళ్యాణ మండపం ప్రధాన కార్యదర్శి నూకల శ్రీనివాసరావు, ఆర్యవైశ్య మహాసభ మండల అధ్యక్షులు మిట్టపల్లి కిరణ్ కుమార్, కట్టా కృష్ణార్జునరావు, ఏదునూరి సీతారాములు,




వనమా వెంకటేష్, వాసవి డైమండ్ క్లబ్ అధ్యక్షులు లయన్ నంబూరు శ్రీనివాసరావు, వాసవి వనిత క్లబ్ వైరా అధ్యక్షురాలు మిట్టపల్లి మహాలక్ష్మి, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ కొణతాలపల్లి వెంకట సుబ్బారావు, నూకల ప్రసాదరావు, కొల్లా రాంబాబు, రంగా సింహాద్రి, వజినేపల్లి చక్రవర్తి , మిట్టపల్లి నరసింహారావు, గజ్జల కృష్ణమూర్తి, వనమా మల్లికార్జునరావు, రాయల లలిత కుమారి, గ్రంధి మంగమ్మ, గ్రంధి సత్యవాణి, మిట్టపల్లి సంధ్య రాయల అన్నపూర్ణ రాయల శ్రీదేవి సుగ్గల మాధవి వనమా వెంకటేష్. తదితరులు పాల్గొని అందించారు.

# 18వ వార్డు అభివృద్ధి పనుల కొరకు73 లక్షలతో మంజూరు కౌన్సిలర్ బిట్ల నికిత ప్రేమ్ జగ్గారెడ్డి కి, టి జి ఐ ఐ సి నిర్మల జగ్గారెడ్డి కి ధన్యావాదాలు




సదాశివపేట ఫిబ్రవరి 2 నేటి శుభోదయ ప్రతినిధి : సదాశివపేట పట్టణంలో శాస్త్రిరోడ్డు18వ వార్డు ను అభివృద్ధి కొరకు జగ్గారెడ్డి మరియు టి జి ఐ సి నిర్మల జగ్గారెడ్డి మేడం 73 లక్షలతో మంజూరు చేయించినందుకు, అదేవిధంగా వార్డుకు 2 బోర్లు 24 లక్షలతో అంతర్గత అండర్ గ్రౌండ్ డ్రైన్, సీసీ రోడ్లు మంజూరు చేయించారు. ఇక ముందు కూడా వార్డులోని సమస్యలను పరిష్కరించేందుకు అన్నివిధాలుగా అండగా ఉంటానని, ప్రభుత్వం తరపున అందే సంక్షేమ పథకాలు అన్ని కుడా సకాలంలో అందేవిధంగా కృషి చేస్తానని జగ్గారెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా 18వ వార్డు కౌన్సిలర్ బిట్ల నికిత ప్రేమ్ వార్డు ప్రజలు జగ్గారెడ్డి కి, నిర్మల జగ్గారెడ్డి కి ధన్యావాదాలుతెలియచేసారు.

# బోరంచ శ్రీ నల్ల పోచమ్మ ఆలయం మూసివేత

## చంద్రగ్రహణం సందర్భంగా తాత్కాలికంగా మూసివేత

## ఆలయ నిర్వాహక అధికారి శివరుద్రప్ప




నారాయణఖేడ్ మార్చి 2 నేటి శుభోదయ ప్రతినిధి : ఖేడ్ నియోజకవర్గంలోని మానూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామ శివారులో మంజీర నది ఒడ్డున వెలసిన శ్రీ నల్లపోచమ్మ ఆలయాన్ని చంద్రగ్రహణం సందర్భంగా తాత్కాలికంగా మూసివేస్తున్నట్లు ఆలయ నిర్వాహక అధికారి శివరుద్రప్ప సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.మంగళవారం ఏర్పడనున్న చంద్రగ్రహణాన్ని దృష్టిలో ఉంచుకుని ఆలయంలో జరిగే పూజా కార్యక్రమాల్లో మార్పులు చేస్తున్నట్లు చెప్పారు. మంగళవారం ఉదయం 5:00 గంటలకు అమ్మవారికి అభిషేకం మరియు అలంకరణ కార్యక్రమాలు నిర్వహిస్తారు. అనంతరం ఉదయం 6:00 గంటలకు ఆలయ ద్వారాలను మూసివేస్తారు.ఆ సమయం నుంచి గ్రహణం ముగిసే వరకు అమ్మవారికి సంబంధించిన అన్ని పూజా, సేవా కార్యక్రమాలను నిలిపివేస్తామని తెలిపారు.గ్రహణం ముగిసిన తరువాత మరుసటి రోజు బుధవారం ఉదయం ఆలయ శుద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తారు. సంప్రోక్షణ అనంతరం అమ్మవారికి అభిషేకం నిర్వహించి, ఉదయం 8:00 గంటలకు భక్తులకు పునర్దర్శనం కల్పిస్తారు. ఆ తరువాత సాధారణంగా జరిగే పూజా కార్యక్రమాలు యథావిధిగా కొనసాగుతాయని వెల్లడించారు.ఈ మార్పులను భక్తులు గమనించి ఆలయ అధికారులకు సహకరించాలని శివరుద్రప్ప తెలియజేశారు.

# ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేసిన

## - ఖేడ్ ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ళ సంజీవరెడ్డి

## అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం



నారాయణఖేడ్ మార్చి 2 నేటి శుభోదయ ప్రతిని: నారాయణఖేడ్ మండలంలోని అనంతసాగర్ గ్రామానికి చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి మరియు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి స్వగృహంలో సోమవారం అనంతసాగర్ గ్రామానికి చెందిన లక్ష్మీ బాయి భార్య దొండి రావు కుమార్తె వివాహం కోసం మంజూరైన కళ్యాణ లక్ష్మి పథకం చెక్కును అందజేశారు. అలాగే అదే గ్రామానికి చెందిన అరె మారుతి రావుకు వైద్య చికిత్స కోసం మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 60 వేల రూపాయల చెక్కును అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తుందన్నారు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ఈ పథకాలు ఎంతో తోడ్పాటు అందిస్తాయని ఉన్నారు. ప్రజలు ప్రభుత్వం అందిస్తున్న పథకాల గురించి తెలుసుకొని అవసరమైనప్పుడు దరఖాస్తు చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ రెడ్డి, మనోహర్ పాటిల్, నాగి రెడ్డి, శివ రెడ్డి, లోకేష్ రెడ్డి, మస్తాన్ సబ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ నిధుల నుండి బోర్ మంజూరు

## తాగునీటికి ఇబ్బందులు లేకుండా ఉండేలా చర్యలు తీసుకున్న ఎంపీ

## గ్రామాల అభివృద్ధికి ప్రజల సంక్షేమం దిశగా నిరంతరం కృషి





నారాయణఖేడ్ మార్చి 2 నేటి శుభోదయ ప్రతినిధి : నారాయణ ఖేడ్ నియోజిక వర్గం పరిధిలోని నాగల్ గిద్ద మండలం శేరి దామర్ గిద్ద గ్రామంలో వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని ముందస్తు చర్యగా తాగునీటి సమస్యను పరిష్కరించేందుకు జహీరాబాద్ పార్లమెంటు సభ్యుడు సురేష్ కుమార్ షేట్కార్ గారి సొంత నిధుల నుండి బోర్ మంజూరు చేయబడింది. సోమవారం బోర్ పనులకు శ్రీకారం చుట్టారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజు , ఉపసర్పంచ్ శేరికర్ పండరినాథ్, వార్డ్ మెంబర్లు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు. గ్రామ ప్రజలకు ఎండాకాలంలో తాగునీటి ఇబ్బందులు లేకుండా ఉండేలా చర్య తీసుకున్నందుకు ఎంపీ సురేష్ కుమార్ షేట్కార్ గారికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, ప్రజల సంక్షేమం దిశగా నిరంతరం కృషి చేస్తున్న ఎంపీ గారి సేవలు ప్రశంసనీయం అని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

# ఎస్వీయం లో ఘనంగా 'పర్యావరణ హిత' హోలీ వేడుకలు



ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక శ్రీనివాస నగర్ లోని ఎస్ వి యం సెంట్రల్ పబ్లిక్ పాఠశాల ప్రాంగణంలో హోలీ పండుగ వేడుకలు అత్యంత వైభవంగా, ఉత్సాహభరితమైన వాతావరణంలో జరుపుకున్నారు . రంగుల పండుగను పురస్కరించుకుని విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి రంగుల కేళిలో మునిగిపోయారు. ఈ ఏడాది పాఠశాల యాజమాన్యం పర్యావరణ పరిరక్షణను దృష్టిలో ఉంచుకుని 'పర్యావరణ హిత హోలీ' పిలుపునిచ్చింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ ఓంశ్రీ మాట్లాడుతూ "హోలీ అంటే కేవలం రంగులు చల్లుకోవడం మాత్రమే కాదనీ,మనసులోని ద్వేషాన్ని వీడి స్నేహభావాన్ని పెంచుకోవాలని, అన్నారు.విద్యార్థులు పర్యావరణానికి హాని కలిగించని రీతిలో పండుగలను జరుపుకోవడం అభినందనీయం," అని పేర్కొన్నారు. సైన్స్ విభాగం ఆధ్వర్యంలో పసుపు, బీట్రూట్, హెన్నా వంటి సహజ పదార్థాలతో రంగులను ఎలా తయారు చేయాలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాల డైరెక్టర్ డాక్టర్ కిషోర్ మాట్లాడుతూ "హోలీ అంటే ఇది చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకఅనీ, భక్త ప్రహ్లాదుని నమ్మకం





ముందు హిరణ్యకశిపుని గర్వం, హోలిక కుతంత్రం ఓడిపోయిన రోజనీ,ఈ కథ మనకు ఒక గొప్ప పాఠాన్ని నేర్పు తుందనీ,ఎన్ని ఆటంకాలు ఎదురైనా, సత్యం మరియు ధర్మం వైపు నిలబడే వారికే చివరికి విజయం లభిస్తుందని అన్నారు. మరో డైరెక్టర్ కొండ శ్రీధర్ రావు మాట్లాడుతూ హోలీ పండుగ కేవలం రంగుల కేళి మాత్రమే కాదని, అది సమాజంలో సోదరభావాన్ని, ఐక్యతను పెంపొందించే గొప్ప సందర్భమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ప్రసాద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. నీటి వృధాను అరికట్టడంలో భాగంగా, రసాయన రంగులకు బదులుగా గులాబీ, బంతి వంటి రంగురంగుల పూల రేకులతో విద్యార్థులు హోలీ ఆడుకున్నారు. హోలీ విశిష్టతను చాటిచెప్పేలా విద్యార్థులు ప్రదర్శించిన నృత్య రూపకాలు, నాటకాలు అందరినీ ఆకట్టు కున్నాయి. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా ఈ పండుగను జరుపుకుంటామని విద్యార్థులు చాటిచెప్పారు. వేడుకల అనంతరం విద్యార్థులందరికీ సంప్రదాయ మిఠాయిలను పంపిణీ చేశారు.

# కాంగ్రెస్ పాలనపై మండిపడిన ఎం పి వద్దిరాజు రవిచంద్ర







హైదరాబాద్, నేటి శుభోదయ ::: రాష్ట్రంలో అస్తవ్యస్త పరిస్థితులు నెల కొన్నాయని, పేదల ఇండ్లను కూల్చడమే పాలకులు ఒక పనిగా పెట్టుకున్నారని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర చెప్పారు.ప్రజాపాలన, ఇందిరమ్మ రాజ్యమంటూ పాలకులు ఊదరగొడు తున్నారని, వాస్తవానికిప్పుడు కొనసాగుతున్నది "బుల్డోజర్ల రాజ్యం"అని ఆయన దుయ్య బట్టారు. రామగుండంలో పేదల ఇండ్లను, మహబూబ్ నగర్ లో దివ్యాంగుల గూళ్లను,వెలుగుమట్లలో నిరుపేదల గుడిసెలను కూల్చారని,హైడ్రా పేరుతో పాలకులు విధ్వంసం సృష్టిస్తున్నారన్నారు. ఎంపీ రవిచంద్ర హైదరాబాద్ తెలంగాణ భవన్ లో సోమవారం విలేకరులతో మాట్లాడుతూ, తెలంగాణలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు జాడే కనిపించట్లేదే ఆవేదన చెందారు.కాంగ్రెస్ నాయకులకు పాలించడం రాక"డైవర్షన్ పాలిటిక్స్" చేస్తున్నారని, మూసీ సుందరీకరణ,గాంధీ సరోవర్ పేరుతో అపార్టుమెంట్లు,పక్కా ఇండ్లను నేలమట్టం చేసే ప్రయత్నాలు జరుగుతుండడం శోచనీయమన్నారు.రాష్ట్రానికి వచ్చిన కాంగ్రెస్ అధినేత రాహూల్ గాంధీ ఇక్కడ నెలకొన్న గందరగోళ పరిస్థితులపై దృష్టి సారిస్తే బాగుంటుందని ఎంపీ రవిచంద్ర హితవు పలికారు.ఎన్నికలకు ముందు రాహూల్, ప్రియాంకా గాంధీలు వరంగల్, కామారెడ్డి తదితర డిక్లరేషన్లను ఆర్భాటంగా ప్రకటించి,432కుపైగా హామీలిచ్చారన్నారు. ఈ హామీల అమలు ఎంతవరకు వచ్చిందో, ఇస్తామన్న 2లక్షల ఉద్యోగాలలో ఇప్పటి వరకు భర్తీ జరిగిందెన్నో సమీక్షించాల్సిన బాధ్యత రాహూల్ గాంధీపై ఉందని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.బీహార్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాలకు వెళ్లినప్పుడు "బుల్డోజర్ రాజ్య"అంటూ విమర్శించే రాహూల్ తాము పాలిస్తున్న తెలంగాణలో ప్రతినిత్యం బుల్డోజర్ల కింద పేదల బతుకులు చితికిపోవడం గురించి పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. వెలుగుమట్ల భూదాన్ భూముల్లో కొన్నేళ్లుగా జీవనం గడుపుతున్న పేదలపై పోలీస్ బలగాలతో విరుచుకుపడి గుడిసెలను నేలమట్టం చేయడంతో "ఇరాన్,గాజా"ల మాదిరి పరిస్థితి నెలకొన్నదని ఎంపీ వద్దిరాజు ఆందోళన వ్యక్తం చేశారు.నిల్వ నీడలేక,ఆకలితో అలమటిస్తున్న బాధితులను బీఆర్ఎస్ తరఫున ఆదుకుంటుంటే ఓర్వలేని పాలకులు పోలీసులతో కొట్టిస్తున్నారని, అంబేద్కర్ భవనం నుంచి తరిమికొట్టే ప్రయత్నాలు చేస్తున్నారన్నారు.వెలుగుమట్లలో నెలకొన్న పరిస్థితులు, బాధితుల హృదయవిదారక బతుకులను కళ్లారా చూసేందుకు ఖమ్మంలో పర్యటించాల్సిందిగా మీడియా ద్వారా రాహూల్ గాంధీని ఆయన కోరారు.బాధితులకు పక్కా ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, లేనిపక్షంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీనిచ్చినట్లు తాము అధికారంలోకి వచ్చాక కట్టించి న్యాయం చేస్తామని ఎంపీ వద్దిరాజు చెప్పారు.విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు గెల్లు శ్రీనివాస్ యాదవ్,గాంధీ నాయక్,బొమ్మెర రాంమూర్తి, డాక్టర్ కురవ విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# 34 ఏళ్ల తర్వాత గురుశిష్యుల మధుర మిలనం....

## ఘనంగా భువనగిరిలో చందుపట్ల జెడ్పీహెచ్ఎస్ 1991-92 బ్యాచ్ ఆత్మీయ సమ్మేళనం.....




భువనగిరి, మార్చి 2:(**నేటి శుభోదయ**): కాలం ఎంత దూరం తీసుకెళ్లినా, గురువుల బోధనలు -- బాల్య స్నేహాల బంధాలు మాత్రం ఎప్పటికీ మసకబారవని చాటిచెప్పుతూ చందుపట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 1991--92 బ్యాచ్ పూర్వ విద్యార్థులు 34 ఏళ్ల అనంతరం ఒకే వేదికపై కలుసుకున్నారు. భువనగిరిలోని ఎస్.ఆర్. (శ్రుతిరెడ్డి) మినీ ఫంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహించిన ఈ ఆత్మీయ సమ్మేళనం హృద్య వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమానికి అప్పటి ప్రధానోపాధ్యాయులు యాదిరెడ్డి సర్, అప్పటి తరగతిఉపాధ్యాయుడు ప్రస్తుతం సారాజిపేట్ ప్రధానోపాధ్యాయులుగా ఉన్న జ్యోతి రాజు గౌరవ అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించి, స్వర్గస్తులైన గురువులు మరియు సహ విద్యార్థులకు నివాళులర్పించారు. అనంతరం గురువులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించడం సభకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పూర్వ విద్యార్థులు తమ జీవిత ప్రయాణం, కుటుంబ స్థితిగతులు, వృత్తి రంగంలో సాధించిన విజయాలను పరస్పరం పంచుకున్నారు. బాల్య స్నేహాల్ని తలచుకుంటూ పాఠశాల రోజుల జ్ఞాపకాలను మళ్లీ జివ్వుమనిపించారు. కొందరు గురువులు విద్యార్థుల పట్ల తమ ప్రేమాభిమానాలను వ్యక్తం చేస్తూ "విద్యార్థుల విజయమే గురువుల నిజమైన గౌరవం" అని పేర్కొన్నారు. గురుశిష్యుల మధ్య ఉన్న ఆత్మీయ బంధం సభంతా ప్రతిధ్వనించింది. భోజన విరామం అనంతరం పాటలు, నృత్యాలు, సరదా సంభాషణలతో కార్యక్రమం ఉత్సాహభరితంగా కొనసాగింది. పాత మిత్రులు ఒకరికొకరు జ్ఞాపికలు అందించుకోవడం భావోద్వేగ క్షణాలను సృష్టించింది. ఈ సమ్మేళనాన్ని విజయవంతంగా నిర్వహించిన తంగళ్లపల్లి కృష్ణమాచారికి పూర్వ విద్యార్థులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమ నిర్వాహకులుగా సీహెచ్ జోస్సాఫ్, బీ కరుణాకర్, బి.శ్రీలత, రాజేశ్వరి, ఎన్ శ్రీశైలం, సత్తిబాబు, ఆర్ ఇస్తారి, ఆర్ యాదగిరి, కె మహేందర్ తదితరులు వ్యవహరించారు. ఇలాంటి సమ్మేళనాలు గురుశిష్యుల బంధాన్ని మరింత బలపరుస్తాయని, ప్రతి ఏడాది ఒకసారి నిర్వహించాలనే సంకల్పాన్ని విద్యార్థులు వ్యక్తం చేశారు. 34 ఏళ్ల అనంతరం కలుసుకున్న ఈ మధుర మిలనం అందరి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయింది.

# చత్తీస్గడ్ రాష్ట్రంలో 15 మంది మావోయిస్టుల లొంగుబాటు




ఖమ్మం,చింతూరు, నేటి శుభోదయ ::: చత్తీస్గడ్ రాష్ట్రంలోని మహా సముంద్ జిల్లా కేంద్రంలో ఒడిస్సా రాష్ట్ర మావోయిస్టు పార్టీ కమిటీకి చెందిన పశ్చిమ సబ్ జోన్ పరిధిలోని బర్గడ్ - బలంగిర్ - మహాసాముంద్ ( బి బి ఎం ) డివిజనకు చెందిన మొత్తం 15 మంది సాయుధ మావోయిస్టులు ఆయుధాలు తో సహ జిల్లా ఎస్పీ ఆశుతోష్ సింగ్, ఇతర పోలీసు అధికారుల ఎదుట లొంగి పోయారు. లొంగిపోయిన వారిలో 9 మంది మహిళలు, ఆరుగురు పురుషులు



ఉన్నారు. లొంగిపోయిన వారందరు భద్రత, అభివృద్ధి మార్గాన్ని ఎంచుకున్నారు. లొంగిపోయిన మావోయిస్టులపై 73 లక్షల రివార్డు కలదని అధికారులు తెలిపారు. స్టేట్ కమిటీ మెంబర్ (యస్ సి యం ) -- రూ. 25 లక్షలు డివిజనల్ కమిటీ మెంబర్లు (డీసీఎం ) -- రూ. 8 లక్షలు చొప్పున ఏరియా కమిటీ మెంబర్లు (ఏసీమ్ ) -- రూ. 5 లక్షలు చొప్పున,పార్టీ మెంబర్లు (పీఎం ) -- రూ. 1 లక్ష చొప్పున మొత్తం 14 అత్యాధునిక ఆయుధాలు సమర్పించారు. ఎ కె -47 రైఫిల్ -- 03 యస్ యల్ ఆర్ రైఫిల్ -- 02, ఇన్సాస్ రైఫిల్ -- 02,303 రైఫిల్ -- 04,12 బోర్ తుపాకులు -- 03, అప్పగించారు. లొంగి పోయిన . వారిలో అత్యంత సీనియర్ అయిన వికాస్ అలియాస్ సుదర్శన్ / జంగూ / బాబన్న / రాజన్న / ముప్పిడి సామ్బయ్య (వయస్సు 57 సంవత్సరాలు) స్టేట్ కమిటీ మెంబర్ (యస్ సి యం )గా, బీబీమ్ డివిజన్ ఇన్చార్జ్గా పనిచేశాడు. 1985 నుంచి మావోయిస్టు సంస్థలో క్రియాశీలకంగా ఉండి, పలు రాష్ట్రాల్లో కీలక బాధ్యతలు నిర్వహించాడు. అతను ఎ కే -47 ఆయుధంతో ఆత్మసమర్పణ చేశాడు. సంస్థాగత ప్రభావం లొంగు బాటు కార్యక్రమం అనంతరం ఒడిశా రాష్ట్ర కమిటీకి చెందిన పశ్చిమ సబ్జోన్ పూర్తిగా నిర్మూలించబడింది ఛత్తీస్గఢ్ రాష్ట్రంలోని రాయ్పూర్ పోలీస్ రేంజ్, ఒడిశా రాష్ట్రంలోని సంబల్పూర్ రేంజ్ పూర్తిగా మావోయిస్టు రహితంగా మారాయి. ఇది మార్చి 2026 నాటికి నక్సలిజం సంపూర్ణ నిర్మూలన లక్ష్యం వైపు ఒక నిర్ణయాత్మక అడుగు ఆత్మసమర్పణకు నేపథ్యం

**మహాసముంద్ జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో క్రియాశీలంగా ఉన్న మావోయిస్టులతో సంబంధాలు ఏర్పరచేందుకు:**

ఆకాశవాణి,బ్యానర్లు,పోస్టర్లు,పాంప్లెట్లు,ఇతర సమాచార మాధ్యమాల ద్వారా రాష్ట్ర ప్రభుత్వ పునరావాస విధానంపై నిరంతరం అవగాహన కల్పించబడింది.

**ఈ విధానంలో భాగంగా:**

హోదా ప్రకారం బహుమతి మొత్తం,ఆయుధాలతో ఆత్మసమర్పణకు ప్రత్యేక ప్రోత్సాహకాలు వైద్య సౌకర్యాలు నివాసం,



ఉపాధి అవకాశాలు విస్తృతంగా ప్రచారం చేయబడింది. ముందుగా ఆత్మసమర్పణ చేసిన మావోయిస్టులు కుటుంబాలతో కలిసి శాంతియుతంగా, గౌరవప్రదంగా జీవిస్తున్న దృశ్యాలు చూసి ప్రేరణ పొందిన ఈ 15 మంది, హింస మార్గాన్ని విడిచిపెట్టి సమాజ ప్రధాన జనజీవన ప్రవంతిలోకి చేరాలని నిర్ణయించారు. సన్మాన కార్యక్రమం ఆత్మసమర్పణ అనంతరం, పరసదా రక్షిత కేంద్ర ప్రాంగణంలో, పోలీసు అధికారులు

**ఆత్మసమర్పణ చేసిన వారికి:**

త్రివర్ణ పతాకం భారత రాజ్యాంగ ప్రతిని శాంతి, ప్రేమ, నూతన జీవితానికి ప్రతీకగా ఎర్ర గులాబీ పువ్వులు అందజేసి గౌరవించారు.

# గ్రామాభివృద్ధిలో సర్పంచుల పాత్ర కీలకం - జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

సంగారెడ్డి, మార్చి 02 నేటి శుభోదయ ప్రతినిధి : గ్రామాల సర్వతో ముఖాభివృద్ధిలో సర్పంచుల పాత్ర అత్యంత కీలకమని, నూతనంగాఎన్నికైన సర్పంచులు బాధ్యతా యుతంగా పనిచేసి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య సూచించారు. జిల్లా కేంద్రంలోని మహిళా ప్రాంగణంలో నూతనంగా ఎన్నికైన సర్పంచులకు (నాలుగు మండలాలకు చెందిన 4వ బ్యాచ్) నిర్వహిస్తున్న ఐదు రోజుల శిక్షణా కార్యక్రమానికి సోమవారం ఆమె ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా కలెక్టర్ సర్పంచులను ఉద్దేశించి మాట్లాడుతూ,శిక్షణా కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో గ్రహించి, శిక్షణలో నేర్చుకున్న అన్ని విషయాలు గ్రామాల అభివృద్ధికి సమర్థవంతంగా వినియోగించుకోవాలని సూచించారు. గ్రామానికి మంచి చేయాలన్న, గ్రామంలో ఏ అభివృద్ధి కార్యక్రమం చేపట్టినా చట్టపరమైన నిబంధనల మేరకు అమలు చేయాలని తెలిపారు. గ్రామాలలో ఉన్న సమస్యలను ఎలా గుర్తించాలి, వాటిని ఎలా పరిష్కరించాలి,





అందుబాటులో ఉన్న నిధులను ఎలా సక్రమంగా వినియోగించుకోవాలి వంటి అంశాలపై ఈ శిక్షణ ద్వారా స్పష్టత లభిస్తుందని పేర్కొన్నారు.ప్రజలకు పారదర్శకమైన, సమర్థవంతమైన పాలన అందించడం సర్పంచుల ప్రధాన బాధ్యతని అన్నారు. నిధులను సక్రమంగా వినియోగించి, ప్రాధాన్యత ఆధారంగా పనులు పూర్తి చేయాలని సూచించారు. ముఖ్యంగా ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన పనులను మార్చి 31 లోగా పూర్తిచేయాలని కోరారు. ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని, తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. వేసవి కాలంలో నీటి సరఫరా సవ్యంగా ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని, క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ సమస్యలను గుర్తించి తక్షణ పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజలతో మమేకమై బాధ్యతాయుతంగా పనిచేయాలని సర్పంచులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శిక్షణ తరగతులకు సంబంధించిన మెటీరియల్తో కూడిన బ్యాగులను జిల్లా కలెక్టర్ సర్పంచులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఎల్పీవోలు, ఎంపీడీవోలు, మాస్టర్ ట్రైనర్లు, డి.డబ్ల్యూ.ఓ లలిత కుమారి ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.



నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక



## ఆయకట్టు మరమత్తులకు శంకుస్థాపన చేసిన

### - నారాయణఖేడ్ ఎమ్మెల్యే



నారాయణఖేడ్ మార్చి 2 నేటి శుభోదయ ప్రతినిధి: నారాయణఖేడ్ నియోజకవర్గం మానూర్ మండల పరిధిలోని దుధగోండ గ్రామ పంచాయతీ పరిధిలో గల గట్టు లింగంపల్లి దగ్గర ఇరిగేషన్ శాఖ ద్వారా 48.7లక్షల రూపాయలతో ఎడమ కాలువ 1.4 కిలో మీటర్లు మరియు కుడి కాలువ 1.2 కిలోమీటర్ల గాను మొత్తం 240 ఎకరాలకు మీరు అందించేందుకు సోమవారం ఆయకట్టు మరమత్తులకు శంకుస్థాపన చేసిన ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ ఆయకట్టు ద్వారా రైతులకు ఎంతో మేలు జరుగుతుందని దీని ద్వారా 240 నుండి 300 ఎకరాల వరకు పంటను సాగు చేసుకోవచ్చని ఎమ్మెల్యే గారు అన్నారు గత ప్రభుత్వం ఈ గట్ లీగంపల్లి ప్రాజెక్టును ఏర్పాటు చేస్తామని కల్లబొల్లి మాటలు చెప్పి అసలు పట్టించుకున్న పాపాన పోలేదని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఇరిగేషన్



అధికారులు, భోజి రెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు: బ్రహ్మానంద రెడ్డి, శేరి రాజు మాజీ సర్పంచ్లు,శ్రీకాంత్ రెడ్డి,దుదగొండ గ్రామ సర్పంచ్ చశీద్ర లీలా,ఉప సర్పంచ్ ప్రతిభ అనిల్ పాటిల్, గ్రామ పెద్దలు దౌలత్ రావు పాటిల్, ధనరాజ్ పాటిల్,మరియు వార్డు సభ్యులు గ్రామ పెద్దలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

### - చావా నారాయణ రావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ జిల్లా నాయకులు, కార్పొరేటర్ చావా నారాయణ రావు తెలిపారు. టైలరింగ్ శిక్షణ కార్యక్రమాన్ని కార్పొరేటర్ చావా నారాయణ రావు, జె యస్ యస్ ఖమ్మం జిల్లా డైరెక్టర్ రాధాకృష్ణ తో కలిసి ప్రారంభించారు. ఖమ్మం పట్టణంలో చైతన్య నగర్, బొమ్మరిల్లు అపార్ట్మెంట్ నందు జన్ శిక్షణ సంస్తాన్ ఆధ్వర్యంలో ఉచిత టైలరింగ్ శిక్షణ ను స్థానిక కార్పొరేటర్ చావా నారాయణ రిబ్బన్ కటింగ్ చేసి ప్రారంభించినట్లు డైరెక్టర్ రాధాకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నారాయణ రావు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ టైలరింగ్ అంటే దుస్తులు కుట్టే కళ అని, ఇది ఒక ఉపాధి నైపుణ్యం మాత్రమే కాకుండా, స్వయం ఉపాధి అవకాశాలను కల్పించే ముఖ్యమైన వృత్తి అని తెలిపారు. టైలరింగ్ శిక్షణ వల్ల కలిగే కలిగే లాభాలను వివరించారు. స్వయం ఉపాధి అవకాశం, టైలరింగ్ నేర్చుకున్నవారు ఇంటి వద్దే కుట్టు యంత్రంతో పని ప్రారంభించవచ్చు అని తెలిపారు. ఆర్థిక స్వావలంబన, ముఖ్యంగా మహిళలకు ఇది మంచి ఆదాయ వనరుగా ఉంటుంది.



సృజనాత్మకత పెంపు, కొత్త డిజైన్లు, మోడల్స్ రూపొందించగల సామర్థ్యం పెరుగుతుంది. తక్కువ పెట్టుబడితో వ్యాపారం, చిన్న మొత్తంతో టైలరింగ్ వ్యాపారం ప్రారంభించవచ్చు. ఉద్యోగ అవకాశాలు, బూటిక్లు, గార్మెంట్ ఫ్యాక్టరీలు వంటి చోట్ల ఉద్యోగ అవ కాశాలులభిస్తాయి. నేర్చుకున్నవారు ఇంటి వద్ద కుట్టు యంత్రంతో పని ప్రారంభించవచ్చు. టైలరింగ్ శిక్షణ అనేది జీవితాన్ని మారుస్తున్న నైపుణ్యం. ఇది ఉపాధి కల్పనతో పాటు వ్యక్తిగత అభివృద్ధికి దోహదపడుతుంది. అందువల్ల యువత టైలరింగ్ వంటి నైపుణ్య శిక్షణలను నేర్చుకొని స్వయం ఉపాధి దిశగా ముందుకు సాగాలని, ఆర్థికంగా అభివృద్ధి లోనికి రావాలని, జన శిక్షణ సంస్తాన్ అందిస్తున్న 13 రకాల వృత్తి విద్యా కోర్సులు మహిలలందరు ఉపయోగించుకోవాలన్నారు. టైలరింగ్ శిక్షణ వల్ల గ్రామీణ ప్రాంతాల్లో నిరుద్యోగిత తగ్గుతుంది. మహిళా సాధికారతకు ఇది ఎంతో ఉపయోగ పడుతుంది. కుటుంబ ఆర్థిక పరిస్థితి మెరుగుపడుతాయి అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం చైతన్య నగర్ కార్పొరేటర్ చావా నారాయణ, జె యస్ యస్ డైరెక్టర్ వై రాధాకృష్ణ, రిసోర్స్ పర్సన్స్ శాంతి, త్రివేణి ఎ పీ ఓ జితేంద్ర, ఫీల్డ్ అసిస్టెంట్ విజయ్ కుమార్, శిక్షణకు సహకారం అందించిన విజయ లబ్ధిదారులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## క్రీడా రంగంలో జిల్లాకి ప్రాతినిధ్యం వహిస్తూ విశేషంగా రాణించిన మొత్తం 75 మంది క్రీడాకారులను కలెక్టర్ అభినందించారు...



సంగారెడ్డి , మార్చి 02 నేటి శుభోదయ ప్రతినిధి : జిల్లా యువజన మరియు క్రీడా కార్యాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన సి.ఎం. కప్ జిల్లా స్థాయి క్రీడా పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో కూడా అద్భుత ప్రతిభ కనబర్చి మొదటి, రెండవ, మూడవ స్థానాలను సాధించారు. ఈ క్రీడాకారుల విజయాలను గుర్తించేందుకు జిల్లా కలెక్టర్ వారిని ఘనంగా సన్మానించారు.క్రీడా రంగంలో జిల్లాకి ప్రాతినిధ్యం వహిస్తూ విశేషంగా రాణించిన మొత్తం 75 మంది క్రీడాకారులను ఈ సందర్భంగా కలెక్టర్ అభినందించారు . విభిన్న క్రీడా విభాగాల్లో జిల్లా క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విషయం తెలిసిందే. అత్య పత్య గేమ్ విభాగంలో బాలబాలికలు 24 మంది పాల్గొని రాష్ట్ర స్థాయిలో మెరిసిన ప్రదర్శన కనబరిచారు. రెజ్లింగ్‌లో 4 మంది, స్విమ్మింగ్‌లో 5 మంది, కిక్‌బాక్సింగ్‌లో 6 మంది రాష్ట్రస్థాయిలో విజయాలను సాధించి జిల్లాకు గౌరవాన్ని



తీసుకువచ్చారు. వు షు 13 మంది క్రీడాకారులు అత్యుత్తమ ప్రతిభ చూపగా, జిమ్నాస్టిక్స్‌లో 1, యోగా విభాగంలో 1, బాక్సింగ్‌లో ఇద్దరు రాష్ట్ర స్థాయి పతకాలను సొంతం చేసుకున్నారు. అలాగే బాల్ బాడ్మింటన్‌లో 3 , పవర్ లిఫ్టింగ్‌లో 1, కరాటేలో 5, బాడ్మింటన్‌లో 4, తైక్వాండోలో 6, క్యారమ్‌లో ఇద్దరు క్రీడాకారులు రాష్ట్ర స్థాయిలో కీర్తి ప్రాప్తి సాధించారు. ఈ విభాగాలన్నింటిలోనూ జిల్లాకు ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులు తమ కృషి, నిబద్ధత, ప్రతిభతో ఎవరికి తీసిపోకుండా పోటీ పడి స్థానాలను సాధించడం విశేషం.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... క్రీడా రంగంలో జిల్లాకు ఇది గర్వకారణం. రాష్ట్ర స్థాయి పోటీల్లో మెరిసిన ఈ యువ క్రీడాకారులు భవిష్యత్తులో దేశ స్థాయిలో రాణించే లా కురుషిచేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను ఉపయోగించుకుని మరింత ఎత్తుకు ఎదగాలని ఆశిస్తున్నాము అన్నారు. క్రీడాకారులు సాధించిన విజయం వారి కృషి ఫలితం, తల్లిదండ్రులు, కోచ్‌ల కృషి, శ్రమ కూడా దీనిలో భాగమేనని అన్నారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నామని అన్నారు . ఈ కార్యక్రమలో జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి టి. అఖిలేష్ రెడ్డి ,సిబ్బంది పాల్గొన్నారు .

## ఘనంగా హాఫీజ్‌పేట్ జనప్రియ సాయిబాబా ఆలయ 26వ వార్షికోత్సవం..

### పాల్గొన్న బాలింగ్ గౌతమ్ గౌడ్..



శేరిలింగంపల్లి నేటి శుభోదయ.. హాఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియ అపార్ట్మెంట్ శ్రీ షిరిడి సాయిబాబా దేవాలయ 26వ వార్షికోత్సవ వేడుకలు ఆలయ నిర్వహణ కమిటీ చే సోమవారం ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా హాఫీజ్‌పేట్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాలింగ్ గౌతమ్ గౌడ్ హాజరై ఆలయంలో సాయిబాబా కి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గౌతమ్ గౌడ్ మాట్లాడుతూ.. ఆధ్యాత్మిక చింతనతోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని, లోకకళ్యాణం కోసం ఇలాంటి ధార్మిక కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ గౌడ్, గురుప్రసాద్, రాముగౌడ్, బ్రహ్మానంద రెడ్డి, శ్రీనివాస్ , నాయుడు తదితరులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదివే విద్యార్థిని విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్ 1250 మంది కి పంపిణీ

ముఖ్య అతిథి జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి
ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలకు హాజరు కావాలి
విద్యార్థులు సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి
గత సంవత్సరాల ప్రశ్నా పత్రాలతో టెస్ట్ లు రాసి విద్యార్థులు ప్రాక్టీస్ చేయాలి
పదవ తరగతి విద్యార్థులకు భక్త రాందాస్ కళాక్షేత్రంలో నిర్వహించిన మోటివేషన్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ , గంపా నాగేశ్వర రావు



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఒత్తిడి లేకుండా ప్రశాంతంగా 10వ తరగతి పరీక్షలకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. పదవ తరగతి చదివే ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల కోసం స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో ఏర్పాటు చేసిన మోటివేషన్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి పాల్గొని కార్యక్రమాన్ని



జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ జీవితంలో పదవ తరగతికి చాలా ప్రాముఖ్యత ఉందని, విద్యార్థులు ఎటువంటి ఒత్తిడి లేకుండా పరీక్షలకు హాజరు కావాలని, మనం భయపడితే చదివింది కూడా మర్చిపోతామని, పరీక్షలకు మరో 2 వారాల గడువు ఉందని, ఉన్న సమయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ తెలిపారు. జిల్లా విద్యాశాఖ అధికారిణి చైతన్య జైని మాట్లాడుతూ భయపడితే మనకు ఉన్న సమయాన్ని సరిగ్గా వాడుకోలేమన్నారు. మనం నమ్మకంగా ఉంటూ పరీక్షలకు హాజరైతే మంచి ఫలితాలు వస్తాయని అన్నారు . నెల రోజుల పాటు పదవ తరగతి పరీక్షలు ఉంటాయని , విద్యార్థులు ఫోకస్ తో ప్రిపేర్ ఐతే మెరుగైన ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. మోటివేషన్ స్పీకర్ గంపా నాగేశ్వర రావు మాట్లాడుతూ విద్యార్థులు వీలైనంత వరకు గత సంవత్సరాలలో వచ్చిన ప్రశ్న పత్రాలకు సొంతంగా పరీక్ష రాసి పరీక్షించుకోవాలని అన్నారు. విద్యార్థులు ఎన్ని ప్రాక్టీస్ టెస్ట్ లు రాస్తే అంత మెరుగ్గా ఫైనల్ ఎగ్జామ్ లో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధిస్తారని అన్నారు . ఒలంపిక్ క్రీడాకారులు ఎలాగైతే ప్రతి రోజూ ప్రాక్టీస్ చేస్తారో అదే విధంగా మనం పాఠ్యాంశాల పునశ్చరణతో పాటు ప్రాక్టీస్ పరీక్షలు అధికంగా రాయాలన్నారు . ఖమ్మం నగర పాలక సంస్థ 24 వ డివిజన్ కార్పొరేటర్ కమర్తపు మురళి మాట్లాడుతూ విద్యార్థులు తాము ఏ సబ్జెక్టులో వీక్ ఉన్నామో తెలుసుకొని అధిగమించేందుకు కొంత అధిక సమయం కేటాయించాలని అన్నారు. మిత్ర గ్రూప్ చైర్మన్ కురువెళ్ల ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పరీక్షల సమయంలో విద్యార్థులు నిద్రలేకుండా ఎట్టి పరిస్థితుల్లో ఉండవద్దని , ప్రతి రోజు కనీసం 6 నుంచి 7 గంటల పాటు మంచి నిద్ర ఉండాలని ఎండలు పెరుగుతున్న





నేపథ్యంలో బయట ఆహారం తీసుకోవద్దని , బయట ఎక్కువ తిరగవద్దని , మంచినీరు తగినంత త్రాగాలని తెలిపారు అనంతరం మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ ప్రభుత్వ పాఠశాలల్లో పదవ తరగతి చదివే విద్యార్థిని , విద్యార్థులకు ఎగ్జామ్ కిట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మిత్ర గ్రూప్ డైరెక్టర్లు పాలవరపు శ్రీనివాస్ , రంగా నాగ శ్రీనివాస్ , చెరుకూరి యుగేందర్ , మహంకాళి నగేష్ , మాడుగుల ఉపేందర్ , వేములపల్లి సీతారాంబాబు , గురు కృష్ణ తదితరులు పాల్గొన్నారు .

# శిశు సంరక్షణకు ప్రాధాన్యం

వయోవృద్ధుల సంక్షేమంపై ప్రత్యేక దృష్టి
మహిళా ప్రాంగణంలోని శిశు గృహం, ప్రణామ్ డే కేర్ సెంటర్‌ను సందర్శించిన జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య

సంగారెడ్డి, మార్చి 02 నేటి శుభోదయ ప్రతినిధి : జిల్లాలో చిన్నారుల సంరక్షణ, దత్తత ప్రక్రియ వేగవంతం చేయడం మరియు వయోవృద్ధుల సంక్షేమ సేవలను మరింత మెరుగుపరచడం లక్ష్యంగా జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య సోమవారం మహిళా ప్రాంగణంలోని శిశు గృహ కేంద్రం మరియు ప్రణామ్ డే కేర్ సెంటర్‌ను సందర్శించి



సమగ్రంగా పరిశీలించారు. చిన్నారుల ఆరోగ్యం, పోషకాహారం, సేవలపై ఆరా తీసి, వృద్ధులకు అందుతున్న సదుపాయాలను



ప్రత్యక్షంగా తెలుసుకున్నారు. శిశు గృహంలో ఆశ్రయం పొందుతున్న ఏడుగురు చిన్నారుల ఆరోగ్య పరిస్థితి, వారికి అందిస్తున్న పోషకాహారం (ఫీడింగ్), వైద్య సేవలు తదితర అంశాలపై కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. చిన్నారుల దత్తత ప్రక్రియపై విచారణ చేయగా, దత్తత ప్రక్రియ వేగవంతంగా కొనసాగుతోందని జిల్లా సంక్షేమ అధికారి తెలిపారు.శిశు గృహం ద్వారా చిన్నారులకు మంచి ఆరోగ్య సేవలు అందించడంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని అధికారులకు సూచించారు. చిన్నారుల అవసరాలకు సంబంధించిన ఏవైనా అంశాలు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు. అనంతరం అక్కడే నిర్వహిస్తున్న వయోవృద్ధుల డే కేర్ (ప్రణామ్) సెంటర్‌ను సందర్శించి సమగ్రంగా పరిశీలించారు. ఈ కేంద్రం ద్వారా వయోవృద్ధులకు అందుతున్న సేవలపై అక్కడున్న వృద్ధులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. వారు ఎప్పటి నుంచి కేంద్రానికి వస్తున్నారు, ఏర్పాట్లు ఎలా ఉన్నాయి, రోజువారీ కార్యక్రమాలు ఎలా నిర్వహిస్తున్నారు అనే అంశాలపై ఆరా తీశారు. వృద్ధులు మాట్లాడుతూ, డే కేర్ సెంటర్‌లో క్యారం, చెస్, పత్రికలు, టీవీ వంటి సదుపాయాలు ఉండటంతో సంతోషంగా సమయం గడుపుతున్నామని, భోజనానికి ఇంటికి వెళు న్నామని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం వయోవృద్ధుల సంక్షేమానికి కట్టుబడి ఉందని, వారు ఆహ్లాదకరంగా సమయం గడపడానికి డే కేర్ ప్రణామ్ సెంటర్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. వృద్ధులు ఈ కేంద్రాల సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.డే కేర్ సెంటర్‌లోని మెంబర్షిప్ రిజిస్టర్, విజిటర్స్ రిజిస్టర్‌లను పరిశీలించారు. సెంటర్‌ను సందర్శించే వయోవృద్ధులకు గుర్తింపు కార్డులు జారీ చేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. అదేవిధంగా డే కేర్ సెంటర్‌లో ఫస్ట్ ఎయిడ్ బాక్స్ ఏర్పాటు చేయాలని, మరింత మెరుగైన సేవలు అందించాలని, ఫిజియోథెరపీ సామగ్రి అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి లలిత కుమారి, డిసిపి రత్నం, మేనేజర్ మొగులయ్య, సఖి సీఏ కల్పన, డే కేర్ సిబ్బంది దీప, జయశ్రీ, రెడ్ క్రాస్ సొసైటీ ప్రతినిధి జయశ్రీ తదితరులు పాల్గొన్నారు.



## హోలీ పండుగను సంప్రదాయ పద్ధతుల్లో సహజ సిద్ధమైన రంగులతో జరుపుకోవాలి..

మద్యం సేవించి వాహనాలు నడపరాదు, బైకులపై పెద్ద శబ్దాలు చేస్తూ గుంపులుగా తిరిగి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు..
లోతట్టు ప్రదేశాల్లో, చెరువుల్లో ప్రాజెక్టులలో స్నానాలు చేయునప్పుడు జాగ్రత్తలు పాటించాలి.
రంగుల హోలీ మీ జీవితాలలో వెలుగులు నింపాలని కోరుకుంటూ..., జిల్లా ప్రజలకు హోలీ పండగ శుభాకాంక్షలు తెలియజేసిన: జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపియస్.




సంగారెడ్డి జిల్లా ఫిబ్రవరి 2 నీటి శుభోదయ ప్రతినిధి: హోలీ పండుగను సంప్రదాయ పద్ధతుల్లో, సహజ సిద్ధమైన రంగులను ఉపయోగిస్తూ ప్రశాంత వాతావరణంలో ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ సూచించారు. పండుగ సందర్భంగా ఎవరూ మద్యం సేవించి వాహనాలు నడపరాదని హెచ్చరించారు. వాహనాలపై, ఇష్టం లేని వ్యక్తులపై బలవంతంగా రంగులు లేదా రంగు నీళ్లు చల్లడం వంటి చర్యలకు పాల్పడకూడదన్నారు. బైకులపై, కార్లలో గుంపులుగా తిరుగుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే అట్టి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. యువత వాహనాలు నడిపేటప్పుడు అతివేగం, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్ చేయకూడదని సూచించారు. పండుగ సందర్భంగా ఎలాంటి శాంతిభద్రతా సమస్యలు తలెత్తకుండా సున్నిత ప్రదేశాలలో ప్రత్యేక బందోబస్తు ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో డయల్-100, పోలీస్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712656739 నంబర్‌కు సమాచారం ఇవ్వాలని సూచించారు. హోలీ అనంతరం చెరువులు, లోతట్టు ప్రాంతాలలో స్నానాలు చేసే సమయంలో జాగ్రత్తలు పాటించాలని సూచించారు. తల్లిదండ్రులు తమ పిల్లల కార్యకలాపాలను తరచూ గమనిస్తూ, సరైన మార్గనిర్దేశం చేయాలని, ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా అప్రమత్తంగా ఉండాలని కోరారు. ఈ రంగుల హోలీ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందం, ఐశ్వర్యం, ఆరోగ్యం నింపాలని ఆకాంక్షిస్తూ సంగారెడ్డి జిల్లా ప్రజలకు, పోలీసు సిబ్బందికి జిల్లా పోలీసు శాఖ తరపున హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఖమ్మం నగరంలో గల ధీర్ఘ కాలికంగా ఉన్న సమస్యల పై తక్షణమే దృష్టి పెట్టాలి

### నగర ప్రజలకు స్వచ్ఛమైన మంచినీటి అందించాలి

### - : సిపిఐ నేత మొహమ్మద్ సలాం డిమాండ్



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో ప్రజలకు ప్రతిరోజు స్వచ్ఛమైన మంచినీటిని అందించాలని, ఎండాకాలన్నీ దృష్టిలో పెట్టుకొని ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, నగరంలో విలీనం అయిన గ్రామాలను దృష్టిలో పెట్టుకొని మంచినీటి సరఫరా చెయ్యాలని, ఫిల్టర్ బెడ్ స్థాయిని పెంచాలని స్టోరేజ్ ట్యాంక్ లను ఏర్పాటు చేయాలనీ సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎండి సలాం డిమాండ్ చేశారు. సోమవారం నగరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటికి 24గంటలు ఫిల్టర్ అయితే 30 నిమిషాలు, 2రోజులకు ఒక సారి మంచినీరు వస్తున్నాయి అని ఇది తీవ్రమైన ధీర్ఘ కాలిక సమస్య అని తక్షణమే పరిష్కరించాలని కోరారు . రాబోయే రోజుల్లో ఎండతీవ్రత ను బట్టి మంచినీటి కేంద్రాలను ఏర్పాటు చేయాలనీ నామమాత్రపు కేంద్రాలు కాకుండా పశువులు విశ్రాంతి కేంద్రాలు కాకుండా గతంలో జరిగి నట్టు కాకుండా ప్రత్యేకమైన శ్రద్ధపెట్టి ప్రధాన కూడలిలో మాత్రమే కాకుండా అన్ని ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలనీ సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు మొహమ్మద్ సలాం డిమాండ్ చేశారు. సలాం భక్తరామదాస్ కాళక్షేత్రం వద్ద ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. స్థానికంగా సమస్యలను దృష్టిలో పెట్టకుండ ఆరోపణలతోనే సమయం అంత గడిచిపోయిందని అభివృద్ధి మాత్రం సూన్యం అని సలాం అన్నారు. స్థానిక ప్రజలు మంచినీటిలో దుర్వాశాన వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో, జాల నర్సింహారావు,షేక్ చానా, ఎండీ రెహమాన్, ఎన్ విజయకుమార్, షేక్ సైదా, ముజమ్మిల్, మస్తాన్, పిచ్చయ్య తదితరులు స్థానికులు పాల్గున్నారు.

## ప్రజావాణి సమస్యల సత్వర పరిష్కారానికి ప్రాధాన్యత నివ్వాలి......

**జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య . -ప్రజావాణి కి 56 అర్జీలు.**



సంగారెడ్డి, మార్చి 02 నేటిశుభోదయ ప్రతినిధి : ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదుల సత్వర పరిష్కారానికి అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య అధికారులకు సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి వివిధ సమస్యలపై జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల నుండి జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, అడిషనల్ కలెక్టర్లు మాధురి, పాండు , నారాయణఖేడ్ సబ్ కలెక్టర్ల ఉమహారతి తో కలిసి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా అర్జీదారులు భూ సమస్యలు, తదితర అంశాలతో పాటు పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, వ్యవసాయ, విద్య, వైద్య ఆరోగ్య, డి డబ్ల్యు ఓ, డి సి ఎస్ ఓ, పశుసంవర్ధక, శాఖలకు సంబంధించిన ఫిర్యాదులను కలెక్టర్ కు అందజేశారు. ఆయా వినతులను పరిశీలించి త్వరిత గతిన పరిష్కరించాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులకు ఆదేశించారు. ప్రజావాణి లో 56 అర్జీలు అందాయని తెలిపారు. ఈ సందర్భముగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన ఫిర్యాదులను పరిశీలించి అర్జి దారుల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారులు,వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏ ఓ, ప్రజలు, పాల్గొన్నారు .



## ప్రజా సమస్యల తక్షణ పరిష్కారానికి ప్రజావాణి / గ్రీవెన్స్ డే కార్యక్రమం..

**ఫిర్యాదుదారులతో ప్రత్యక్షంగా మాట్లాడి ఫిర్యాదులు స్వీకరించిన జిల్లా ఎస్పీ..**

**సమస్యల పరిష్కారానికి ఎస్.హెచ్.ఓలకు ఫోన్ ద్వారా స్పష్టమైన ఆదేశాలు..**

**ఎస్పీ పరితోష్ పంకజ్ ఐపిఎస్.**



సంగారెడ్డి జిల్లా ఫిబ్రవరి 2 నేటి శుభోదయ ప్రతినిధి: ప్రజల సమస్యలకు తక్షణ పరిష్కారం అందించాలనే ఉద్దేశ్యంతో ప్రతి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ప్రజావాణి (గ్రీవెన్స్ డే) కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలియజేశారు. ఈ సందర్భంగా సమస్యలతో జిల్లా పోలీసు కార్యాలయానికి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి స్వయంగా ఫిర్యాదులను స్వీకరించి, వారి సమస్యలను శ్రద్ధగా విని, సమస్యలకు సంబంధించిన అంశాలపై సంబంధిత ఎస్.హెచ్.ఓలతో ఫోన్ ద్వారా మాట్లాడి వివరాలు తెలుసుకుని, ప్రతి కేసును నిష్పక్షపాతంగా విచారణ జరిపి బాధితులకు పూర్తి న్యాయం చేకూర్చాలని ఆదేశించారు. జిల్లా ప్రజలను ఉద్దేశించి ఎస్పీ మాట్లాడుతూ, మీ సమస్యలు స్థానిక పోలీస్ స్టేషన్‌లలో పరిష్కారం దొరకనప్పుడు ఎలాంటి భయాలు, ఒత్తిళ్లకు లోనుకాకుండా జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ప్రజావాణి ద్వారా స్వీకరించిన ప్రతి ఫిర్యాదును ప్రత్యేకంగా పర్యవేక్షిస్తూ, త్వరితగతిన పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు.



## ఐడీఓసీలో అధికారికంగా శ్రీపాదరావు జయంతి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 02 నేటి శుభోదయ : శాసన సభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను సోమవారం నిర్వహించారు.సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశ మందిరంలో అధికారికంగా నిర్వహించిన జయంతి వేడుకలకు అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఉమ్మడి రాష్ట్రంలో శాసన సభ స్పీకర్ గా శ్రీపాదరావు అందించిన సేవలను స్మరిస్తూ,శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ అదనపు కలెక్టర్(ఎల్ బి),మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్,డి ఆర్ డి ఓ సాయ గౌడ్,జిల్లా క్రీడల అభివృద్ధి అధికారి పవన్,కలెక్టరేట్ ఏ.ఓ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా ప్రజలకు హోళీ శుభాకాంక్షలు : కలెక్టర్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 02 నేటి శుభోదయ : హోళీ పండుగను పురస్కరించుకుని కలెక్టర్ ఇలా త్రిపాఠి జిల్లా ప్రజలకు హోళీ వేడుక శుభాకాంక్షలు తెలియజేశారు.రాగద్వేషాలకు అతీతంగా అందరినీ ఒక్కచోట చేర్చే ఈ హోళీ వేడుక ప్రజలందరి జీవితాలలో సంతోషపు వెలుగులు నింపాలని ఆకాంక్షించారు.జిల్లా ప్రజలు ఆనందోత్సాహాలతో హోళీ వేడుక జరుపుకోవాలని అభిలషించారు.సహజ రంగులను వినియోగిస్తూ సంప్రదాయబద్ధంగా హోళీ నిర్వహించుకోవాలని హితవు పలికారు.

## నవాబుపేటలో 30 ఫిట్ల జెండాను ఆవిష్కరించిన చేవెళ్ళ ఎంపి

**- కొండా విశ్వేశ్వర్ రెడ్డి**



నేటి శుభోదయ వికారాబాద్ 02మార్చి : వికారాబాద్ జిల్లా నవాబ్పేట మండల బిజెపి అధ్యక్షుడు చంద్రకాంత్ అధ్యక్షతన మండల కేంద్రంలో బిజెపి 30 ఫీట్ల జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యుడు కొండా విశ్వేశ్వర్ రెడ్డి బిజెపి నియోజకవర్గ ఇన్చార్జ్ రత్నం ముఖ్య అతిథులుగా హాజరై తొలుత ఎల్లకొండ జాతర లో భాగంగా శ్రీ పార్వతి పరమేశ్వరుడి దర్శనం చేసుకొని తదనంతరం ర్యాలీగా మండల కేంద్రానికి వచ్చి జెండాను ఎగరవేసి రాబోవు ఎన్నికలలో బిజెపి సత్తా చాటాలని, సిద్ధాంతాలతో పాటు రాజ్యాధికారం కూడా ప్రజాస్వామ్యం స్థాపనకు ఎంతగానో తోడ్పడుతుందని వివరించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ సెల్ కో కన్వీనర్ శ్రీకాంత్ రెడ్డి మండల ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రెడ్డి శ్రీధర్ జిల్లా నాయకులు జగన్ గాలయ్య సర్పంచులు శేఖర్, మల్లేశం, చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధ్యక్షులు మహేందర్ రెడ్డి, భీమ్ రెడ్డి రత్నం ఉపసర్పంచులు రాజశేఖర్ రెడ్డి ధీరత్ రెడ్డి అర్జున్ సీనియర్ నాయకులు కళ్యాణ్ రావు మల్లేశం రమేష్ మాణిక్యం రామ్ రెడ్డి పద్మారావు మాజీ సర్పంచులు జైపాల్ రెడ్డి గోపాల్ గౌడ్ రామచంద్రయ్య అశోక్ యువ నాయకులు శ్రీహరి శివ నందకిషోర్ గౌడ్ శ్రీకాంత్ పరమేష్, దళిత మూర్చ నాయకులు శ్రీనివాస్ లక్ష్మణ్ ఓ బి సి మోర్చా నాయకులు శివ ముఖ్యమైన నాయకులు కార్యకర్తలు బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు



## మార్చి 8,9 తేదీల్లో జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయంలో మెగా మహిళా రైతు మేళా:ఉప కులపతి ప్రొఫెసర్ అల్దాస్ జానయ్య



రాజేంద్ర నగర్,మార్చి02(నేటి శుభోదయ):తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం మార్చి 8,9 తేదీల్లో రాజేంద్ర నగర్ లో మెగా మహిళా రైతు మేళా ని నిర్వహించనున్నది.రాష్ట్ర వ్యవసాయ శాఖ,కోరమాండల్ ఇంటర్నేషనల్ లు ఈ కార్యక్రమం నిర్వహణకి తోడ్పాటు అందిస్తున్నాయి.ఈ మెగా మహిళా రైతు మేళా ని విజయవంతంగా నిర్వహించడానికి అవసరం అయిన ఏర్పాట్లు గురించి చర్చించడానికి వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ ఒక ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు.వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ గోపి,ఉద్యాన శాఖ సంచాలకులు యాస్మీన్ బాషా,తదితరులు దీనిలో పాల్గొన్నారని పీజేటీఏయూ ఉప కులపతి అల్దాస్ జానయ్య తెలిపారు.వ్యవసాయ విశ్వవిద్యాలయం గతంలో ఎన్నో రైతు మేళాలని నిర్వహించినప్పటికీ వ్యవసాయంలో మహిళల కీలక పాత్రని గుర్తించి తొలిసారిగా మహిళా రైతు మేళాని నిర్వహిస్తున్నట్లు జానయ్య వివరించారు.మహిళా రైతుల సాధికారిత



లక్ష్యంగా నిర్వహించనున్న ఈ మేళాకి సుమారు 8 నుంచి 10 వేల మంది మహిళా రైతులు హాజరవుతారని జానయ్య పేర్కొన్నారు.రాష్ట్ర గ్రామీణాభివృద్ధి శాఖ పరిధి లోని సెర్ప్ కి చెందిన సుమారు మూడు వేల మంది మహిళా రైతులు ఈ కార్యక్రమానికి హాజరు కానున్నారని జానయ్య వివరించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి ప్రతిపాదించిన 99 రోజుల ప్రజా పాలన-ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి వ్యవసాయం,అనుబంధ శాఖలన్నీ పూర్తిగా సహకరించాలని సురేంద్ర మోహన్ సూచించారని జానయ్య వివరించారు.ఈ రెండు రోజుల మెగా మహిళా రైతు మేళాలో వ్యవసాయ రంగం ఎదుర్కొంటున్న కీలక సవాళ్ళు-వాటి పరిష్కారాల పై శాస్త్రవేత్తలు,అభ్యుదయ రైతులతో ముఖాముఖి కార్యక్రమాలు ఉంటాయని జానయ్య తెలిపారు.అదే విధంగా అధిక రసాయన ఎరువుల వాడకం వల్ల వచ్చే దుష్ప్రభావాలు,మార్కెట్ లో గిరాకీ ఉన్న వరి రకాల సాగు వంటి అంశాల పై విశ్వవిద్యాలయం విద్యార్థిని,విద్యార్థులచే ఆటా,పాట కార్యక్రమాలుంటాయని జానయ్య వివరించారు.అలాగే వివిధ ఆధునిక సాంకేతిక అంశాలపై సుమారు 70,80 స్టాల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు జానయ్య తెలిపారు.ఈ మెగా మహిళా రైతు మేళా కి గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిధిగా హాజరు అవుతారని జానయ్య ప్రకటించారు.అలాగే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు,రాష్ట్ర పంచాయతీ రాజ్,గ్రామీణా భివృద్ధి,మహిళా,శిశు సంక్షేమ శాఖ మంత్రి శ్రీమతి డాక్టర్ అనసూయ సీతక్క,రాష్ట్ర పరిశ్రమలు,ఐటీ శాఖల మంత్రి, రంగారెడ్డి జిల్లా ఇన్ చార్జి మంత్రి డి.శ్రీధర్ బాబు,పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య,రాజేంద్ర నగర్ శాసన సభ్యులు టి.ప్రకాష్ గౌడ్ లు హాజరు అవుతారని జానయ్య తెలిపారు.ఈ మేళా ని పెద్ద ఎత్తున విజయవంతం చేయవలసిందిగా వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్ పిలుపు ఇచ్చారని జానయ్య పేర్కొన్నారు.ఈ సమీక్ష సమావేశానికి సెర్ప్ అధికారి రజిత,పీజేటీఏయూ పరిశోధన సంచాలకులు డాక్టర్ మరాఠి బలరాం,విశ్వవిద్యాలయ మహిళా ప్రొఫెసర్ లు,కోరమాండల్ ప్రతినిధులు హాజరు అయ్యారు.మెగా మహిళా రైతు మేళా తొలి ఆహ్వానపత్రిక ని మహిళా ఐ ఏ ఎస్ అధికారిణి యాస్మిన్ బాషాకి అందచేశారు.

## వెలుగుమట్ల లో అర్హులైన పేదలకు ఇళ్లు ఇస్తాం

**అభివృద్ధి కి మారుపేరు తుమ్మల**

**ప్రతిపక్షాలు తుమ్మల పై బురద చల్లే ప్రయత్నం చేయడం తగదు**

**ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టినా ప్రతిపక్షాల తీరు మారలేదు**

**విలేకరుల సమావేశంలో మాజీ కార్పొరేటర్ వడ్డవే నరసింహారావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాధా కిషోర్ ,జిల్లా కాంగ్రెస్ నాయకులు సాదు రమేష్ రెడ్డి**



ఖమ్మం, నేటి శుభోదయ ::: వెలుగుమట్లలోని భూదాన్ భూములలో ఇల్లు కోల్పోయిన అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని రాష్ట్ర ఓ బి సి సెల్ ఉపాధ్యక్షులు, మాజీ కార్పొరేటర్ వడ్డెబోయిన నరసింహారావు ,ఖమ్మం అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మానుకొండ రాధా కిషోర్ జిల్లా కాంగ్రెస్ నాయకులు సాదు రమేష్ రెడ్డి పేర్కొన్నారు సోమవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, అభివృద్ధి ప్రధాత అయిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పై ప్రతిపక్షాలు బురదజల్లే ప్రయత్నం చేస్తున్నారని అభివృద్ధి అంటేనే తుమ్మలన్నీ గుర్తు చేశారు. మచ్చలేని నాయకుడుగా తుమ్మల ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచారని ప్రతిపక్షాలు ఆవాకుల చావాకుల పేలితే సహించేది లేదన్నారు. వెలుగుమట్లలోని భూదాన్ భూములలో అక్రమార్కులు దళారులు పేదవారి దగ్గర డబ్బులు తీసుకొని అక్రమంగా ప్లాట్లు కట్టబెట్టారని దళారులు సొమ్ము చేసుకున్నారని అన్నారు. అర్హులైన పేదలకు న్యాయం చేకూర్చాలని ప్రభుత్వం భావిస్తుందన్నారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు 1983 నుంచి రాజకీయాలలో మచ్చలేని నాయకునిగా ఎదిగారని ఈ రాజకీయ పార్టీలో ఉన్న నిరుపేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చారని గుర్తు చేశారు. నాడు కేటీఆర్ , అజయ్ కుమార్ లు మంత్రులుగా ఉండి భూదాన్ భూముల్లో నిరుపేదలకు పట్టాలు ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ప్రభుత్వ ఆస్తులు ప్రజల ఆస్తులు కాపాడడం ప్రభుత్వ ధ్యేయమన్నారు. కేటీఆర్ ఖమ్మం వచ్చి రోడ్ షో చేసి వెళ్లారని విమర్శించారు. రెవెన్యూ అధికారుల ద్వారా సర్వే చేయించి అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ కౌన్సిలర్ బెడద సత్యనారాయణ, దొడ్డా అశోక్,తాళ్లూరి హనుమంతరావు, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్ లు పాల్గొన్నారు.



## హిందూ పండగలలో అత్యంత విశిష్టమైన పండగ హోలీ పండగ

**చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరూ సంతోషంగా నిర్వహించే ఒకే ఒక్క పండగ ఈ పండగ..**

**పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన కామ దహన కార్యక్రమంలో పాల్గొన్న అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ**



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 02 నేటి శుభోదయ: హిందూ పండగలు ఎన్ని ఉన్నప్పటికీ దేని విశిష్టత దానికే ఉంటుందని అందులో ముఖ్యంగా హోలీ పండగ కు ప్రత్యేక స్థానం ఉందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు.నిజామాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం వారి ఆధ్వర్యంలో నిర్వహించిన కామ దహన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కామదేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించి నగర ప్రజలు సుఖ సంతోషాలతో,సంపూర్ణ ఆరోగ్యంగా ఉండాలని ఆయన కోరారు.మంగళవారం రోజున చంద్రగ్రహణం ఉండటం వల్ల కామ దహన కార్యక్రమాన్ని ప్రజలు సోమవారం రోజునే నిర్వహించుకుంటున్నారని కానీ పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు ఒక రోజు ముందుగానే నిర్వహిస్తారని ఆయన తెలిపారు.హోలీ పండగకు ప్రత్యేక స్థానం ఉందని,చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా ప్రతి ఒక్కరు కలిసిమెలిసి ఐక్యంగా ఈ పండగను ఘనంగా జరుపుకుంటారని ఎమ్మెల్యే పేర్కొన్నారు.ముఖ్యంగా చిన్నారులకు హోలీ పండగ అంటే ఎంతో ఇష్టమని ఆయన అన్నారు.రంగులు ఆడేటప్పుడు చిన్నారులు జాగ్రత్త వహించాలని వారి తల్లిదండ్రులు దగ్గరుండి పిల్లలను గమనించాలని కోరారు.ఈ హోలీ పండగను ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఆనందోత్సవాల మధ్య జరుపుకుంటారని ఎమ్మెల్యే తెలిపారు.అదేవిధంగా నిజామాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం వారు ప్రతీ సంవత్సరం కామ దహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తూ ఉంటారని ఇందులో తాను కూడా హాజరవుతానని ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇందూరు ప్రజలకు హోలీ పండగ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజి మున్సిపల్ చైర్ పర్సన్ ముక్కా దేవేందర్ గుప్తా,పాల్దే లక్ష్మీకాంతం,ఆర్య వైశ్య సంఘం పట్టణ అధ్యక్షులు ధన్ పాల్ శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి ఇల్లెందుల ప్రభాకర్,కమిటీ సభ్యులు,మహిళా సంఘం కమిటీ సభ్యులు,వివిధ అనుబంధ సంస్థలు,గల్లీ సంఘాల అధ్యక,కార్యదర్శులు,పట్టణ ఆర్యవైశ్య సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు.



## ప్రయివేట్ పాఠశాలలో అడ్మిషన్ల దందా

**ఇబ్రహీంపట్నం ఎస్ఎఫ్ఐ డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్.**

**అకాడమిక్ ఇయర్ పూర్తి కాకుండానే శ్రీ చైతన్య స్కూల్ పండుగల పేరిట వ్యాపారం.**



ఇబ్రహీంపట్నం (నేటి శుభోదయ)ప్రతినిధి మార్చ్ 2: ఇబ్రహీంపట్నం పట్టణ కేంద్రంలో అకాడమిక్ పూర్తి కాకుండానే ఉపాధ్యాయులకు టార్గెట్స్ కేటాయించి 'ఇంటి-ఇంటి అడ్మిషన్ క్యాంపియన్ ' నిర్వహిస్తున్న ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలనీ ఎస్ఎఫ్ఐ ఇబ్రహీంపట్నం డివిజన్ కార్యదర్శి ఏర్పుల తరంగ్ డిమాండ్ చేశారు. టీచర్స్ని సెల్స్ ఎంప్లాయీస్ గా మార్చిన స్కూల్స్ ఎక్కువ అడ్మిషన్స్ ఎవరు తీసుకువస్తే వారే స్కూల్ హెడ్ మాస్టర్గా నియమిస్తామని హామీలు ఇస్తున్నారని అన్నారు. అడ్మిషన్స్ కోసం ఏమైనా చేయడానికి సిద్ధంగా ఉన్న కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు సినిమా టికెట్స్ మాదిరిగా ముందస్తుగా అడ్మిషన్స్ తీసుకుంటున్నాయని తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరం ప్రారంభం కాకముందే స్పెషల్ ఆఫర్ పేరుతో బ్యానర్లు, కరపత్రాలు హడావిడి చేస్తున్నాయని తెలిపారు. ఇలాంటి ప్రయివేట్ పాఠశాలల యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు పెట్టాలన్నారు. స్కూల్ గుర్తింపు రద్దు చేయాలన్నారు. అలాగే కమిషన్ బ్రోకర్లతో అడ్మిషన్ చేయిస్తున్న వారిపై చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని కోరారు.




## కాకతీయ హైస్కూల్లో లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

**పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి**



మంథని , మార్చి-02 నేటి శుభోదయ: పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని కాకతీయ విద్యాసంస్థ లో సోమవారం ఘనంగా యూకేజీ "గ్రాడ్యుయేషన్ డే కార్యక్రమం" నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా మంథని మండల సి.ఆర్. పి మల్లయ్య హాజరై విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో చిన్నారులు సాంస్కృతిక కార్యక్రమాలతో అందరినీ ఆకట్టుకున్నారు. విద్యార్థులకు పట్టాలు మరియు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ ప్రదీప్ రెడ్డి మాట్లాడుతూ. ....."పిల్లలు భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరాలని, మంచి పౌరులుగా ఎదగాలని" ఆకాంక్షించారు. ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన సీఎం కప్పులో కబడ్డీ లో రాష్ట్రస్థాయికి వెళ్లి ప్రతిభ కనబరిచిన పాఠశాలలో 7 వ తరగతి చదువుతున్న అన్వేష్ ని సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు రవి కిరణ్ రెడ్డి, శ్రావణ్ రెడ్డి, స్రవంతి రెడ్డి, పావని రెడ్డి, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు. కార్యక్రమం ఆనందోత్సాహ వాతావరణంలో ముగిసింది.



## స్మార్ట్ కిడ్జ్ లో ఆనందోత్సవాలతో హోలీ సంబురాలు

**రంగులు పూసుకుంటూ హోలీ వేడుకలలో విద్యార్థుల ఎంజాయ్**



ఖమ్మం, నేటి శుభోదయ ::: స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో సోమవారం ముందస్తు హోలీ సంబరాలు ఆనందోత్సవాలతో జరిగాయి. పాఠశాలలోని వివిధ తరగతుల విద్యార్థులు ఒకరికొకరు సాంప్రదాయ రంగులు పూసుకొని రంగుల పండుగ లో ఎంజాయ్ చేశారు. తరతరాలుగా వస్తున్న హోలీ రంగుల వేడుకలలో చిన్నారులు పాఠశాలలో ఈ సంవత్సరం కూడా సంప్రదాయాన్ని కొనసాగించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ ప్రాచీన కాలం నుంచి మన భారతీయుల సంస్కృతి సాంప్రదాయాలలో రంగుల కేలి హోలీ పర్వదినానికి ప్రత్యేక స్థానం ఉందని తెలియజేశారు. అలనాడు బృందావనంలో శ్రీకృష్ణుడు గోపికలతో కలిసి రంగుల సంబరాలు నిర్వహించిన సాంప్రదాయాన్ని ప్రతి ఏటా సాంప్రదాయంగా జరుపుకుంటున్నారు అని తెలిపారు. ఈ హోలీ సంబరాల లో రసాయనిక రంగులను వాడడం ఆరోగ్యానికి హానికరమని, అందుకే సాంప్రదాయ మరియు సహజ రంగులను హోలీవేడుకలలోఉపయోగించాలని పిలుపునిచ్చారు.





ఈకార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మంథనిలో ఘనంగా శ్రీపాదరావు జయంతి వేడుకలు



మంథని, మార్చి -02 నేటి శుభోదయ: ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ స్పీకర్ స్వర్గీయ దుద్దిళ్ళ శ్రీపాదరావు 89వ జయంతి సందర్భంగా మంథని పట్టణంలోని శ్రీ పద చౌక్, రావుల చెరువు కట్ట వద్ద , మండల, పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... శ్రీపద రావు మంథని ప్రాంత అభివృద్ధికి విశేష కృషి చేశారని వారి జీవితాన్ని ప్రజాసేవకు అంకితం చేశారని కొనియాడారు వారి వారి ఆశయ సాధన దిశగా తాము కట్టుబడి పని చేస్తామని తెలిపారు. స్లిప్ అదర్ ఔట్ జయంతి సందర్భంగా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారు. మండల యూత్ అధ్యక్షులు సాధుల శ్రీకాంత్ ఆధ్వర్యంలో బస్టాండ్ లో ప్రయాణికులకు మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. మంథని డివిజన్ ఎస్సీ సెల్ అధ్యక్షులు మంథని సత్యం ఆధ్వర్యంలో సామాజిక వైద్యశాలలో రోగులకు పండ్లు పంపిణీ చేసారు. శానిటేషన్ సిబ్బందికి చీరలు పంపిణీ చేసి వారి సేవలను అభినందించారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందు ఉండడం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని పేర్కొన్నారు. మంథని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆవరణలో మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదల వెంకన్న ఆధ్వర్యంలో శ్రీపాదరావు చిత్రపటానికి ఉప్పుల మాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఆయిల్ ప్రసాద్ మాజీ మండల్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎరుకల ప్రవీణ్ ఆధ్వర్యంలో 30 మంది నిరుపేద కుటుంబాలకు శేనుబాబు చేతుల మీదుగా నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ శ్రీపాదరావు సర్పంచ్ గా సమితి అధ్యక్షుడిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతిగా శ్రీపాదరావు మంతిని ప్రాంతానికి ఎన్నో సేవలు అందించారని రైతులకు లోన్లు ట్రాన్స్ఫార్మర్లు సాగునీరు అందించి రైతులకు అండగా నిలిచారని ఈ ప్రాంతంలో ఉన్నటువంటి యువత యువకులకు మంచి విద్యా ఉద్యోగం కల్పించాలని ప్రతి మారుమూల గ్రామానికి రోడ్డు సౌకర్యం తాగునీరు అందించడం కోసం ఎంతగానో కృషి చేస్తారని శాసనసభాపతిగా ఎంతో హుందాగా వ్యవహరించి శాసనసభ పదవికి వన్నె తెచ్చారని కొనియాడారు ఈ కార్యక్రమంలో. మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్, వైస్ ఛైర్మెన్ సహేందర్ రెడ్డి, కౌన్సిలర్లు , ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మండల , పట్టణ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.






## రిటైర్డ్ ఎంప్లాయిస్ సమస్యలపై బీజేపీ ధర్నా




(నేటి శుభోదయ): భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఎంప్లాయిస్ సమస్యలపై ధర్నా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని ముఖ్యఅతిథిగా కాటుపల్లి వెంకటరమణారెడ్డి అధ్యక్షతన నిర్వహించిన దానికి పార్లమెంట్ సభ్యులు డీకే అరుణ,రఘునందన్ రావు,ఈటెల రాజేందర్,ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి,ఇతర ఎమ్మెల్యేలు విచ్చేశారు.గత నెలలో అసెంబ్లీలో కాటుపల్లి వెంకటరమణారెడ్డి అసెంబ్లీ సాక్షిగా రిటైర్డ్ ఎంప్లాయిస్ కు వారి నిధులు,పెన్షన్స్ కానీ ఇతరత్రా ప్రభుత్వం నుండి రావాల్సినటువంటి బకాయిలు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు.జిఐఎస్ టిఎస్ జిఎల్ఐ లబకాయలను వెంటనే చెల్లించాలన్నారు.ఈ కుబేర్ లో ఉన్న పెన్షనర్ల బకాయిలను వడ్డీతో సహా సపరేట్గా చెల్లించాలని గ్రూప్ ఇన్సూరెన్స్ డబ్బులను వెంటనే చెల్లించాలని,ఏరియర్స్ పిఆర్సి 2020 బకాయిలను వెంటనే చెల్లించాలని రిటైర్డ్ ఉద్యోగులకు చెల్లించాల్సిన గ్రాడ్యుయేట్ వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ ధర్నా కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు నిర్వహించడం జరిగిందన్నారు.

## సి /219వ సీఆర్పీఎఫ్,50 బెటాలియన్ ఆధ్వర్యంలో
## మావోయిస్టు స్మారక స్థూపాలు కూల్చివేత



హైదరాబాద్ , నేటి శుభోదయ ::: చతిస్గడ్ రాష్ట్రంలో సోమవారం సుక్మా జిల్లా బెజి పోలీస్ స్టేషన్ పరిధిలోని బోద్రాజ్‌పదర్ గ్రామంలోని పటేల్‌పారా వద్ద 50వ బెటాలియన్, 219వ బెటాలియన్ సంయుక్త ఆపరేషన్‌లో ఒక నక్సల్ స్మారక చిహ్నాన్ని కూల్చివేసారు. ఛత్తీస్‌గఢ్ సెక్టార్ ఇన్‌స్పెక్టర్ జనరల్ మాపుసే షాలిన్, కాంతా రేంజ్ డిఐజి (ఆప్స్) రాజేష్ పాండే మార్గదర్శకత్వంలో 50వ బెటాలియన్ కమాండెంట్ ప్రేమ్‌జీత్ కుమార్ ఆధ్వర్యంలోలో ఈ ఆపరేషన్ నిర్వహించారు. సిఆర్పిఎఫ్ ఈ /50వ బెటాలియన్, సి /219వ బెటాలియన్ సంయుక్తంగా ఆపరేషన్ నిర్వహించాయి. ఈ ఆపరేషన్ సమయంలో, బోద్రాజ్‌పాదర్ గ్రామంలోని పటేల్‌పారాలో మావోయిస్టులు నిర్మించిన ఒక స్మారక చిహ్నాన్ని (నక్సల్ స్మారక చిహ్నం) గుర్తించి,దానిని జేసీబీ యంత్రాన్ని ఉపయోగించి కూల్చివేశారు. కూల్చివేత తర్వాత, ఆ స్థలం నుండి అన్ని శిధిలాలు, వ్యర్థ పదార్థాలను పూర్తిగా తొలగించారు.భద్రతా దళాలు ఆ ప్రదేశాన్ని శుభ్రం చేసి, అక్కడ చెట్లను నాటారు, తద్వారా ఆ ప్రాంతంలో సానుకూల వాతావరణం ఏర్పడుతుందని,అభివృద్ధి, శాంతి సందేశాన్ని ఇవ్వబడుతుందన్నారు .ఈ స్మారక చిహ్నాన్ని మావోయిస్టు సంస్థ ప్రచార ప్రయోజనాల కోసం, స్థానిక గ్రామస్తులను ప్రభావితం చేయడానికి ఉపయోగిస్తోంది. భద్రతా దళాల చర్య ఈ ప్రాంతంలో మావోయిస్టు కార్యకలాపాలను సమర్థవంతంగా నియంత్రించడం, సాధారణ ప్రజలలో భద్రత, నమ్మక వాతావరణాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది.ఆపరేషన్ సమయంలో, ఆ ప్రాంతాన్ని క్షుణ్ణంగా శోధించారు. స్మారక చిహ్నాన్ని కూల్చివేస్తున్న సమయంలో గ్రామస్తులు కూడా అక్కడే ఉన్నారన్నారు.ఈ ప్రాంతంలో శాంతి, శాంతిభద్రతలను కాపాడటానికి, మావోయిస్టు నిర్మూలనకు భద్రతా దళాలు కట్టుబడి ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు .



## ఇంటర్ మొదటి సంవత్సర ఐదవ రోజు పరీక్ష ప్రశాంతం
### ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన



మంథని/పెద్దపల్లి, మార్చి-02 నేటి శుభోదయ: జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు ఐదవ రోజు సోమవారం ప్రశాంతంగా జరిగాయని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన ఒక ప్రకటనలో తెలిపారు. ఐదవ రోజు ఇంటర్ మొదటి సంవత్సరం మ్యాథమెటిక్స్ / బాటని/ పొలిటికల్ సైన్స్ భాష పరీక్షలు జరిగాయని, ఈ పరీక్షకు (5780) మంది హాజరు కావాల్సి ఉండగా, (5613)మంది హాజరు కాగా,(167) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, ఐదవ రోజు 97 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# 5 కోట్ల విలువైన 8 టన్నుల బరువు గల 195 ఎర్రచందనం దుంగలు, మూడు వాహనాలు స్వాధీనం

## 18 మంది అంతర రాష్ట్ర ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్ట్




ఖమ్మం, హైదరాబాద్, నేటి శుభోదయ ::: కర్నాటక లోని మారుమూల ప్రాంతంలో కోళ్ల ఫారం చాటున సినీ ఫక్కీ లో స్మగ్లింగ్ చేస్తున్న వారిని పక్కా ప్రణాళిక తో పట్టుకున్న టాస్క్ ఫోర్సుఎల్.సుబ్బరాయుడు, , , తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శేషాచలం రిజర్వు అటవీ ప్రాంతంలో జరుగుతున్న ఎర్ర చందనం అక్రమ రవాణాను అరికట్టే లక్ష్యంతో, ఎర్ర చందన అక్రమ రవాణా నిరోధక దళం హెడ్



ఎస్పీ .సుబ్బారాయుడు మార్గదర్శకత్వంలో, ఎస్పి . శ్రీనివాస్, పర్యవేక్షణ లో, అడిషనల్ ఎస్పీ ఎల్. కులశేఖర్ ఆధ్వర్యం లో ఎప్పటికీ అప్పుడు ప్రత్యేక ఆపరేషన్ లు నిర్వహించడం జరుగుతున్నదని తెలిపారు. అందులో భాగంగా టాస్క్ ఫోర్సు క్రైమ్ నెంబర్: 02/2026 కేసులో పరారీ లో వున్న ముద్దాయి ల ఆచూకీ నిమిత్తం, ఇంటలిజెన్స్ సహకారం తో రాబడిన రహస్య సమాచారం మేరకు, ఆదివారం రాత్రి కర్నాటక రాష్ట్రం, హస్సన్ జిల్లా, అర్సికేరిత తాలుకా, సిద్ధాపూర గ్రామము, పోస్ట్, హరత్నాహళ్లి గ్రామము చేరి, కర్ణాటక పోలీసు వారి సహకరం తో సమీపం లో ఉన్న గోడౌన్ చేరగా అప్పటికే అక్కడ మూడు వాహనాలతో కొంత మంది వ్యక్తులు ఉండగా, వారు పోలీసు వారిని చూసి పారిపోవడానికి ప్రయత్నించారు. అయితే టాస్క్ ఫోర్స్ సిబ్బంది వారిని చాకచక్యంగా వెంబడించి 8 మంది ని అదుపు లోకి తీసుకోగా మరికొంతమంది పారి అధికారులు తెలిపారు.. అదుపులోకి తీసుకున్న వారిని విచారించి, వారు అందజేసిన సమాచారం మేరకు సమీపంలోని కోళ్ళఫారం లాంటి ఓపెన్ రేకుల షేడ్ ను తనిఖీ చేయగా అందులో 195 ఎర్రచందనం దుంగలు ఎర్రచందనం రీపర్లు, స్క్రాబ్ తో పాటు ఎర్రచందనం అక్రమ రవాణా కి ఉపయోగించిన మూడు వాహనాలు స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు . పరారీలో ఉన్న వారిలో కొందరు ప్రధాన స్మగ్లర్లు ఉన్నట్టు తెలిసింది. స్వాధీనం చేసుకున్న ఎర్ర చందనం దుంగలు, వాహానాల విలువ సుమారు 5 కోట్ల రూపాయలు ఉండవచ్చును. ఈ స్మగ్లింగ్ లో ప్రధాన సూత్రధారులను గుర్తించి వారిని అరెస్ట్ చేయడం జరుగుతుందని . అందుకోసం ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయడం జరిగిందని అధికారులు తెలిపారు . ఈ కేసు లో ఎర్ర చందనం దొంగలు, వాహనం ను స్వాధీనం చేసుకోవడంతో పాటు, 8 మంది స్మగ్లర్లను అరెస్ట్ చేసిన టాస్క్ ఫోర్స్ బృందాన్ని అభినందించడం తో పాటు వారికి రివార్డ్ లు ఇవ్వడం జరుగుతుందని . ముస్ముందు కూడా ఎర్ర చందనం అక్రమ రవాణా నివారణ, స్మగ్లింగ్ చేసే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## తాటి చెట్టు పైనుండి పడి గీత కార్మికుడికి గాయాలు

ముత్తారం నేటి శుభోదయ-02: మండలంలోని ఓడేడు గ్రామానికి చెందిన గీత కార్మికుడు ఇల్లందుల రవీందర్ గౌడ్ ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుండి పడి తీవ్ర గాయాల పాలయ్యాడు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రోజువారి కులవృత్తిలో భాగంగా రవీందర్ గౌడ్ తాడిచెట్టు ఎక్కుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు జారి తాడిచెట్టు పై నుండి కింద పడి కాలు రెండు దిక్కుల విరగినట్లు ముఖము,చాతిపై తీవ్ర గాయాల పాలయ్యారు.గమనించిన స్థానికులు గాయపడిన రవీందర్ గౌడ్ ను పెద్దపెల్లిలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరీక్షించిన వైద్యులు మెరుగైన చికిత్స కొరకు కరీంనగర్ తరలించాలని సూచించగా వైద్యుల సలహా మేరకు కుటుంబ సభ్యులు కరీంనగర్ ఆసుపత్రికి తరలించాగా ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు.

## హెల్మెట్ ప్రాణరక్షక కవచం: డీసీపీ రాహుల్ రెడ్డి






నేరేడ్ మెట్:(నేటి శుభోదయ): ట్రాఫిక్ నియమాలపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ట్రాఫిక్ డీసీపీ రాహుల్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం 'అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ (హెల్మెట్ బ్యాంక్)' కార్యక్రమం నిర్వహించారు. నేరేడ్మెట్‌లోని మల్కాజ్గిరి సీపీ కార్యాలయం సమీపంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా డీసీపీ రాహుల్ రెడ్డి మాట్లాడుతూ, "రోడ్డు ప్రమాదాల్లో తల గాయాలే ఎక్కువ ప్రాణనష్టాలకు కారణమవుతున్నాయి. హెల్మెట్ ధరించడం ద్వారా ప్రమాద తీవ్రతను గణనీయంగా తగ్గించవచ్చు. ప్రతి ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్‌ను అలవాటుగా మార్చుకోవాలి. ఇది చట్టపరమైన బాధ్యత మాత్రమే కాకుండా వ్యక్తిగత భద్రతకు అత్యంత అవసరం" అని పేర్కొన్నారు. హెల్మెట్ లేకుండా ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనదారులను ఆపి, ట్రాఫిక్ నిబంధనలు వివరించి, వారికి హెల్మెట్లు అందజేశారు. డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండడం, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ప్రతి పౌరుడి బాధ్యత అని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ట్రాఫిక్ లక్ష్మి, ఎ సి పి చంద్రశేఖర్ రెడ్డి,ట్రాఫిక్ సీఐ నరసింహతో పాటు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు

## మల్కాజిగిరి డిగ్రీ కాలేజీలో
## బిట్స్ పిలాని ప్రొపెసర్ చే విస్తృతోపన్యాసం



నేరేడ్ మెట్, మార్చి 2:(నేటి శుభోదయ): స్థానిక మల్కాజ్గిరి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో భౌతిక శాస్త్ర విభాగ ఆధ్వర్యంలో ఆవర్తన గమనాల అధ్యారోపణం అంశంపై విస్తృత ఉపన్యాసం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన బిట్స్ పిలాని ప్రొఫెసర్ శివచైతన్య గారు విద్యార్థులకు వివర్తనం వ్యతికరణాలపై పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ తో ఉపన్యసించారు. కళాశాల ప్రధానాచార్యులు డాక్టర్ బండి రాజు ముఖ్య అతిథిని శాలువ తో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ అడవి రాజు, భౌతిక శాస్త్ర విభాగ అధ్యాపకులు డా హరిత, ఎకాడమిక్ కోఆర్డినేటర్ శ్రీ గుణాకర్ తదితర అధ్యాకులు మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా కళాశాలలో యూత్ పార్లమెంట్




ఖమ్మం, నేటి శుభోదయ ::: భారతదేశంలో 1975 జూన్ 25న విధించిన ఎమర్జెన్సీకి 50 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రజాస్వామ్య విలువలను గుర్తు చేసుకుంటూ, యువతలో రాజ్యాంగ అవగాహన పెంపొందించే లక్ష్యంతో మాక్ పార్లమెంట్ సెమినార్ ను ఘనంగా నిర్వహించారని ప్రభుత్వ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బానోత్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమాన్ని వికసిత్ భారత్ యువ పార్లమెంట్ ఆధ్వర్యంలో కళాశాల రాజనీతి శాస్త విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారని ప్రిన్సిపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సెమినార్‌లో భాగంగా నిర్వహించిన మాక్ పార్లమెంట్‌లో విద్యార్థులు లోక్‌సభ, రాజ్యసభ సభ్యుల పాత్రలను పోషిస్తూ పార్లమెంట్ సమావేశ విధానం, చట్టాల రూపకల్పన ప్రక్రియ, ప్రజాస్వామ్య వ్యవస్థ ప్రాముఖ్యతను ప్రదర్శించారు. ప్రధాన వక్తలు బానోత్ రెడ్డి మాట్లాడుతూ ఎమర్జెన్సీ కాలం భారత ప్రజాస్వామ్య చరిత్రలో కీలకమైన ఘట్టమని పేర్కొన్నారు. రాజ్యాంగ హక్కులు, భావ వ్యక్తీకరణ స్వేచ్ఛ, మీడియా స్వాతంత్ర్యం వంటి అంశాల పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని తెలిపారు. యువత ప్రజాస్వామ్య వ్యవస్థపై అవగాహన కలిగి సమాజ నిర్మాణంలో చురుకుగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా మహిళ ప్రాంగణం అధికారి వేల్పుల విజేత, జ్యూరీ సభ్యులు గా ప్రొఫెసర్ బండి వెంకటేశ్వర రెడ్డి, డాక్టర్ ధనమూర్తి, డాక్టర్ రవివర్ధన్,డాక్టర్ ఎం వెంకటరమణ, సుధీర్ లు వ్యవహరించారు. ఈ కార్యక్రమం రాజనీతి విభాగం అధికారి డాక్టర్ చరిత్ర పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతుల ప్రధానం చేయడం జరిగింది.






## విద్యా హై స్కూల్ లో ఘనంగా హోలీ వేడుకలు ..






శేరిలింగంపల్లి నేటి శుభోదయ : హోలీ పర్వదినం సందర్భంగా శేరిలింగంపల్లి మండల పరిధిలోని అంజయ్య నగర్ లో గల విద్యా హై స్కూల్ విద్యార్థులు ఒకరికొకరు రంగులు చల్లుకుంటూ ఘనంగా వేడుకలు జరుపు కుంటున్నారు. రకరకాల రంగులతో చిన్నారులు ఎంతో ఉత్సాహంగా గడిపారు. స్కూల్ డైరెక్టర్ త్రిమూర్తులు పొన్నాడ మాట్లాడుతూ మనుషులకు హాని కలిగించ కుండా ఉండేందుకు సహజ సిద్ధమైన రంగులు వాడాలని సూచించారు. చిన్నా పెద్ద అడా మగ తేడా లేకుండా అందరూ కలిసి జరుపుకునే ఏకైక పండుగ హోలీ ఒక్కటేనని పేర్కొన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయ సిబ్బంది కి హోలీ శుభాకాంక్షలు తెలిపారు.

## రాహుల్ గాంధీతో ఫోటో సెషన్ లో పాల్గొన్న
### - బొబ్బిలి రామకృష్ణ కుటుంబం




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చి 02 నేటి శుభోదయ : సంఘటన్ శ్రీజన్ అభియాన్ లో డిసిసి అధ్యక్షుల ట్రైనింగ్ క్యాంపులో భాగంగా చివరి రోజున కాంగ్రెస్ అగ్ర నేత,నాయకులు రాహుల్ గాంధీ వారి ప్రెసెంటేషన్ ఇవ్వడంతో పాటు జిల్లా అధ్యక్షుల కుటుంబ సభ్యలతో ఫోటో సెషన్ నిర్వహించారు.ఈ సందర్భంగా నిజామాబాద్ కార్పొరేషన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ వారి కుటుంబ సభ్యులు ఫోటో సెషన్ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాహుల్ గాంధీ కాంగ్రెస్ అధ్యక్షులతో దాదాపు నాలుగైదు గంటల సమయం వెచ్చించారు.బొబ్బిలి రామకృష్ణ వారి కుటుంబ సభ్యుల వివరాలు బొబ్బిలి రామకృష్ణ,అతని భార్య బొబ్బిలి హర్షిత,కుమారులు బొబ్బిలి రుద్రకార్తికేయ,బొబ్బిలి రుషికారుణ్య లతో పాటు రామకృష్ణ తమ్ముడు బొబ్బిలి రవి,తమ్ముడి భార్య బొబ్బిలి అక్షర లు ఫోటో సెషన్ లో పాల్గొన్నవారిలో ఉన్నారు.

## ట్యాంక్ బండ్ పై వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలి



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చ్ 2 (నేటి శుభోదయ)బీసి రత్నఅవార్డు గ్రహీత,రజక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముప్పు బిక్షపతి అన్నారు హైదరాబాద్: తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంకు బండ్ పై నెలకొల్పాలని బీసిరత్నఅవార్డు గ్రహీత రజక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ముప్పు బిక్షపతి అన్నారు మంగళవారం నాడు ఆయన రజక సంక్షేమ సంఘం సమావేశంలో మాట్లాడుతూ దొరలు పెత్తందార్లపై పోరాడిన చరిత్ర కలిగినటువంటి వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటుచేసి అమే ఆ శయ సాధన కోసం కృషి చేయాలని అన్నారు రజ కు లను ఎస్సీ జాబితాలో చేర్చి వారి అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం సహకరించాలని, రజకులు ఎన్నో ఏండ్లుగా అసమానతలకు గురవుతున్నారని, ఇంకా ఆర్థికంగా సామాజికంగా వెనుక బడి ఉన్నారని, రజక మహిళలపై ఈనాటికి అక్కడక్కడ లైంగిక దాడులకు గురవుతున్నారని, బిసి సామాజిక వర్గంలో ఇంకా అట్టడుగు స్థాయిలో ఉన్న రజకలను రాజకీయంగా ఉద్యోగ పరంగా ఈ ప్రభుత్వాలు ముందుకు తీసుకెళ్లాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు.

## ఇండియా మిషన్ హై స్కూల్లో
## పదో తరగతి విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా బ్యూరో మార్చ్ 2 (నేటి శుభోదయ)భువనగిరి పట్టణంలోని ఇండియా మిషన్ హై స్కూల్ లో 2025 -26 విద్యా సంవత్సరం సంబంధించిన పదవ తరగతి విద్యార్థులకు పాఠశాల కరస్పాండెంట్ రెవరెండ్. ఎస్. జూడా ఆధ్వర్యంలో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు పాఠశాలలో వారు నేర్చుకున్న విషయాలు గురించి పాఠశాలలతో వారికున్న అనుబంధాన్ని గురించి నెమరు వేసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు జార్జ్ జోసెఫ్ విద్యార్థులు ఉద్దేశించి వారి భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, అదేవిధంగా వారి ఉన్నత విద్యలో కూడా అత్యున్నత ఫలితాలు సాధించి వారి భవిష్యత్తుకు పునాది వేసిన తల్లిదండ్రులకు మరియు పాఠశాలకు మంచి పేరు తీసుకు రాగలరని ఆశిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా జరగబోయే పదవ తరగతి బోర్డు పరీక్షల్లో మంచి ఫలితాలను సాధిస్తారని పాఠశాల స్థాపించినప్పటి నుండి ఇప్పటివరకు అత్యుత్తమ విజయాలు సాధించిందని తెలియజేశారు. 9వ తరగతికి చెందిన విద్యార్థిని విద్యార్థులు వారి సీనియర్స్ కు శుభాకాంక్షలు తెలియజేయడంతో పాటు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల బృందం విద్యార్థిని తల్లిదండ్రులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## నారాయణఖేడ్ లో మురికి కాలువ శుభ్రం, ప్రజారోగ్యానికి చర్యలు




నారాయణఖేడ్ మార్చి 2 నేటి శుభోదయ ప్రతినిధి: నారాయణఖేడ్ పట్టణంలోని 2, 3, 8 వార్డులలో సోమవారం మురికి కాలువల నుండి తీసిన చెత్తను మున్సిపాలిటీ వాహనాల ద్వారా డంపింగ్ యార్డ్ లో వేస్తున్నట్లు శానిటేషన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు. నారాయణఖేడ్ మున్సిపల్ చైర్మన్ నగేష్ కుమార్ షేట్కార్, కమిషనర్ జగ్జీవన్ ఆదేశాల మేరకు వార్డుల వారీగా పారిశుద్ధ్య పనులు చేపడుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. మురికి కాలువలను శుభ్రం చేసిన తర్వాత బ్లీచింగ్ పౌడర్ చల్లి దుర్వాసన రాకుండా, ప్రజల ఆరోగ్యానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. దశలవారీగా అన్ని వార్డులలోనూ కాలువలను పరిశుభ్రం చేస్తామని, ప్రజలు చెత్తను చెత్తబుట్టలో వేసి అధికారులకు సహకరించాలని అన్నారు.

## పీఎం రాహత్ స్కీం పై వర్క్ షాప్ నిర్వహణ



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 02 నేటి శుభోదయ: కేంద్ర రోడ్డు రవాణా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో మొదలవుతున్న పీఎం రాహత్ స్కీం మీద సోమవారం నిజామాబాద్ లో గల ఐడిఓసి ఎన్ఐసి కాన్ఫరెన్స్ హాలులో నిజామాబాద్ జిల్లా వ్యాప్తంగా గల ఆరోగ్యశ్రీ మిత్రలకు,ఆపరేటర్లకు వర్క్ షాప్ నిర్వహించడం జరిగినది.ఇట్టి సమావేశంలో డిసిపి బసవ రెడ్డి మాట్లాడుతూ..ఇట్టి స్కీములో ప్రతి ఆక్సిడెంట్ బాధితులకు కేంద్ర ప్రభుత్వం నుండి 1,50,000 వరకు లేదా ఏడు రోజుల వరకు ఉచిత చికిత్స ఉంటుందని ఆరోగ్య మిత్రల సహకారం ఉండాలని వారు ఎటువంటి పొరపాట్లు చేయకుండా ఉండాలని బాధితులకు సహాయ సహకారాలు అందించాలని తెలిపినారు.ఈ వర్క్ షాప్ లో ట్రైనింగ్ ఇచ్చిన ఈదార్ మేనేజర్ వర్షాన్నిహందు మాట్లాడుతూ.. తొందరగానే మన జిల్లాలో ఈ స్కీం మొదలవుతుందని ఇట్టి స్కీములో పోలీసు,హెల్త్ డిపార్ట్మెంట్ సమన్వయంతో పని చేయవలసి ఉంటుందని తెలిపినారు.అదేవిధంగా స్కీము కూడా పోలీసు,ట్రాన్స్పోర్ట్ డిపార్ట్మెంట్,హెల్త్ డిపార్ట్మెంట్ ల సహకారంతోనే ముందుకు వెళుతుందని తెలిపినారు.ఇట్టి వర్క్ షాప్ లో జిల్లా ఇన్ఫర్మేటిక్స్ అధికారి మధు,డీఎంహెచ్వో రాజశ్రీ,జిల్లా ఆరోగ్యశ్రీ మేనేజర్ శశాంక్ రెడ్డి,సుపరిండెంట్ భాస్కర్ ఆరోగ్యశ్రీ మిత్రలు,ఆపరేటర్లు పాల్గొన్నారు.



## ప్రజావాణికి అధికారులందరూ హాజరు కావాలి

### కలెక్టర్ ఇలా త్రిపాఠి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 02 నేటి శుభోదయ : ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం ప్రతి సోమవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ప్రధాన సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖలకు చెందిన జిల్లా అధికారులు తప్పక హాజరు కావాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి స్పష్టం చేశారు.సోమవారం ఐ.డీ.ఓ.సీ కాన్ఫరెన్స్ హాల్ లో అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్,బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో,ఇంచార్జి అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దిలీప్ కుమార్ తో కలిసి కలెక్టర్ ఇలా త్రిపాఠి ప్రజావాణి ఫిర్యాదులు స్వీకరించారు.83 వినతులు అందగా,వాటి పరిష్కారం కోసం సంబంధిత శాఖల అధికారులకు అందించారు.అయితే ప్రజావాణి కార్యక్రమానికి పలు శాఖల అధికారులు గైర్హాజర్ అయ్యారు.దీనిని గమనించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి,ప్రజావాణి వినతుల స్వీకరణ పూర్తయిన అనంతరం అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు.గైర్హాజర్ అయ్యే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రజావాణి కార్యక్రమానికి ఉన్న ప్రాధాన్యతను గుర్తెరిగి జిల్లా అధికారులు తప్పనిసరిగా పాల్గొనాలని అన్నారు.అర్జీలను త్వరితగతిన పరిష్కరించేందుకు అంకితభావంతో కృషి చేయాలని హితవు పలికారు.ప్రజావాణి కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ సాయాగౌడ్,నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్,బోధన్ ఏసీపీ శ్రీనివాస్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



## ఇంచార్జి అదనపు కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన దిలీప్ కుమార్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చి 02 నేటి శుభోదయ : నిజామాబాద్ జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ గా(స్థానిక సంస్థలు) దిలీప్ కుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.జిల్లా అదనపు కలెక్టర్ గా కొనసాగిన ఐ.ఏ.ఎస్ అధికారి అంకిత్ కు పదోన్నతి కల్పిస్తూ ఇటీవలే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా బదిలీ చేసిన విషయం విదితమే.ఆయన స్థానంలో ఇంచార్జి అదనపు కలెక్టర్ గా నగర పాలక సంస్థ కమిషనర్ దిలీప్ కుమార్ ను నియమించారు.ఈ మేరకు ఆయన సోమవారం బాధ్యతలు స్వీకరించిన మీదట,మర్యాద పూర్వకంగా కలెక్టర్ ఇలా త్రిపాఠిని కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.ఇంచార్జి అదనపు కలెక్టర్ గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన దిలీప్ కుమార్ ను పలువురు జిల్లా అధికారులు కలిసి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## మానవ సమాజ నిర్మాణంలో సైన్స్ పాత్ర ముఖ్యం

### షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

### కుంటబడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సైన్స్ ల్యాబ్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 02 : మానవ సమాజ నిర్మాణంలో జన్యుశాస్త్రం పాత్ర ప్రత్యేకమైనదని, ఈ విద్యార్థులు తెలుసుకోవడం ఎంతో అవసరమని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ ఎమ్మెల్యే రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ తెలిపారు. రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మున్సిపాలిటీ పద్మావతి కాలనీ లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు కోసం నూతనంగా ఏర్పాటుచేసిన సైన్స్ ల్యాబ్ ను షాద్ నగర్ మున్సిపల్ చైర్మన్ అగ్గనూర్ బసవేశ్వర్, వైస్ చైర్మన్ అందే మోహన్ ముదిరాజ్ స్థానిక కౌన్సిలర్ పెంటయ్య, ఎంఈఓ మనోహర్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాగ్యమ్మలతో కలసి ప్రారంభించిన ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్. అనంతరం విద్యార్థుల కోసం నూతనంగా ఏర్పాటు చేస్తున్న వాష్ రూం లను పరిశీలించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్. ప్రధానోపాధ్యాయురాలు భాగ్యమ్మ ఆధ్వర్యంలో పాఠశాల విద్య, మౌలిక సదుపాయాల అభివృద్ధి తదితర అంశాలు ఎంతో మెరుగ్గా ఉన్నాయని ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్ అలీ ఖాన్,కౌన్సిలరు దిలీప్, మురళీ మోహన్ (అప్పి)సాధిక్, ముబారక్ అలీ ఖాన్, అనిల్,చందు,ఖదీర్ ప్రదీప్ ముదిరాజ్, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అలుపెరగని సేవల స్ఫూర్తి ప్రధాత డి ఎస్ ఆర్ కె ప్రసాద్..

మియాపూర్ నేటిశుభోదయ : గత 20 సంవత్సరాలుగా శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ డివిజన్ పరిధిలో ప్రజలకు విశిష్ట సేవలను అందిస్తూ, రాజకీయ పార్టీలకు, కుల మతాలకు అతీతంగా అనేక సేవాకార్యక్రమాలు చేపట్టి, ప్రజలతో ప్రతి రోజు మమేకమై ప్రజల అవసరాలు తీర్చడం ఆయనకు అలవాటుగా మార్చుకున్న వ్యక్తి డి ఎస్ ఆర్ కె ప్రసాద్ ప్రసాద్స్ ఫౌండేషన్ స్థాపించి, స్వైన్ ఫ్లూ మందులు దగ్గరనుంచి, కరోనా వాక్సినేషన్స్ వరకు, అర్హులయిన వారికి రేషన్ కార్డ్స్, పెన్షన్స్ ఇప్పించడం కరోనా సమయం లో ఉచిత మందుల పంపిణీ, నిత్యావసరాల



పంపిణీ, పేద ప్రజలకు తోపుడు బండ్లు, కుట్టు మిషన్లు, వెట్ గ్రైండర్స్, దుప్పట్లు, వికలాంగులకు చేయూత, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో, కర్నూలు, విశాఖపట్నం వరద బాధితులకు నిత్యావసరాలు, విరాళాలు, దుప్పట్లు, పంపిణి వంటి ఎన్నో సేవలు అందించడం జరిగింది, యువ ఇంజనీర్ కి యాక్సిడెంట్ జరిగితె నిమ్స్ హాస్పిటల్ లో వారికి చికిత్స కోసం ధన సహాయం చేయడం జరిగింది.



గవర్నమెంట్ స్కూల్స్ లొ పుస్తకాలు, ఎక్సమినేషన్ కిట్స్, ఉచిత వైద్య సేవలు అందించడం జరిగింది, ముఖ్యంగా పలు కాలనీలలో కార్పొరేట్ హాస్పిటల్స్ వారిని తీసుకొచ్చి ఇప్పటికి 15 ఉచిత వైద్య శిబిరాలు నిర్వహించి, పేద వారికి అండగా ఉంటూ, సమాజ సేవ చేస్తున్నారు, ప్రసాద్స్ ఫౌండేషన్ లో డి ఎస్ ఆర్ కె ప్రసాద్ తో పాటు లీలా ప్రసాద్ ఫౌండేషన్ డైరెక్టర్ గా, ప్రోగ్రాం చీఫ్ కో ఆర్డినేటర్ గా ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు. యువతకు క్రికెట్, షటిల్ బ్యాట్మింటన్ పోటీలు నిర్వహించి బహుమతులు అందించడం జరిగింది, ముఖ్యం గా చేతన ఫౌండేషన్ వెనిగళ్ళ రవి కుమార్ సహకారంతో, వారి స్ఫూర్తి తో ప్రసాద్స్ ఫౌండేషన్ స్థాపించడం, పేదల పాలిట ఒక వరం గా భావిస్తున్నట్లు ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ తెలిపారు, అనాథ పిల్లలకు ఫ్రూట్స్, బ్రెడ్స్, నిత్యావసరాలు, గత 20 సంవత్సరాలలో అనేక సార్లు సహాయం చేయడం జరిగింది. అనాథలు ఫుట్ పాత్ మీద పడుకునే వారిని గుర్తించి వారికి ఆహారం అందించడం, వారికి దుప్పట్లు అందించడం జరిగింది. అలాగే సేవే లక్ష్యం సేవే ముఖ్యం అనే నినాదం తో ఎన్నో కార్యక్రమాలు చేశారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా వేల సంఖ్యలో మొక్కలు నాటారు, లయన్స్ క్లబ్ అధ్యక్షుడిగా, జోన్ చైర్మెన్ గా, అనేక బ్లడ్ డొనేషన్ క్యాంపులు, హెల్త్ క్యాంపులు, లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు, కళ్ల అద్దాల పంపిణి, కంటి రెటీనాలు కలెక్ట్ చేయడం జరిగింది, ముఖ్యం గా ప్రసాద్స్ ఫౌండేషన్ సభ్యులు ఏ కార్యక్రమం తలపెట్టినా అందుబాటులో ఉండడం, తలపెట్టిన కార్యక్రమం కోసం అహర్నిశలు కృషి చేయడం చాలా సంతోషంగా ఉంది అని ప్రసాద్స్ ఫౌండేషన్ డైరెక్టర్ లీలా ప్రసాద్ తెలిపారు. అలాగే మా ప్రసాద్స్ ఫౌండేషన్ రీల్స్ కాదు రియల్ గా ఎన్నో కార్యక్రమాలు నిర్వహిస్తూ ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ప్రతి నిత్యం ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకుంటూ, ఏ సమస్య వచ్చినా వెంటనే స్పందించి వారికి అండగా వుండే ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్ కి, మా సభ్యులు భాషా , రవి, వినోద్ చౌదరి,



సురేందర్, రాంబాబు, మూర్తి , శేఖర్ నాయుడు, వెంకట్రావ్, ఎం ఆర్ కె చౌదరి, శ్రీను, శ్రీకాంత్, పెద్దబాబు, సుదులగుంట్ల ప్రసాద్, రాజేష్, తులసి, పవన్, బాలు, చిన్న, బొజ్జ రవికుమార్, సతీష్, సింహాచలం, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి , నరేశ్ నాని, అభిజిత్, రాము, యశ్వంత్, వరుణ్, మహేశ్ బాబు లకు ధన్యవాదాలు తెలుపుతూ రాబోయే రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామని లీలా ప్రసాద్ తెలిపారు.

## వైద్యశాఖ సిబ్బంది పనితీరు మెరుగుపడాలి

### జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి. రామారావు




ఖమ్మం, నేటి శుభోదయ ::: జిల్లాలోని వైద్య ఆరోగ్యశాఖ సిబ్బందికి ప్రతి నెల నిర్వహించే మీటింగ్ లో భాగంగా పని తీరు లో మార్పు ఉండాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ డి రామారావు పేర్కొన్నారు. సోమవారం మధ్యాహ్నం 2 గంటలకు ప్రేరణ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రైవేట్ హాస్పటల్స్ వాళ్లు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారం రిజిస్ట్రేషన్ చేసుకుంటున్న విధంగా ప్రభుత్వ పి.హెచ్.సి.లను, హాస్పటల్స్ ను కూడా తప్పక రిజిస్ట్రేషన్




చేయించాలని, జిల్లాలో ప్రభుత్వ హాస్పటల్లలో ' సి ' సెక్షన్ ( సిజెరియన్ ) లు ఎక్కువగా జరుగుతున్నాయి కాబట్టి, ఎందుకోసం 'సి ' సెక్షన్ (సిజెరియన్ ) ఆపరేషన్లు జరుగుతున్నాయో ప్రతి కేసును క్షుణ్ణంగా ఆడిట్ చేయాలనీ, నార్మల్ డెలివరీస్ ను ప్రోత్సహించాలని, ఈ నెల 4వ తేది నుండి మన జిల్లాలో హెచ్.పి.వి. ( హ్యూమన్ పాపిలోమా వైరస్ )వ్యాక్సిన్ ( 14 సంవత్సరాల వయసు కల్గిన బాలికలలో సర్వైకల్ క్యాన్సర్ నివారణ కొరకు ) ను ప్రారంభం చేయడానికి ఏర్పాట్లు పూర్తి చేశామని, ఇందుకుగాను ప్రభుత్వం , వైద్య ఆరోగ్యశాఖ డైరెక్టర్ ఆదేశాల కోసం ఎదురుచూస్తున్నామని, జిల్లాలో విద్యార్థినీ విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు కాబట్టి, విద్యార్థులు పరీక్షలకు భయపడ్డా, ఒత్తిడికి లోనైనా, నిద్రలేమి, నిరాశ, మానసిక సమస్యలతో బాధపడుతున్నట్లు తలితండ్రులు, ఉపాధ్యాయులు గుర్తించి ప్రభుత్వం, కమీషనర్, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ' టెలీ మానస్ 14416' టోల్ ఫ్రీ నంబర్ కు ఫోన్ చేసి డాక్టర్లు, నిపుణులచే పరిష్కారం ' పొందగలరని, జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ టార్గెట్ లక్ష్యాలను చేరుకోలేకపోతే, మన జిల్లా వల్ల రాష్ట్ర లక్ష్యాల శాతం కూడా తగ్గే అవకాశం వుంది కాబట్టి ప్రతి పి.హెచ్.సి.కి కేటాయించిన లక్ష్యాలను తప్పక పూర్తిచేయాలనీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి తెలిపారు. చివరగా హెల్త్ సూపర్వైజర్ లంక కొండయ్య ప్లాస్టిక్ వస్తువులను నిషేదించాలని, చేతి సంచులను వాడాలానే ఉద్దేశ్యంతో తాను తీసుకు వచ్చిన ' చేతి సంచులను ' జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. డి. రామారావు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఏ.న్.సి. ( గర్భిణీ స్త్రీల నమోదు వెంటనే చేయాలనీ, ఇమ్యూనైజేషన్ డ్యూ లేకుండా చూడాలని, ఆసుపత్రి ప్రసవాలను ప్రోత్సాహించాలని, ఎన్.సి.డి. మందులు ప్రతి నెల లబ్ధిదారులకు సరైన సమయంలో అందజేయాలనీ, సమయపాలన పాటించాలని, ఎండాకాలంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి తెలియజేయాలనీ జిల్లా అదనపు వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. చందు నాయక్ తెలిపారు. సమీక్షా సమావేశంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ అరుణా దేవి, డెమో వి. సుబ్రహ్మణ్యం, ఎస్.ఓ. నవీన్ కుమార్, హెల్త్ ఎడుకేటర్ అన్వర్, ప్రగతి, పి.హెచ్.సి.ల నుండి విచ్చేసిన సి.హెచ్.ఓ.లు, హెచ్.ఈ.ఓ.లు,పి.హెచ్.ఎన్.లు, హెల్త్ సూపర్వైజర్లు పాల్గొన్నారు.

## పేద ప్రజల సమస్యలు పట్టించుకోని కాంగ్రెస్ ప్రభుత్వం..

### బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు..

శేరిలింగంపల్లి నేటి శుభోదయ .. సోమవారం రోజున బి ఆర్ ఎస్ పార్టీ శేర్లింగంపల్లి ఇంచార్జ్ కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచన మేరకు ఉమ్మడి మియాపూర్ డివిజన్ లో ప్రజా సమస్యల పై పరిష్కారం కోసం బి ఆర్ ఎస్ పార్టీ సుభాష్ చంద్రబోస్ నగర్ రోడ్ నెంబర్ వన్ దగ్గర నుండి బి ఆర్ ఎస్ పార్టీ ఉద్యమకారులు, సీనియర్ నాయకులు, పార్టీ కార్యకర్తలు కలిసి ప్రజాసమస్యలపై పాదయాత్ర నిర్వహించారు. రెండవ రోజు పాదయాత్రలో భాగంగా సుభాష్ చంద్రబోస్ నగర్ లో ఉన్న అనేక సమస్యలపై అక్కడ కాలనీవాసులను అడిగి తెలుసుకుని వారి సమస్యలపై ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని హామీ ఇస్తూ బీ ఆర్ ఎస్ పార్టీ నుంచి శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని సుభాష్ చంద్రబోస్ నగర్ ప్రజలు ఓట్లేసి గెలిపించుకున్న ఎమ్మెల్యే ఆర్కెపూడి గాంధీ ప్రజా సమస్యలు గాలికి వదిలేసి స్వలాభం కోసం కాంగ్రెస్ పార్టీలో జాయిన్ అయి భూ కబ్జాదారుల కొమ్ము కాస్తూ నిలబెట్టే పార్టీని వదిలేసి కూలగొట్టే పార్టీలో చేరి కాలనీలా సమస్యలు పట్టించుకోకుండా ఎమ్మెల్యే బినామీలకు అండగా ఉంటూ ప్రశ్నించిన



వారిపై అక్రమ కేసులు పెట్టిస్తూ కబ్జా చేసిన భూములను మరియు బినామీలను కాపాడుకోవడం కోసం గాంధీ ని శేరిలింగంపల్లి ప్రజలు గెలిపించలేదని ప్రజా సమస్యలు తీరుస్తాడని గెలిపించుకుంటే కాలనీవాసుల సమస్యలు పట్టించుకున్న పాపాన పోలేదని పైగా సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీలో కనీసం బాత్రూం తలుపులు కూడా పెట్టుకోనీ యకుండా మిర్టీ వాళ్ళు అరాచకాలు చేస్తుంటే మిర్టీ వాళ్ళతో ఏ ప్రాబ్లం రాకుండా చూసుకోవలసిన ఎమ్మెల్యే వారితోనే కాలనీ వాసులను భయభ్రాంతులకు గురి చేస్తూ ఇందిరమ్మ రాజ్యంలో నిరుపేదలందరికీ ఇండ్లు ఇస్తామని జాగా ఉంటే కట్టుకోవడానికి డబ్బులు ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం 500 పైగా రేకుల ఇండ్లున్న గుడిసెలు మీకు కనబడడం లేదా పైగా వారికి డ్రైనేజీ వాటర్ రాకుండా చేసి చిత్రహింసలు గురిచేస్తున్న ఎమ్మెల్యే కి తగిన గుణపాఠం చెప్పాలని సుభాష్ చంద్రబోస్ నగర్ కాలనీవాసులకు బి ఆర్ ఎస్ పార్టీ పక్షాన డిమాండ్ చేస్తున్నాం ఈకార్యక్రమంలో తౌట్ రెడ్డి సంతోష్ రెడ్డి, బి ఎస్ ఎన్ కిరణ్ యాదవ్, కలిదిండి రోజా, గోపరాజు శ్రీనివాసరావు, శివరాజ్ ముదిరాజ్, కాసాని శ్రీధర్, శ్రీనన్న, జహంగీర్, రవి, కృష్ణా నాయక్, తిరుపతి నాయక్, గోపాల్ నాయక్, నర్సింగ్, వంశీ, సుధాకర్, రాజు వడ్డేరాజ్ చిన్న, శ్రీశైలం, వరలక్ష్మి, రమేష్, హనుమంత్, శ్రీను, చందు వర్మ, తదితరులు పాల్గొనడం జరిగింది.

## ప్రజాస్వామ్య బలోపేతంలో యువతే కీలకం

### ఘనంగా ఖమ్మం జిల్లా స్థాయి 'యువ మాక్ పార్లమెంట్' ఉత్సాహం

### మహిళలు అన్నిరంగంలో రాణించాలి జిల్లా మహిళా ప్రాంగణ సంక్షేమ అధికారి వేల్పుల విజేత పిలుపు




ఖమ్మం, నేటి శుభోదయ ::: దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని, అపారమైన మేధోసంపత్తి కలిగిన యువత చదువు, ఉద్యోగాల తో పాటు రాజకీయాల వైపు, నాయకత్వం వైపు అడుగులు వేయాలని వక్తలు పిలుపునిచ్చారు. ఖమ్మం నగరంలోని ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల వేదికగా జరిగిన జిల్లా స్థాయి యువ పార్లమెంట్ పోటీలు అత్యంత ఉత్సాహభరితంగా సాగాయి.

### పార్లమెంటరీ విధానాలపై అవగాహన




ఈ కార్యక్రమంలో విద్యార్థులు పార్లమెంట్ సభ్యులుగా మారి, సభా మర్యాదలను పాటిస్తూ దేశం ఎదుర్కొంటున్న ప్రస్తుత సమస్యలపై చర్చించారు. ప్రశ్నలు అడగడం, సమాధానాలు చెప్పడం, బిల్లులపై చర్చ వంటి అంశాల్లో తమ ప్రతిభను చాటారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో పార్లమెంట్ పనితీరు, చట్టాల తయారీ ప్రక్రియపై యువతకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమ ప్రధాన ఉద్దేశ్యం. దేశ అభివృద్ధిలో యువత పాత్ర కీలకమైనదాని కార్యక్రమ ముఖ్య అతిథి పాల్గొన్న జిల్లా మహిళా ప్రాంగణ సంక్షేమ అధికారినీ వేల్పుల విజేత అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేవలం ఓటు వారు వేయడమే కాకుండా, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. సమస్యలను ప్రశ్నించే తత్వం, విశ్లేషణాత్మక ఆలోచనలు యువతను ఉత్తమ నాయకులుగా తీర్చిదిద్దుతాయనీ కొనియాడారు ప్రజాస్వామ్య రక్షణ కోసం రాజ్యాంగ విలువలపై అవగాహన పెంచుకోవడం ద్వారానే పటిష్టమైన ప్రజాస్వామ్యాన్ని నిర్మించగలం.




### రాష్ట్ర, జాతీయ స్థాయికి ఎంపిక

ఈ జిల్లా స్థాయి పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 5 గురినీ ప్రథమ స్థానం ఎం అఖిల, ద్వితీయ స్థానం లావణ్య, తృతీయ స్థానం ఎం డి నదియా హాసీన్, 4వ స్థానం పి హనుమంత్, 5వ స్థానం ఎస్ కె హుస్సేన్ బీ విజేతలను రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. మరో 5 గురు ప్రతిభ సర్టిఫికేట్ అందజేశారు. మరో ముఖ్యఅతిథి 36 వ డివిజన్ కార్పొరేటర్ పసుమర్తి రామ్మోహన్ రావు మాట్లాడుతూ రాజకీయాల్లోకి రావడం ద్వారానే నిజాయితీ గల నాయకుడు తయారు అవుతారని అన్నారు. ఖమ్మం రాష్ట్ర స్థాయిలో గెలుపొందిన వారిని జాతీయ స్థాయి యువ మాక్ పార్లమెంట్ కు ఎంపిక చేస్తారనీ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బానోత్ రెడ్డి తెలిపారు.ప్రతినిధులు దేశ రాజధాని ఢిల్లీలో తమ గళాన్ని వినిపించే అవకాశం లభిస్తుంది. వికాసిత్ భారత్ ప్రోగ్రామ్ ఆఫీసర్ భాను చందర్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బానోత్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ ఏ జె రామారావు, ఐ క్యూ ఎ సి కో ఆర్డినేటర్ అసోసియట్ ప్రొఫెసర్ ప్రవీణ్, జ్యూరీ సభ్యులు రాజనీతి శాస్త్ర అధ్యాపకులు బి వెంకటేశ్వర రెడ్డి, ఎస్ ఆర్ అండ్ బిజీ ఎన్ ఆర్ అధ్యాపకులు డాక్టర్ డి ధనమూర్తి, రాజనీతి శాస్త్ర అధ్యాపకులు రవి వర్ధన్, జ్యూరీ సభ్యులు తెలుగు అధ్యాపకులు వెంకటరమణ, మోటివేషనల్ స్పీకర్ తాటిపల్లి సుధీర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ శ్యామల దేవి, రాంకుమార స్వామి, కళాశాల అధ్యాపకులు చేకూరి రమేష్ అసోసియేట్ ప్రొఫెసర్ బొంద్యాల నాయక్ రాజనీతి శాస్త్ర అధ్యాపకులురాలు డాక్టర్ ఎ చరిత్ర అద్దేపల్లి, అధ్యాపకులు పగిడిపల్లి వెంకటేశ్వర్లు, రవిశంకర్ , విద్యార్థినులు, జిల్లా యువజన అధికారులు పాల్గొన్నారు. విజేతలను అభినందిస్తూ, వారు జాతీయ స్థాయిలో కూడా రాణించాలని వారు ఆకాంక్షించారు.



Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620

# అందరూ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలి

## ఆదివాసీ నాయక్ పోడు కుల మండల కమిటీ ఏకగ్రీవ ఎంపిక



నిజామాబాద్ జిల్లా రూరల్ ప్రతినిధి సిరికొండ మండలం (నేటిశుభోదయ) మార్చి 02.: సిరికొండ మండలం గడ్కోల్ గ్రామ శివారులో గల బీమన్న దేవస్థానంలో సోమవారం పలు గ్రామాల ఆదివాసీ నాయక్ పోడు కుల సంఘల సభ్యుల ఆత్మీయ సమ్మేళన సమావేశంలో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్ 7కోవడం జరిగింది. ఈ కార్యక్రమంనికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు గండ్ల రంచందర్ పాల్గోని మండల కార్యవర్గన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసులు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని అందుకే జిల్లాలో అన్ని మండలాల్లో కార్యవర్గ కమిటీలు ఏర్పాటు చేసి అన్ని రంగాల్లో ముందుడేట్లు మరియు చదువులో రాణించి ప్రభుత్వ ఉద్యోగలు సాధించి తమ జాతికి కనుమరుగు కాకుండ కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైన ఉందని ఆయన అన్నారు. అలాగే కొమరం భీం ఆశయాలను కాపాడుకోవాలని ఆయన చేసిన త్యాగన్ని కొనియాడరు. అనంతరం ఆయన నూతన కార్యవర్గన్ని సన్మానించారు. అధ్యక్షులుగా కల్లె శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిలుగా ఎర్రోళ్ల రమేష్, ఉపాధ్యక్షులుగా కల్లే నర్సయ్య, కార్యనిర్వహణ అధ్యక్షులుగా శేర్ నర్సయ్య, కార్యదర్శి కల్లెం చంద్రశేఖర్, కోశాధికారిగా ప్రశాంత్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు ధోనీ మోహన్, సురేష్ రెడ్డి, రమేశ్, జంగాల లింగన్న, దుంపల సాయిలు, కర్నలా ప్రభుదాస్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## హోలీ పండుగ నేపథ్యంలో శాంతి భద్రతలను దృష్టిలో ఉంచుకొని వైన్స్ షాపులు బంద్ : పోలీస్ కమిషనర్ వెల్లడి



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 02 నేటి శుభోదయ : నిజామాబాదు పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిజామాబాద్,ఆర్మూర్,బోధన్ డివిజన్ పరిధిలో గల ప్రజలందరికీ తెలియజేయునది సెక్షన్ 20(1) తెలంగాణ ఎక్సైజ్ యాక్ట్ 1968 ప్రకారంగా కామ దహనము,హోలీ పండుగ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలలో భాగంగా జిల్లాలో గల కళ్ళు దుకాణాలు,కల్లు డిపోలు,ఐ.ఎమ్.ఎల్ (ఎ4) షాప్స్/2-బి బార్స్/క్లబ్బులు/టిడి-1,సిఎస్ -2 మొదలగునవి తేదీ: 03-3-2026 సాయంత్రం 6 గంటల నుండి తేది : 05-3-2026 ఉదయం 6 గంటల వరకు మూసి వేయబడును అని తెలిపారు.

## పంచాయతీ కార్యదర్శి ని సన్మానించిన పాలకవర్గ సభ్యులు



**(నేటి శుభోదయ):** దమ్మపేట పంచాయతీ కార్యదర్శిగా బండి అనంత్ కుమార్ నియమితులు అయిన సందర్భంగా దమ్మపేట పంచాయతీ పాలక వర్గ సభ్యులు సోమవారం పంచాయతీ కార్యాలయంలో అనంత్ కుమార్ కు శుభాకాంక్షలు తెలిపి శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా కార్యదర్శి బండి అనంత్ కుమార్ వార్డు సభ్యులతో పరిచయం చేసుకొని త్వరలో మల్లారం రైతు వేదికలో జరగనున్న వార్డు మెంబర్ల శిక్షణ తరగతుల్లో ప్రతి ఒక్క వార్డు సభ్యులు తప్పనిసరిగా పాల్గొనాలి అని తెలియజేశారు. గ్రామ అభివృద్ధిలో పంచాయతీ పాలకవర్గ సభ్యుల పాత్ర కీలకమని అని అన్నారు. ప్రతి ఒక్కరు పంచాయతీ కార్యాలయంలో జరిగే సమావేశాలకు తప్పకుండా హాజరు అవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పగడాల రమాదేవి , ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, బత్తుల సాయి, దాసరోజు సరిత, పసుమర్తి కుసుమాంబ తదితరులు ఉన్నారు.

## వ్యక్తిత్వ వికాసం పై యస్.బి.ఐ.టి. లో సదస్సు



ఖమ్మం, నేటి శుభోదయ ::: విద్యార్థులు ఈ పోటీ ప్రపంచంలో ఆత్మవిశ్వాసం కలిగి ఉండాలని యస్.బి.ఐ.టి కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. సోమవారం కళాశాల ఆవరణలో నిర్వహించిన వ్యక్తిత్వ వికాస సదస్సులో విద్యార్థులనుద్దేశించి కృష్ణ ప్రసంగిస్తూ ప్రపంచ గతిని మార్చగల సత్తా విద్యార్థుల తరగతి గది నుంచే మొదలవుతుందని అభిప్రాయపడ్డారు. నేటి తరం యువత అతి చిన్న విషయాలకే ఆత్మహత్యలకు ప్రేరేపితులు అవుతున్నారని, వ్యక్తిగత అలవాట్లలలో మార్పులు, క్రమశిక్షణ ద్వారా వీటిని అధిగమించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు గంపా నాగేశ్వరరావు ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. "క్లాస్‌రూమ్ టు బోర్డ్‌రూమ" అనే అంశం పై తమ కళాశాల విద్యార్థులకు జీవిత విలువలను, వ్యక్తిగత క్రమశిక్షణ పై అవగాహన కల్పించినట్లు కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండెంట్ డాక్టర్ జి. ధాత్రి తెలిపారు.



తరగతి గదులలో కేవలం జ్ఞానాన్ని మాత్రమే అందిస్తుందని, ప్రపంచం వాటికి పరీక్ష పెడుతుందని తెలిపారు. విద్యావ్యవస్థ కేవలం పరీక్షలు, గ్రేడులు, డిగ్రీలను అందిచడమే గాక పోటీ ప్రపంచంలో ఎదురయ్యే ప్రతి సవాళ్లను ఎదుర్కొని నిలబడగలిగే ధైర్యాన్నిస్తుందని కళాశాల వైస్ ఛైర్మన్ కె. శ్రీచైతన్య అభిప్రాయపడ్డారు. ముఖ్య అతిధి గంపా నాగేశ్వరరావు మాట్లాడుతూ బోర్డ్‌రూమ్ నిర్ణయాలను తీసుకునే, ప్రణాళికలను సిద్ధంచేసే ఖర్మాగారం అని తెలిపారు. తరగతి గది లో నైనా తప్పులు దొర్లే అవకాశం ఉండోచ్చేమో గాని బోర్డ్‌రూమ్‌లలో తప్పుడు నిర్ణయాలు వ్యవస్థను, ఉద్యోగస్తులను, కుటుంబాలను చిన్నాబిన్నం చేస్తాయని అభిప్రాయ పడ్డారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జి.రాజ్ కుమార్ మాట్లాడుతూ తరగతి గదికి బోర్డ్‌రూమ్‌కు ఉన్న ఏకైక పోలిక టీమ్‌వర్క్ అని తెలిపారు. విద్యార్థులు ఎలాగైతే ప్రాజెక్ట్స్, వర్క్‌షాప్‌లలో కలిసి పనిచేస్తారో అదే విధంగా బోర్డ్ రూమ్‌లలోను సమిష్టి పనితీరు అలవర్చుకోవడం మంచిదని సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిధి గంపా నాగేశ్వరరావును ఘనంగా సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డాక్టర్ ఎ.వి.వి. శివ ప్రసాద్, వివిధ విభాగపు అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ప్రజావాణిలో 34 ఫిర్యాదులను స్వీకరించిన పోలీస్ కమిషనర్




నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 02 నేటి శుభోదయ : సోమవారం నిజామాబాదు జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఫిర్యాదు దారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబందిత అధికారులకు పలు సూచనలు చేయడమైనది. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి అర్జీలను స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ ల యొక్క ఎస్.ఐ,సి.ఐ లకు ఫోన్ ద్వారా మాట్లాడి సమస్య స్థితిని,పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది.ప్రజలు నిర్భయంగా,మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవల్ని వినియోగించుకుంటూ,వారి వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా,పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా,శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య తెలియజేశారు.ప్రజా సమస్యల పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కారిస్తున్నాము అని తెలియజేశారు.

### షాద్ నగర్ జిల్లా అదనపు న్యాయమూర్తి ఎస్ స్వాతి రెడ్డి

### అపోలో హాస్పిటల్స్ ఆధ్వర్యంలో మెగా వైద్య ఆరోగ్య శిబిరం

### శిబిరంలో హాజరైన న్యాయమూర్తులు ఎం .సాహితి, ప్రవీణ్ కుమార్

### షాద్ నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మెగా హెల్త్ క్యాంప్ విజయవంతం




షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 02 : అందరూ ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలనీ ప్రతి ఆరు మాసాలకు ఒకసారి వైద్య పరీక్షలు తప్పకుండా చేయించుకోవాలని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ మండల న్యాయ సేవధికార సంస్థ చైర్మన్, జిల్లా అదనపు న్యాయమూర్తి ఎస్ స్వాతి రెడ్డి సూచించారు. సోమవారం షాద్ నగర్ కోర్టు సముదాయంలో బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నర్వ వేణుగోపాలరావు, గుండుబావి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో అపోలో హాస్పిటల్స్ ఉచిత మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి ఎస్ స్వాతి రెడ్డి వైద్య ఆరోగ్య శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఆమె కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ.. ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎంతో అవసరమని ప్రతి ఆరు మాసాలకు ఒకసారి తప్పకుండా వైద్య పరీక్షలు చేయించుకోవాలని పేర్కొన్నారు. సుదీర్ఘ వ్యాధుల పట్ల జాగ్రత్త వహించాలని రోజువారీగా వ్యాయామం చేయాలని సూచనలు చేశారు. బార్ అసోసియేషన్ తరపున అపోలో హాస్పిటల్స్ వారి ఆధ్వర్యంలో ఉచితంగా న్యాయవాదుల కోసం వైద్య



ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం శుభ పరిణామం ఆమె అభిప్రాయపడ్డారు. ఇంకా ఈ శిబిరంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎం సాహితి, సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ ప్రవీణ్ కుమార్ తదితరులు శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నర్వ వేణుగోపాలరావు, గుండుబావి శ్రీనివాస్ రెడ్డిలు మాట్లాడుతూ అపోలో హాస్పిటల్స్ యాజమాన్యానికి ధన్యవాదాలు తెలిపారు. రాత్రింబవళ్లు కేసుల విషయమై ఆలోచిస్తూ అనేక సుదీర్ఘ వ్యాధులకు నేడు న్యాయవాదులు గురవుతున్నారని కనీసం ఆరోగ్యం పట్ల జాగ్రత్త తీసుకోకుండా విధి నిర్వహణలో ఎల్లప్పుడూ తల మునకలై ఉంటున్నారని అందుకే వారి అవసరాలను దృష్టిలో పెట్టుకుని కోర్టు ప్రాంగణంలో ఈరోజు ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అన్ని రకాల వైద్య పరీక్షలు, మెడిసిన్స్ అందుబాటులో ఉంచడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అపోలో ఆస్పత్రి ఆర్థోపెడిక్ వైద్యులు డాక్టర్ మిట్టల్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ సిమ్రాన్, డాక్టర్ కిరణ్ బేడీ, డా. నిహారిక, కంటి వైద్యులు కృష్ణ , అమీన్ , సాయి కిరణ్, మార్కెటింగ్ విభాగం సైదులు, వంశీకృష్ణ, ల్యాబ్ సిబ్బంది సునీల్, శ్రావణితో పాటుగా నర్సింగ్ సిబ్బంది భార్గవి, నిరోషా, అరుణ, ప్రవల్లిక తదితరులు పాల్గొన్నారు..

## సంఘటన శ్రీజన్ అభియాన్ ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న లోక్సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ

### ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### స్వాగతం పలికిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

### మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం అనన్య



నేటి శుభోదయ వికారాబాద్ 02మార్చి : వికారాబాద్ జిల్లా అనంతగిరి ప్రాంతం రాజకీయంగా ప్రాధాన్యతను సంతరించుకున్న సందర్భంలో, లోక్‌సభ ప్రతిపక్ష నేతగా ఉన్న రాహుల్ గాంధీ సంఘటన సృజన అభియాన్ ముగింపు కార్యక్రమానికి హాజరుకావడం ప్రత్యేకతను సంతరించుకుంది. రెండు రాష్ట్రాలకు చెందిన డీసీసీ అధ్యక్షుల శిక్షణ శిబిరం నేపథ్యంలో ఆయన రాక పార్టీ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. ఎస్ఎపి కాలేజీ ప్రాంగణంలోని హెలిప్యాడ్ వద్ద ఆయనకు ఘన స్వాగతం లభించగా, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహా రాష్ట్ర నాయకత్వం ఆత్మీయంగా ఆహ్వానించింది. ఈ శిక్షణ శిబిరం లక్ష్యం కేవలం



సమావేశం నిర్వహించడం మాత్రమే కాకుండా, పార్టీ నిర్మాణాన్ని గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బలోపేతం చేయడం. కాంగ్రెస్ పార్టీ భవిష్యత్ కార్యాచరణ, ప్రజా సమస్యలపై పోరాట దిశ, సంస్థాగత పునర్వ్యవస్థీకరణ వంటి అంశాలపై సమగ్ర చర్చలు జరిగాయి. జిల్లా కాంగ్రెస్ కమిటీలను మరింత చురుకుగా, ప్రజలకు చేరువగా పనిచేసే విధంగా తీర్చిదిద్దడమే ప్రధాన ఉద్దేశ్యంగా కనిపించింది. రాహుల్ గాంధీ తన ప్రసంగంలో ప్రస్తుత రాజకీయ పరిస్థితులు, ప్రజల సమస్యలు, సామాజిక న్యాయం మరియు ఆర్థిక సమానత్వంపై పార్టీ వైఖరిని వివరించినట్లు సమాచారం. శిక్షణ శిబిరంలో పాల్గొన్న నాయకులకు ఆయన మార్గదర్శనం చేయడం ద్వారా పార్టీ శక్తిని సమీకరించే ప్రయత్నం జరిగింది. ముఖ్యంగా యువ నాయకత్వాన్ని ప్రోత్సహించడం, స్థానిక సమస్యలపై ఉద్యమాత్మకంగా స్పందించడం వంటి అంశాలకు ప్రాధాన్యత ఇచ్చినట్లు తెలుస్తోంది. వికారాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ గడ్డం అనన్య, తెలంగాణ రాష్ట్ర శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ వంటి స్థానిక ప్రజాప్రతినిధులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొని అతిథులను స్వాగతించారు. భారీగా తరలివచ్చిన పార్టీ కార్యకర్తలు నాయకత్వానికి తమ మద్దతును ప్రకటించారు. భద్రతా ఏర్పాట్లు కట్టుదిట్టంగా నిర్వహించబడటంతో పాటు, ప్రాంతమంతా రాజకీయ ఉత్సాహం కనిపించింది. అనంతగిరి ప్రకృతి సోయగాల నడుమ



జరిగిన ఈ శిబిరం కాంగ్రెస్ పార్టీకి కొత్త వ్యూహాత్మక దిశను నిర్దేశించగలదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. వికారాబాద్ జిల్లాలో ఈ స్థాయి జాతీయ నాయకత్వం పాల్గొనడం స్థానిక రాజకీయాల్లో చైతన్యాన్ని పెంచినట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. ఈ సందర్భం ద్వారా పార్టీ కార్యకర్తల్లో నూతన ఉత్సాహం నెలకొనడంతో పాటు, భవిష్యత్ ఎన్నికల దిశగా సంస్థాగతంగా మరింత బలపడే అవకాశాలు ఉన్నట్లు కనిపిస్తోంది.

## కాచాపూర్ పాఠశాల స్ఫూర్తిగా ప్రతి పాఠశాల మెరుగైన మధ్యాహ్నం భోజనం అందించాలి

### కాచాపూర్ పాఠశాల సిబ్బందిని అభినందించిన

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష



మంథని/పెద్దపల్లి, మార్చి- 02 నేటి శుభోదయ: కాచాపూర్ పాఠశాల స్ఫూర్తిగా ప్రతి పాఠశాల విద్యార్థులకు మెరుగ్గా మధ్యాహ్నం భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో మధ్యాహ్న భోజనం అందించడంలో మంచి పని తీరు కనపరిచి రాష్ట్రస్థాయి పురస్కారం పొందిన కాచాపూర్ పాఠశాల సిబ్బందిని అభినందించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ.. మధ్యాహ్న భోజనం లో భాగంగా ఉత్తమ నిర్వహణ లో రాష్ట్ర వ్యాప్తంగా పాఠశాల విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన పరిశీలనలో మధ్యాహ్న భోజనం ఉత్తమంగా నిర్వహిస్తున్న మూడు పాఠశాలలకు రాష్ట్ర స్థాయిలో పురస్కారాలు లభించగా , అందులో మన పెద్దపల్లి జిల్లా జూలపల్లి మండలంలోని ప్రాథమికోన్నత పాఠశాల కాచాపూర్ ఉందని, ఇది మన జిల్లాకు ఎంతో గర్వకారణం అని అన్నారు. జిల్లాలోని అన్ని పాఠశాలలు అత్యుత్తమంగా ఎండిఎం నిర్వహణ జరగాలని కోరుతూ పాఠశాల సిబ్బందిని అభినందించారు. అనంతరం అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్. పీఎం షేక్, జూలపల్లి మండల విద్యాధికారి సరస్వతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్ ఉపాధ్యాయులు రాజేందర్ రెడ్డి లను జిల్లా కలెక్టర్ సన్మానించారు.

## కొత్తూర్ మున్సిపాలిటీలో అధికగా ఇంటి పన్నుల వసూల్ వసూల్

### మున్సిపాలిటీ ప్రజలు ఇంటి పన్నుల భారాన్ని భరించలేక పోతున్నారు

### షాద్ నగర్ కంటే చాలా ఎక్కువగా ఉన్నాయి

### కొత్తూరు మున్సిపాలిటీలో ఇంటి పన్నులు తగ్గించాలి

### ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేసిన

### యువ నాయకుడు రవీందర్ యాదవ్,కొత్తూర్ పట్టణ ప్రజలు



షాద్నగర్ నియోజకవర్గం నేటి శుభోదయ ప్రతినిధి ఫిబ్రవరి 02 : షాద్నగర్ నియోజకవర్గం పరిధిలోని కొత్తూరు మున్సిపాలిటీలో ఇంటి పనులు తగ్గించాలని సోమవారం యువ నాయకుడు రవీందర్ యాదవ్, కొత్తూరు పట్టణ ప్రజలతో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్,మున్సిపల్ చైర్ పర్సన్ లావణ్య దేవేందర్ యాదవ్ కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మున్సిపాలిటీలో ఇంటి పనులు తగ్గించి ఎన్ఆర్ఈజీఎస్ కూలి పనులు మున్సిపాలిటీలకు వర్తింపజేయాలని ఆయన అన్నారు. అంతకుముందు పేద ప్రజలకు మున్సిపాలిటీ ఇంటి పన్నుల భారంగా మారాయని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు జండగూడెం సుదర్శన్ గౌడ్, వైస్ చైర్మన్ డోలి రవీందర్, కౌన్సిలర్ వీరమెని హేమ దేవేందర్ ముదిరాజ్,మాజీ సర్పంచ్ జగన్, చిల్కామర్రి నరసింహ,వినతి పత్రం అందజేసిన వారిలో రవి నాయక్,జగన్ గౌడ్,మేకల రాజు యాదవ్,బండి శ్రావణ్, రాములు, చింత సాయి తేజశ్వర్,తుప్పర బాలరాజ్, అరవింద్ మిర్జా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గీతాంజలిలో కల్చరల్ డే




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల శ్రీనివాసనగర్ లోని గీతాంజలి విద్యానికేతన్ పాఠశాలలో తరంగ్ పేరుతో కల్చరల్ డే ను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని పాఠశాల కరస్పాండెంట్ టి.వి. అప్పారావు, డైరెక్టర్లు టి. పద్మ, టి. అరుణ్ లు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ టి.వీ.అప్పారావు మాట్లాడుతూ విద్యార్థులు ఉత్తమ క్రమశిక్షణ, ఉత్తమ విలువలతో జీవించాలని, విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాన్ని సాధించి తల్లిదండ్రుల ఆకాంక్షలు నెరవేర్చాలని కోరారు. ఈ తరంగ్ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ విద్యార్థులు చక్కటి నృత్యాలతో అలరించారు. ప్రైమరీ, హైస్కూల్ విద్యార్థులు క్లాసికల్ డాన్సులతో, జానపద నృత్యాలతో, వెస్ట్రన్ డాన్సులతో అలరించారు. ఈ నృత్యాలతో పాఠశాల ప్రాంగణం విద్యార్థుల ఆనందోత్సహాలతో హోరెత్తింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## నిమ్జ్ లో మౌలిక వసతుల కల్పన కు కసరత్తు

### ఇప్పటి కే సేకరించిన భూముల్లో రోడ్లు, ఇతరత్ర వసతులు కల్పించేలా ప్రణాళికలు

### నిమ్జ్ ,రెవెన్యూ,సర్వే, టీజిఐఐసి అధికారులతో సంగారెడ్డి కలెక్టర్ ప్రావీణ్య సమీక్ష సమావేశం

### సమీక్ష లో పాల్గొన్న జగ్గారెడ్డి, అడిషనల్ కలెక్టర్ మాధురి, డిఆర్వో పాండు



సంగారెడ్డి ఫిబ్రవరి 2 నేటి శుభోదయ ప్రతినిధి : నిమ్జ్ లో మౌలిక వసతులు కల్పించే ఎస్ఆర్అర్ కన్స్ట్రక్షన్ కంపెనీకి ఇప్పటివరకు సేకరించిన భూములను అప్పగించాలని కలెక్టర్ సూచించారు. లే అవుట్ అభివృద్ధి చేసేందుకు వీలుగా పది రోజుల్లో సర్వే పూర్తి చేయాలన్నారు. లే అవుట్ ప్రకారం రోడ్లు, ఇతరత్ర మౌలిక వసతులు కల్పించేందుకు సేకరించిన భూముల్లో హద్దురాళ్ళను ఏర్పాటు చేయాలని అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. గతంలోనే భూములు తీసుకుని రైతులకు నష్ట పరిహారం చెల్లించామని కానీ మొన్నటివరకు ఆ భూముల్లో పనులు చేపట్టకపోవడంతో పంటలు సాగు చేసుకునేందుకు అవకాశం ఇచ్చామని కలెక్టర్ వివరించారు. ప్రస్తుతం అభివృద్ధి పనులు చేపట్టనుండటం తో ఇకపై పంటలు వేయకుండా చూడాలని, ఐదివరకే పంటలు వేసి ఉంటే కోతలు పూర్తయ్యే వరకు వేచి చూడాలన్నారు. సర్వే ఎలాంటి ఆటంకాలు లేకుండా శాంతియుత వాతావరణం లో నిర్వహించేలా అధికారులు ఏర్పాట్లు చేయాలని సూచించారు. సర్వే సందర్భంగా వేసిన హద్దు రాళ్ళను రైతులేవరూ తొలగించవద్దని, అలా చేస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామని కలెక్టర్ హెచ్చరించారు. ఈ సమావేశం లో అడిషనల్ కలెక్టర్ లు మాధురి, పాండు లతో పాటు టీజిఐఐసి జోనల్ మేనేజర్ విఠల్, జహీరాబాద్ ఆర్డీవో దేవుజా, నిమ్జ్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ నాగలక్ష్మి , తాహిల్దార్ లు పాల్గొన్నారు.

## పోలీస్ శాఖ ఆధ్వర్యంలో దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలు



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి చిలుక విజయకుమార్ మార్చ్ 02 నేటి శుభోదయ : సోమవారం నిజామాబాద్ పోలీస్ కమిషనర్ పి.సాయి చైతన్య ఆదేశాల మేరకు జిల్లా పోలీసు కార్యాలయంలో అదనపు డి.సి.పి జి.బస్వారెడ్డి ఆధ్వర్యంలో స్వర్గీయ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా అదనపు డి.సి.పి మాట్లాడుతూ..దుద్దిళ్ల శ్రీపాదరావు సౌమ్య మనస్తత్వం గల నాయకుడిగా ప్రజల మధ్యనే ఉంటూ వారి కష్టనష్టాల్లో భాగస్వామ్యులై ప్రజానాయకునిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు.స్పీకర్గా పనిచేసిన సమయంలో ఆయన నిజాయితీ,నిరాడంబరత ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని తెలిపారు.రాష్ట్ర అభివృద్ధిలో ఆయన చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఆఫీస్ సూపరింటెండెంట్ లు శంకర్,బషీర్,శ్రీనివాస్,జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది,పి.సి.ఆర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ వీరయ్య,రిజర్వ్ ఇన్స్పెక్టర్ సతీష్,సి.ఎస్.బి సిబ్బంది,ఐటీ కోర్ సిబ్బంది,సెంట్రల్ కంప్లైంట్ సెల్ సిబ్బంది,సిసిఆర్బి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## టిబిజేపి జిల్లా అధ్యక్షులు సామ్రాట్ గుప్తాను పరామర్శించిన

### ఖమ్మం జిల్లా బీజేపీ కోశాధికారి కొణతం లక్ష్మీనారాయణ



ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం జిల్లా బీజేపీ కోశాధికారి కొణతం లక్ష్మీనారాయణ టిబీజేపి జిల్లా అధ్యక్షుడు వందనపు సామ్రాట్ గుప్తాను ఆయన స్వగృహంలో పరామర్శించారు. ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో కాలికి శస్త్రచికిత్స చేయించుకున్న నేపథ్యంలో ఆయన ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. ప్రమాదం ఎలా జరిగిందో వివరాలు తెలుసుకున్న కొణతం లక్ష్మీ నారాయణ, సామ్రాట్ గుప్తాకు ధైర్యం చెప్పి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ప్రజాసేవలో ఎప్పుడూ చురుకుగా ఉండే జర్నలిస్ట్ నాయకుడుగా మరింత ఉత్సాహంతో తిరిగి కార్యకలాపాల్లో పాల్గొనాలని సూచించారు. అలాగే సామ్రాట్ గుప్తా కుమారుడు కూడా ప్రమాదానికి గురైన విషయం తెలిసి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి భరోసా కల్పించారు. పార్టీ తరఫున ఎల్లప్పుడూ అండగా ఉంటామని పేర్కొంటూ, వైద్యుల సూచనల ప్రకారం విశ్రాంతి తీసుకుని పూర్తిస్థాయిలో కోలుకోవాలని కొణతం లక్ష్మీనారాయణ ఆకాంక్షించారు.

## గోదావరి పుష్కర ఏర్పాట్లు ముమ్మరం

### జిల్లా కలెక్టర్ కోయశ్రీ హర్ష



మంథని/పెద్దపల్లి, మార్చి- 02 నేటి శుభోదయ: గోదావరి పుష్కరాలకు సంబంధించి జిల్లాలో చేయాల్సిన ఏర్పాట్ల పై ప్రతిపాదనలు ప్రణాళికాబద్ధంగా సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లో 2027 గోదావరి నది పుష్కరాల ఏర్పాట్ల పై రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా తో కలిసి సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ... 2027 జూన్ 26 నుంచి 2027 జూలై 7 వరకు గోదావరి నదికి 12 సంవత్సరాలకు ఒకసారి వచ్చే మహా పుష్కరాలు జరుగుతాయని, దీనికి సంబంధించి మన జిల్లాలో భక్తులు పుణ్యస్నానాలు చేసేందుకు అవసరమైన ఘాట్ నిర్మాణం, రోడ్డు విస్తరణ, లైటింగ్, పార్కింగ్,ఇతర ఏర్పాట్లు, ఆలయాల అభివృద్ధి కు ప్రతిపాదనలు తయారు చేసి వీలైనంత త్వరగా సమర్పించాలని



కలెక్టర్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో గోలివాడ, మంథని, గోదావరిఖని, సుందిళ్ల వంటి ప్రాంతాలలో గోదావరి నది ప్రవాహం ఉంటుందని అక్కడ చెయ్యాల్సిన ఏర్పాట్లు పై ప్రతిపాదనలు తయారు చేసి ప్రభుత్వానికి సమర్పించాలని, ప్రభుత్వం నుంచి ఆమోదం వచ్చిన వెంటనే పనులు ప్రారంభించేలా ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో డీసీపీ రాం రెడ్డి, ఈఈ ఆర్ అండ్ బి భావ్ సింగ్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## త్రివేణి లో ఫన్ ఫెస్ట్ కార్యక్రమం






ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల త్రివేణి పాఠశాల యాజమాన్యం వారు ప్రైమరీ విద్యార్థిని విద్యార్థులకు స్థానిక హరిత గార్డెన్స్ నందు ఫన్ ఫెస్ట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గౌరవఅతిథిగా విచ్చేసిన డాక్టర్ జంగాల గోపికృష్ణ మాట్లాడుతూ విద్యార్థులు చదువుల్లోనే కాకుండా ఇలాంటి ఆటపాటల్లో కూడా ముందుండి వారిలో పోటీ తత్వాన్ని పెంపొందించుకోవాలని, అంతేకాకుండా పిల్లలందరూ కూడా ఆరోగ్యం పై ప్రత్యేక శ్రద్ధ కనపరచాలని అన్ని రంగాల్లో ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధి డాక్టర్ నాగు బండి కిరణ్ కుమార్ మాట్లాడుతూ పిల్లలకు చదువే కాకుండా, ఆటపాటలు ఫిజికల్ యాక్టివిటీస్ కూడా చాలా ముఖ్యమని అప్పుడే పిల్లలంతా కూడా మానసికంగా భౌతికంగా చాలా ఆరోగ్యవంతులుగా ఉంటారని, పిల్లలంత కూడా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని అలాగే భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా వెలుగొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్లాస్ టాపర్స్ కి, క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన పిల్లలకి, అత్యుత్తమ హాజరు కలిగిన విద్యార్థులకు మేమెంటోస్, అలాగే హౌస్ ట్రోఫీలను ఇచ్చి అభినందించారు, తదనంతరం జరిగిన కార్యక్రమంలో పిల్లలు ప్రదర్శించిన నృత్య గీతాలు ఆహుతులను అలరించాయి. ఈ కార్యక్రమంలోపాఠశాల డైరెక్టర్ వై వెంకటేశ్వరరావు, సి ఓ అడ్మిన్ అప్పారావు, ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్, వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ట్రోఫీలు గెలుచుకున్న విద్యార్థిని విద్యార్థులను అభినందించారు. పిల్లల తల్లిదండ్రులు వారి పిల్లల ప్రదర్శనలను తిలకించి హర్షం వ్యక్తం చేశారు.





# క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్ల కోసం పార్లమెంటులో గళ మెత్తుతా

### కరుణగిరి ముగింపు వేడుకల్లో ఎంపీ రామసహాయం రఘురామరెడ్డి

### కార్డినల్ బిషప్ డాక్టర్ పూల అంతోని ని సన్మానించిన ఎంపీ రఘురామిరెడ్డి

### హాజరైన ఉమ్మడి జిల్లా బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్, మత గురువులు, ఎదులాపురం ప్రజా ప్రతినిధులు




ఖమ్మం, నేటి శుభోదయ ::: దళిత క్రైస్తవులకు ఎస్సీ రిజర్వేషన్ వర్తింప చేయడానికి పార్లమెంటులో గళమెత్తుతానని ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి క్రైస్తవులకు భరోసా ఇచ్చారు. కార్డినల్ బిషప్ డాక్టర్ పూల అంతోని ముఖ్యఅతిథిగా పాల్గొని ఉమ్మడి జిల్లా బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ అధ్యక్షతన జరిగిన కరుణగిరి పుణ్యక్షేత్ర మహోత్సవాల ముగింపు




వేడుకలకు ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామ సహాయం రఘురామిరెడ్డి ప్రధాన అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్లు అమలులో ఉన్న తారతమ్యాలను తొలగించడానికి పార్లమెంటులో తన వాణిని వినిపించి దళిత క్రైస్తవులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు. క్రైస్తవం ప్రజలందరి సుఖ సంతోషాలను కోరుకుంటుందని, అందుకే తాను క్రైస్తవ మతాన్ని అభిమానిస్తానని తెలియజేశారు. కరుణగిరి పుణ్యక్షేత్రం క్రైస్తవులకు గొప్ప ఆధ్యాత్మిక కేంద్రంగా ప్రఖ్యాతి చెందిందని , తెలుగు రాష్ట్రాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో ఈ పుణ్యక్షేత్రానికి రావడం గొప్ప విషయం అని తెలిపారు. వాటికన్ సిటీ జగద్గురువు పోప్ చే నియమించిన కార్డినల్ బిషప్ డాక్టర్ పూల అంతోని మన తెలుగు వారు కావడం తెలుగు వారందరికీ గొప్ప గౌరవం అని వివరించారు. ఏసుప్రభు, మరియమాత చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరూ ఆచరిస్తే మహోన్నత సమాజం ఏర్పడుతుందన్నారు. ఆర్ సీఎం మత పెద్దలకు , భక్తులకు, క్రైస్తవులకు ఎలాంటి కష్టం వచ్చినా తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. అనంతరం కార్డినల్ బిషప్ డాక్టర్ పూల అంతోని ని ఉమ్మడి జిల్లా బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ లను ఎంపీ రఘురాం రెడ్డి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపాలిటీ చైర్పర్సన్ పోకబత్తిని అనిత , వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్ , ఎదులాపురం మార్కెట్ కమిటీ చైర్మన్ , ఏదులాపురం వివిధ వార్డుల కౌన్సిలర్లు , మేత్రాసనం ప్రోక్రేటర్ ఫాదర్ సూరేపల్లి ఐజక్,వి జి ఫాదర్ శౌరి, కరుణగిరి డైరెక్టర్ జ్యానేష్, పాలేరు విచారణ గురువు కొమ్ము అంతోని, తెలంగాణ ఆంధ్రప్రదేశ్ కు చెందిన పలు ప్రాంతాల మత గురువులు , ఫాదర్స్, బ్రదర్స్, సిస్టర్స్ , విశ్వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఇరాన్ లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ హత్యపై హైదరాబాదులో నిరసనలా

### ఇరాన్ అధ్యక్షుడు అయతొల్లా అలీ ఖమేనీ హత్యపై హైదరాబాదులో నిరసనల బీజేపీ నేతల ఆగ్రహం

### విదేశీ నాయకుల హత్యలపై భారత దేశంలో నిరసనలు ఎందుకు

### భారతదేశంలో ఇతర దేశాల నాయకుల కోసం నిరసనలు చేయవద్దంటున్న బిజెపి నేతలు




సికింద్రాబాద్ మార్చ్ 02 (నేటి శుభోదయ) భారత దేశంలో ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ హత్యపై హైదరాబాదులో నిరసనలు ఎందుకు చేయడం అంటూ బిజెపి నేతలు బగ్గుమంటున్నారు. వివరాల్లోకి వెళితే ఇరాన్ సుప్రీం లీడర్ అయతొల్లా అలీ ఖమేనీ యుద్ధంలో మరణించిన సంగతి అందరికీ తెలిసిందే అయితే హైదరాబాద్ మహానగరంలో ఓల్డ్ సిటీ, మౌలాలిలో నిరసనలు వ్యక్తం చేస్తుంటే పోలీసులు ఎందుకు ఆపడం లేదంటూ బిజెపి నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. భారతదేశంలో హైదరాబాద్ మహానగరం లాంటి ప్రాంతాలలో మతపరమైన ర్యాలీలు నిరసనలు చేయాలంటే అనుమతులు తప్పనిసరి అని పోలీస్ శాఖ చెబుతుంది. మన స్థానిక సమస్యలపై నిరసనలు చేస్తే అరెస్టులు చేసి కేసులు పెట్టి పోలీసులు మౌలాలిలో ఇరాన్ దేశ సుప్రీమ్ లీడర్ హత్యపై నిరసనలు వ్యక్తం చేస్తున్న మౌలాలి వాసులపై ఎందుకు చర్యలు తీసుకోవడం



లేదంటూ బిజెపి నేతలు పెద్ద ఎత్తున విమర్శలు గుప్పిస్తున్నారు. మన దేశ నాయకుడు కానప్పుడు ఇలా నిరసనలు వ్యక్తం చేస్తుంటే ఎందుకు పోలీసులు సహకరిస్తున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలంటూ పలువురు బిజెపి నేతలు అంటున్నారు. ఇలా నిరసనలు వ్యక్తం చేయడానికి పోలీసులు మౌనం వహిస్తే భవిష్యత్తులో మరింత ప్రమాదం పొంచి ఉంటుందని దేశభద్రతకే ప్రమాదం సంభవించే సూచనలు కనిపిస్తున్నాయి అంటున్నారు. మన దేశంలో ఉంటూ ఇతర దేశ నాయకుల పై నిరసనలు వ్యక్తం చేయడం సమంజసం కాదని మన దేశంలో మతపరమైన సమస్యలు వాటిల్లకుండా చూసే బాధ్యత పోలీసులదే అని బిజెపి నేతలు మండిపడుతున్నారు. పోలీసులు కొంతమందికి అంగీకారం తెలిపి స్థానిక సమస్యలపై దేశ సమస్యలపై నిరసనలు చేస్తే ఆగమేఘాల మీద ప్రత్యక్షమై కేసులు నమోదు చేయడం లాఠీచార్జీలు చేయడం చేస్తారు. మన సమస్యలపై నిరసనలు చేస్తే చట్టాలు గుర్తుకు వస్తాయి కానీ ఇతర దేశాల నాయకుల కోసం బహిరంగంగా ట్రాఫిక్ కు ఇబ్బంది కలిగిస్తూ నలుగురిని ఇబ్బంది పెడుతూ నిరసనలు చేస్తే మాత్రం ఎవరికీ కనిపించకపోవడం విడ్డూరంగా మారిందని బిజెపి నాయకులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.

## మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి భూమి పూజ చేసిన

### మహిళా సంఘాల సాధికారత, స్వయం ఉపాధి



నారాయణఖేడ్ మార్చి 2 నేటి శుభోదయ ప్రతినిధి: ఖేడ్ నియోజకవర్గంలోని మానూర్ మండలంలో దుదగోండ గ్రామ పంచాయతీ గట్ లింగంపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన గ్రామ మహిళా సమాఖ్య భవన నిర్మాణం సోమవారం ప్రారంభించబడింది. రాష్ట్ర వ్యాప్తంగా మహిళా సంఘాల సాధికారత, స్వయం ఉపాధి అభివృద్ధి,సామాజిక-ఆర్థిక పురోగతిని దృష్టిలో ఉంచుకొని ఈ భవనాన్ని రూ.10 లక్షలతో నిర్మించనున్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్టోళ్ళ సంజీవరెడ్డి భూమి పూజ చేసి, కొబ్బరికాయ కొట్టి ప్రారంభం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గ్రామ మహిళల అభివృద్ధికి ఇది మరో ముఖ్యమైన అడుగు.త్వరలో భవనం పూర్తి చేసి,అందరికీ అందుబాటులోకి తీసుకువస్తాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ శాఖ అధికారులు, భోజిరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, బ్రహ్మానంద్ రెడ్డి, శేరి రాజు మాజీ సర్పంచ్లు,శ్రీకాంత్ రెడ్డి, దుధగోండ గ్రామ సర్పంచ్ చోద్ర లీలా, ఉప సర్పంచ్ ప్రతిభ అనిల్ పాటిల్, గ్రామ పెద్దలు దౌలత్ రావు పాటిల్, ధనరాజ్ పాటిల్,వార్డు సభ్యులు, మండల సమాఖ్య బోరంచ క్లస్టర్ సిసి హమ్మండ్ల,గ్రామ సమాఖ్య విఓఏ కవిత,గ్రామ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు మరియు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే మహా రెడ్డి భూపాల్ రెడ్డి



నారాయణఖేడ్ మార్చి 2 నేటి శుభోదయ ప్రతినిధి: ఖేడ్ నియోజకవర్గం మనూర్ మండలం తోర్నల్ గ్రామంలో సోమవారం రంజాన్ ఉపవాసాల సందర్భంగా నిర్వహించిన ఇఫ్తార్ విందు కార్యక్రమానికి హాజరై ముస్లిం సోదరి సోదరీమణులకు శుభాకాంక్షలు తెలియజేసి వారి యొక్క ఉపవాసాన్ని ముగింపు చేసిన ఖేడ్ మాజీ శాసనసభ్యులు మహారెడ్డి భూపాల్ రెడ్డి వారితోపాటు మండల పార్టీ అధ్యక్షులు: విఠల్ రావు పటేల్, పండరి,మాజీ సర్పంచ్లు శివలింగప్ప, సంగారెడ్డి,దత్తు పటేల్,మోసిన్,సమీ, దత్త్రాత్రే రెడ్డి, కాశీనాథ్ సౌకర్,దయానంద్, మినజ్, సంజీవ్ కుమార్, అషు టైలర్, గులాబ్ ఖాన్,రాహుల్ పాటిల్, జనార్ధన్ రెడ్డి, సిరిపాల్ రెడ్డి, మునీర్ మియా, గుండ్రెడ్డి, ఆసిఫ్మియా, నూరుద్దీన్,ముస్లిం సోదరులు తదితరులు ఉన్నారు.

## ఖమ్మం పార్లమెంట్ సభ్యులు ఎంపీ రామ సహాయం రఘురామ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన ఊటుకూరి కళ్యాణి



ఖమ్మం, నేటి శుభోదయ ::: పెద్దగోపతి గ్రామపంచాయతీ సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. గ్రామంలో ప్రస్తుతం ఉన్న 11 కె.వి కరెంట్ లైన్ను గ్రామం మధ్య నుంచి కాకుండా ఊరి బయటకు మార్చాలని ఆమె కోరారు. ఈ మార్పు వల్ల ప్రజలకు భద్రత కలుగుతుందని, ప్రమాదాలు నివారించవచ్చని తెలిపారు. అదేవిధంగా పెద్దగోపతి గ్రామపంచాయతీ పరిధిలోని అనంతారం, బట్లకుంట, పెద్దగోపతి గ్రామాల్లో డ్రైనేజీ సౌకర్యాలు కల్పించాలని ఎంపీని వినతిపత్రం ద్వారా అభ్యర్థించారు. గ్రామాభివృద్ధి దిశగా అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంపీ రామ సహాయం రఘురామ రెడ్డి సమస్యలను సానుకూలంగా పరిశీలించి సంబంధిత అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు కొనిజర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊటుకూరు రంజిత్ డి ప్రకాష్, చొప్పదంటి మహేష్, రాంబాబు, అజయ్, రఘు, నవీన్, నరేష్, చందు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## డైమండ్ లారీ డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

### మన తోటి డ్రైవర్ మరణించడం చాలా బాధాకరం లారీ డ్రైవర్స్ యూనియన్ సభ్యులు



గజ్వేల్ నియోజకవర్గం 02 ఫిబ్రవరి 2026 : నేటి శుభోదయ: మన లారీ డ్రైవర్స్ యూనియన్ సభ్యుడు అయిన మహిపాల్ రెడ్డి చనిపోవడం చాలా బాధాకరమైన విషయం అని డైమండ్ లారీ డ్రైవర్స్ యూనియన్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. డైమండ్ లారీ డ్రైవర్స్ యూనియన్ అసోసియేషన్ ప్రజ్ఞాపూర్ ఆధ్వర్యంలో ఇటీవల మరణించిన సిద్దిపేట జిల్లా ములుగు గ్రామానికి చెందిన మహిపాల్ రెడ్డి కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం రూ.69,500(అరవై తొమ్మిది వేల ఐదు వందలు)అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైపాల్ రెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశామని, మైపాల్ రెడ్డి మరణం వారి కుటుంబానికి లోటు అని తెలిపారు. మనలో ఒకడు మన తోటి డ్రైవర్, మన లారీ డ్రైవర్స్ యూనియన్ అసోసియేషన్ సభ్యుడు మరణించడం చాలా బాధాకరం విషయమని, మహిపాల్ రెడ్డి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో డైమండ్ లారీ డ్రైవర్స్ యూనియన్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు నరేష్, కోశాధికారి శ్రీనివాస్, గౌస్, శ్రీను, రవి, మధు, వెంకటేష్ గౌడ్, రమేష్, రవి, యాదగిరి, అన్వర్, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీతో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు

### నూతి సత్యనారాయణ గౌడ్ కుటుంబం



హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ::: శిక్షణ తరగతుల చివరిరోజున తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్, టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏ ఐ సి సి కార్యదర్శి సచిన్ రావు, సి డబ్ల్యూ సి మెంబర్ వంశీ చంద్ రెడ్డి, పరిగి శాసనసభ సభ్యులు రామ్ మోహనరెడ్డి చేతుల మీదుగా సర్టిఫికెట్, చర్ఖా ను అందుకొన్న జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో 21-02-2026 నుండి 02-03-2026 వరకు జరిగిన శిక్షణ తరగతుల గురించి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ కమిటీల అధ్యక్షులు పార్టీని ఎలా నడపాలి ప్రభుత్వ పథకాలను అట్టడుగున ఉన్న ప్రజానీకానికి చేరవేయవలసిన బాధ్యత జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులదేనని, అదే విధంగా అధ్యక్షులు బాధ్యతతో పని చేయాలని రానున్న పార్లమెంట్ ఎన్నికలలో రాహుల్ గాంధీని ప్రధానమంత్రిగా చూడాల నే బలమైన సంకల్పంతో పనిచేయాలనికోరారని తెలిపారు . ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు మరియు ప్రముఖ నాయకులు పాల్గొని మాట్లాడుతూ దేశంలోని సామాజిక, ఆర్థిక రుగ్మతలకు పరిష్కారం కోసం రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాల్సిన అవసరం ఉందని, రెండు రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ప్రజల్లో నిరంతరం పనిచేస్తూ అత్యధిక పార్లమెంట్ స్థానాలు గెలుచుకునేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కుల వివక్ష నిర్మూలన, సామాజిక న్యాయం సాధనలో కాంగ్రెస్ పార్టీ చారిత్రాత్మక పాత్ర పోషించిందని పేర్కొన్న ఆయన, అంటరానితనం నిర్మూలన నుంచి భూ సంస్కరణలు, ఎస్సీ-ఎస్టీ హక్కుల పరిరక్షణ వరకు అనేక విప్లవాత్మక నిర్ణయాలు కాంగ్రెస్ ప్రభుత్వాల ద్వారానే సాధ్యమయ్యాయని తెలిపారు. దేశానికి స్వాతంత్ర్యం సాధించడంతో పాటు సామాజిక న్యాయం కోసం పోరాడిన కాంగ్రెస్ పార్టీని బలహీనపర్చేందుకు బీజేపీ కుట్రలు చేస్తోందని ,రాజ్యాంగ విలువలను కాపాడటం ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యత అని అన్నారని అని తెలియజేశారు. అదే విధంగా ఈ శిక్షణా తరగతులు సరికొత్త అనుభవ పాఠాలు నేర్చుకొన్నామని, జీవితంలో మరువలేనివి అని అన్నారు.




## కాలగమనంలో తీపిగుర్తుగా నిలిచేది ఫొటో

### చిన్ననాటి ఫొటోలు ఎంతో ఆనందాన్ని ఇస్తాయి



ఖమ్మం, ఇల్లందు, నేటి శుభోదయ ::: కాలాన్ని బంధించే శక్తి ఫొటోకే వుంది. కాలం ఒక జీవనది వంటిది. నదీ ప్రవాహంలా కాలం వేగంగా గడిచిపోతూనే ఉంటుంది. కాలచక్రాన్ని ఆపటం ఎవరికీ సాధ్యం కాదు. ఎన్ని సంవత్సరాలు గడిచినా మనిషి జీవితంలో ఫొటో ఒకటి తీపి గుర్తుగా నిలిచిపోతుంది. దాదాపు 50 సం. క్రితం ఫొటో దిగాలనే ఆసక్తి చాలా మందికి ఉండేది కాదు. ఆ రోజుల్లో తప్పనిసరి పరిస్థితుల్లో మాత్రమే ఫొటో దిగేవారు. చిన్నపుడు ఎప్పుడు ఫొటో దిగకపోయినా పదవ తరగతి పరీక్షల కోసం పాస్ పోర్ట్ సైజ్ ఫొటో తప్పనిసరిగా అవసరమయ్యేది. ఫొటోగ్రఫీ రంగంలో సాంకేతిక పరిజ్ఞానం ఇప్పటిలాగా అభివృద్ధి చెందని ఆ రోజుల్లో కేవలం బ్లాక్ అండ్ వైట్ ఫొటోలు మాత్రమే ఉండేవి. అప్పట్లో ఫొటో స్టూడియో నిర్వాహకులు ఫొటో దిగినపుడు ఫొటోతో పాటు నెగెటివ్ కూడా ఇచ్చేవారని, ఎపుడైనా అదే ఫొటో కావాలంటే నెగెటివ్ తీసుకొనిరమ్మనేవారని సీనియర్ జర్నలిస్ట్ ఎస్ వి. సూర్యనారాయణ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లోని, పశ్చిమ గోదావరి జిల్లా ఆకివీడు పిఎల్ఎస్ పరిషత్ హైస్కూల్ లో 1973 – 74 బ్యాచ్ కు చెందిన తాను పదవ తరగతి పరీక్షల కోసం ఒక ఫొటో స్టూడియో లో ఈ ఫొటో దిగానని సూర్యనారాయణ తెలిపారు. 52 సం. క్రితం తీసిన తన చిన్ననాటి ఫొటో ను ఆయన ఈ పత్రికా ప్రతినిధికి అందజేశారు. తన విద్యార్థి దశను గుర్తుకుతెచ్చే ఈ ఫొటోను చూస్తే తనకెంతో ఆనందం కలుగుతుందని పేర్కొంటూ 1974 లో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో తాను ప్రథమశ్రేణి లో పాస్ అవటమే కాకుండా స్కూల్ ఫస్ట్ ర్యాంక్ ను సాధించానని తెలిపారు.

## స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో ఘనంగా 'హోలీ' వేడుకలు




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం నగరంలో గల శ్రీనగర్ కాలనీలో గల స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్‌లో హోలీ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్‌లో చిన్నారులు హోలీ వేడుకలలో పాల్గొని తమ స్నేహితులు, ఉపాధ్యాయులకు రంగులను చల్లుతూ ఒకరికి ఒకరు హోలి శుభాకాంక్షలు తెలుపుకుంటూ తమ స్వచ్ఛమైన మనస్సుతో ఆనందతన్మయత్వం చెందుతూ చిన్నారులు చిరునవ్వులను చిందిస్తూ రంగేళిని ఎంతో ఉత్సాహంగా కేరింతలతో జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమములో స్కూల్ డైరెక్టర్ కొండా శ్రీధర్ రావు పాల్గొని మాట్లాడుతూ హోలీ పండుగను కాముని దహనం అని కూడా అంటారని హోలి పండుగ దేశంలో అత్యంత వేడుకగా జరుపుకునే పండుగలలో ఇది ఒకటి అంటూ ఈ పండుగ సత్యయుగం నాటి నుంచి జరుపుకుంటున్నారంటూ హిందు పురాణాల ప్రకారం హోలీ అనగా అగ్నితో పునీతమైనదంటూ మనలోని చెడుకోరికలను ధహింపచేసుకొని సమాజహితాన్ని కోరుతూ మతసామరస్యాన్ని పెంపొందింపజేసుకోవాలంటూ దేశాభివృద్ధిలో విద్యార్థులు కీలకమంటూ విలువలు, ఉన్నత ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తూ ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధే ధ్యేయంగా స్టెమ్‌స్పార్క్ రెజొనెన్స్ స్కూల్ శ్రీనగర్ పనిచేస్తుందంటూ అందరికి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా డైరెక్టర్ కొండా కృష్ణవేణి పాల్గొని, హోలీ పండుగ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేస్తూ విద్యార్థులకు పండుగల యొక్క ప్రాముఖ్యతలను, మన సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేస్తూ విద్యార్థులందరూ ప్రకృతి హితమైన రంగులను మాత్రమే ఉపయోగించాలంటూ రసాయనికి రంగులను వాడి కాలుష్యాన్ని కలుగజేస్తూ ప్రమాదాలకు గురికావొద్దంటూ జాగ్రత్తలను తెలియజేస్తూ అందరికి హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఉపాధ్యేయేతర సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో ప్రజల వినతులు స్వీకరించిన

### - మేయర్ పునుకొల్లు నీరజ




ఖమ్మం, నేటి శుభోదయ ::: ఖమ్మం కార్పొరేషన్ కార్యాలయం నందు సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో నగర పాలక సంస్థ మేయర్ పునుకొల్లు నీరజ పాల్గొని స్వయంగా దరఖాస్తులు స్వీకరించారు. వివిధ సమస్యలపై నగరంలోని పలువురు పౌరులు తమ వినతిపత్రాలను మేయర్ కి అందజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అందిన ప్రతి వినతిని సంబంధిత అధికారులకు పంపించి, త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఉప కమిషనర్ శ్రీనివాస్, టౌన్ ప్లానింగ్, రెవిన్యూ ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచంలో శాంతి సౌరభాలు వెల్లి విరియాలి

**శాంతి కోసం ప్రజలందరూ కృషి చేయాలి**
**తోటి ప్రజల కష్టసుఖాల్లో తోడ్పాటు అందించాలి**
**అఖిలభారత పీఠాధిపతుల సమాఖ్య అధ్యక్షులు ,కార్డినల్ బిషప్ డాక్టర్ పూల అంతోని**
**కరుణగిరి పుణ్యక్షేత్రం భక్తులందరికీ దివ్య క్షేత్రం, ఉమ్మడి జిల్లా బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్**
**కరుణగిరి వేడుకలకు భారీగా తరలివచ్చిన భక్తులు**
**కోలాటం, డప్పు నృత్యాలతో కార్డినల్ బిషప్ , బిషప్ లకు ఘన స్వాగతం**



ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రపంచంలో అన్ని దేశాలలో శాంతి సౌరభాలు వెల్లి విరియాలని, యుద్ధాలు అనర్థదాయకం అని ఆల్ ఇండియా బిషప్ ల సంఘం జాతీయ అధ్యక్షులు కార్డినల్ బిషప్ డాక్టర్ పూల అంతోని తెలియజేశారు. ఉమ్మడి జిల్లా బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ పర్యవేక్షణలో సోమవారం జరిగిన కరుణగిరి పుణ్యక్షేత్ర మహోత్సవాల ముగింపు వేడుకలకు కార్డినల్ బిషప్ డాక్టర్ పూల అంతోని ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. తొలుత కార్డినల్ బిషప్ డాక్టర్ పూల అంతోని, ఉమ్మడి జిల్లా బిషప్ డాక్టర్ సగిలి ప్రకాష్ లకు భక్తులు కోలాటం, డప్పు నృత్యాలతో ,పూల వర్షంతో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వేదికపై కార్డినల్ బిషప్ డాక్టర్ పూల అంతోని మాట్లాడుతూ ఇప్పుడు ప్రపంచానికి యుద్ధాలు వద్దని శాంతి కావాలని ప్రతి ఒక్కరూ శాంతి మార్గంలో ఏసుప్రభు బోధించిన శాంతి మార్గంలో ప్రయాణించాలని కోరారు. మనకోసం ప్రాణాలు అర్పించిన ఏసుప్రభు సహనం, సంతోషము, సఖ్యత అలవర్చుకొని ప్రజలు విభేదాలు మరిచి జీవించాలని తెలియజేశారు . అంతకుముందుగా కార్డినల్ బిషప్ డాక్టర్ పూల అంతోని విద్యార్థుల కోసం వసతి గృహం శంకుస్థాపన చేసారు. అనంతరము నాయుడుపేట నుండి కరుణగిరి వరకు వాహన ర్యాలీ కోలాటం ,డప్పు లు తో ఊరేగింపుగా వారిని పవిత్ర కరుణగిరి పుణ్యక్షేత్రానికి భక్తులు స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఏదులాపురం మున్సిపల్ చైర్పర్సన్ పోకబత్తిని అనిత , వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, మార్కెట్ కమిటీ చైర్మన్, వార్డు కౌన్సిలర్లు,వికారి జనరల్ ఫాదర్ శౌరి , ఫైనాన్స్ అడ్మినిస్ట్రేటర్ ఫాదర్ సురేపల్లి ఐజక్, కరుణగిరి డైరెక్టర్ ఫాదర్ జాన్నేష్ , అసిస్టెంట్ ఫాదర్ ఆంటోనీ రాజ్,ఫాదర్ జయరాజ్, పాలేరు విచారణ గురువు కొమ్ము అంతోని, మిట్టపల్లి విచారణ గురువు ఫాదర్ మ్యాథ్యూ వరప్రసాద రాజు, ఖమ్మం జిల్లా , భద్రాద్రి కొత్తగూడెం జిల్లా , తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ ప్రాంతాలకు చెందిన మత గురువులు, ,సిస్టర్లు ,సుపీరియర్లు ,బ్రదర్లు ,సంఘస్తులు పాల్గొన్నారు. అనంతరము కోలాటం పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. కరుణగిరి పుణ్యక్షేత్ర మహోత్సవాల ముగింపు ఉత్సవంలో భక్తులు వేలాదిగా తరలి వచ్చారు. పోలీసులు ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించారు.




# "భూదాన్ భూముల్లో రికార్డుల మాయాజాలం

**కలెక్టర్, ఇది 'భూభారతి' పోర్టలా లేక 'భూభక్షక' పోర్టలా?**
**భూదానం పేదల కోసం, భూకబ్జా దారుల కోసం కాదు**
**అధికారులారా, మీ కళ్లు తెరిచే వరకు ఈ పోరాటం ఆగదు**
**బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల వెంకటరమణ**




ఖమ్మం, నేటి శుభోదయ ::: "భూదాన్ భూముల్లో రికార్డుల మాయాజాలం స్పష్టం అవుతోందని, కలెక్టర్ జీ , ఇది 'భూభారతి' పోర్టలా లేక 'భూభక్షక' పోర్టలా? పేదల కోసమే ఆవిర్భవించిన భూదాన యజ్ఞ బోర్డ్ తాజాగా ఖమ్మం వెలుగుమట్లలో భూకబ్జా దారులకు వరంగా మారిందని, అధికారులారా ఇకనైనా, మీ కళ్లు తెరిచే వరకు ఈ పోరాటం ఆగదు", అని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల వెంకటరమణ హెచ్చరించారు. సోమవారం ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం, తెలంగాణ భవన్ లో వెలుగుమట్ల భూదాన్ భూముల నిమిత్తం ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉప్పల వెంకటరమణ మాట్లాడుతూ "వెలుగుమట్ల రెవెన్యూ పరిధిలో సాగుతున్న భూదాన్ భూముల అక్రమ దందాపై జిల్లా యంత్రాంగం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం సిగ్గుచేటు. పేదవాడి సొంతింటి కల కోసం వినోభాభావే, ప్రారంభించిన భూదాన్ ఉద్యమ స్ఫూర్తిని, నేడు ఖమ్మం జిల్లాలో కొందరు అధికారులు, రాజకీయ నాయకులు కలిసి సమాధి చేస్తున్నారు. రికార్డుల సాక్షిగా పచ్చి అబద్ధాలు - ఎవరిని మోసం చేస్తున్నారు? 1963లలో దానంగా వచ్చిన భూమి రికార్డులను పరిశీలిస్తే అధికారుల అసలు రంగు బయటపడుతుంది. నాడు (1963): సర్వే నంబర్ 147, 148, 149 లలో 31 ఎకరాల 20 గుంటల భూమిని కుర్రానంద, తులస్య, దేశ్య, షేక్ మజీద్ సాబ్, గలాలు సాబు, అక్బర్ సాబ్, దోమ అచ్చయ్య, రెంటు పల్లి సుబ్బయ్య, పల్నాటి చంద్రయ్య, రెడ్డబోయిన వెంకటేశ్వర్లు వంటి నిరుపేదలకు కేటాయించారు. నేడు: 'భూభారతి డిజిటల్ పోర్టల్‌లో అసలైన లబ్ధిదారుల పేర్లు మాయమైపోయాయి. 148 సర్వే నంబర్‌లో ప్రైవేట్ వ్యక్తుల పేర్లు ఎలా వచ్చాయి? వ్యవసాయ భూమి 'నాన్-అగ్రికల్చర్'గా ఎలా మారింది? ఆర్ డి ఓ ప్రొసీడింగ్స్ లేకుండా, భూదాన్ భూములను కమర్షియల్ లేఅవుట్లుగా మార్చడానికి మీకు అధికారం ఎవరిచ్చారు? 149 సర్వే నంబర్‌లో 14 ఎకరాల భూమిలో 'రియల్ బెనిఫిషరీస్' కనపడకుండా పోవడం వెనుక ఉన్న చీకటి ఒప్పందాలెవరివి? కలెక్టర్ , మీరు చట్టానికి లోబడి పనిచేస్తున్నారా లేక రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గుతున్నారా? మీ ముందు మూడు సూటి ప్రశ్నలు ఉంచుతున్నాను. వెలుగుమట్ల రెవెన్యూ పరిధిలోని ప్రతి సర్వే నంబర్‌లో భూదాన్ భూమి విస్తీర్ణం ఎంతో బహిరంగంగా చెప్పగలరా? 1963లో దానంగా వచ్చిన భూమికి, నేటి రికార్డులకు పొంతన ఎందుకు లేదు? ఆర్డీవో ప్రొసీడింగ్స్ లేకుండా భూ బదలాయింపులు చేసిన అధికారులను సస్పెండ్ చేసే దమ్ము మీకుందా? "వంద గజాల్లో ఇల్లు కట్టుకున్న పేదలను రోడ్డున పడేయడమేనా మీ ప్రతాపం? 31 ఎకరాలు స్వాధీనం చేసుకున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారు.. ఆ భూమిని తిరిగి పేదలకే ఇస్తారా లేక ధనవంతులకు దారాదత్తం చేస్తారా?" మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గత ప్రభుత్వంపై నెపం నెట్టి తప్పుకోవాలని చూస్తున్నారు. 2023లో బిఆర్ ఎస్ ప్రభుత్వం అడ్డుకున్నది ప్రైవేట్ వ్యక్తుల భూముల్లోకి అధికారుల అక్రమ చొరబాటును మాత్రమే. ఇక తుమ్మల నాగేశ్వరరావు మీ 'షాడో మంత్రుల' పెత్తనాన్ని సహించేది లేదు. అధికారులు చట్టానికి లోబడి పని చేయాలి తప్ప, రాజకీయ నేతల కళ్లెదుట మోకరిల్లకూడదు. వెలుగుమట్ల భూదాన్ భూములపై తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలి. నిబంధనలు ఉల్లంఘించిన అధికారులను వెంటనే సస్పెండ్ చేసి ఇంటికి పంపాలని డిమాండ్ చేస్తూ, పేదల ఇళ్లను ముట్టుకుంటే ఖమ్మం గడ్డపై పెను విప్లవం తప్పదని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో ఖమ్మం రూరల్ మండల్ పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, భాషబోయిన వీరన్న, ఉద్యమకారులు పగడాల నరేందర్, లింగబోయిన సతీష్, నాయకులు బలుసు మురళి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు

## విశ్వ హిందూపరిషత్ మంథని ప్రకండ ఆధ్వర్యం లో కామదహనం




మంథని, మార్చ్-02 నేటి శుభోదయ: మంథని పట్టణం లోని శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయం ప్రాంగణం లో సోమవారం విశ్వ హిందూపరిషత్ మంథని ప్రకండ ఆధ్వర్యం లో కామదహనం పూజ కార్యక్రమం చేయడం జరిగింది. విశ్వ హిందూపరిషత్ మంథని ప్రకండ బాధ్యులు రావుల సతీష్ మాట్లాడుతూ మంత్రపురి లో ఎల్లప్పుడూ ఏదో ఒక దైవ కార్యక్రమం జరుగుతుందని 365రోజులు ఆధ్యాత్మిక కార్యక్రమములు అన్నప్రసాద వితరణ జరుగుతుందని ఈ మంథని చాలా దైవత్వం తో అష్టాదశ దేవతలు కొలువై ఉన్న క్షేత్రమని ప్రపంచం లోని భక్తులు అందరూ ఈ మంత్రపురి క్షేత్రం గురించి తెలుసుకొని వచ్చి మరి దర్శనం చేసుకుంటారు అని చెప్పారు.ఈ కార్యక్రమం లో విశ్వ హిందూపరిషత్ జిల్లా ఉపాధ్యక్షులు కొత్త శ్రీనివాస్ గుప్తా, మంథని ప్రకండ బాధ్యులు రావుల సతీష్ ,కార్యదర్శ్ కొమురవెల్లి హరీష్ గుప్తా,ధర్మాజగరణ ప్రముక కనుకుంట్ల స్వామి,మాతృ శక్తి రావికంటి రేణుక ,ప్రచారప్రముక తూర్పాటి రాము,సత్సంగ ప్రముక మెడగిని రాజమౌళి గౌడ్,సహా కార్యదర్శిగుండా శ్రీనివాస్,వడ్ల కొండ శ్రావణ్,ఎల్లంకి హరి,నరేందర్ రెడ్డి,శేఖర్,సాయి,కొమురవెల్లి తిరుపతి,కొమురవెల్లి సత్యనారాయణ,కొమురవెల్లి కిరణ్ , హిందూ బంధువులు అందరూ పాల్గొన్నారు.



## మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో భోజన సదుపాయం



ఖమ్మం, నేటి శుభోదయ ::: వెలుగుమట్ల బుదాన్ భూముల్లో నివాసం కోల్పోయిన వారికి అండగా బీఆర్ఎస్ పార్టీ ఉంటుందని కేటీఆర్ ఇచ్చిన హామీ మేరకు మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఆదేశాలతో ప్రతిరోజూ వారికి భోజన సదుపాయం ఏర్పాటు చేస్తున్నారు. దానిలో భాగంగా పువ్వాడ పౌండేషన్, బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భోజనం ఏర్పాటు చేయడం జరుగుతుంది. కార్యక్రమంలో మాజీ జడ్పీ చైర్మన్ లింగాల కమలరాజు,నగర అధ్యక్షుడు పగడాల నాగరాజు,మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వ్యక్తిగత సహాయకులు రవికిరణ్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు, దండా జ్యోతి రెడ్డి, యూత్ అధ్యక్షుడు దేవభక్తిని కిషోర్,మాటేటి కిరణ్ ప్రచార కార్యదర్శి షకీనా నాయకులు దయాకర్,వీరేందర్,వెంకట్,తిరుమల్,బిక్షం తదితరులు పాల్గొన్నారు.



# క్రీడాకారుల విజయం మొత్తం సమాజానికి గౌరవం

**ముఖ్యఅతిథిగా మల్లాపూర్ సర్పంచ్ చిట్టేడి నరసింహారెడ్డి**
**స్పాన్సర్ బి ఆర్ ఎస్ పార్టీ యువ నాయకుడు పెళ్లిమడుగు రాజుగౌడ్**



షాద్ నగర్ నియోజకవర్గ నేటి శుభోదయ ప్రతినిధి మార్చి 02: మన ప్రాంతానికి చెందిన క్రీడాకారులు రాష్ట్ర జాతీయ స్థాయిలో అద్భుత ప్రతిభ కనబరిచి విజయం సాధించడం పట్ల స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు వారి కృషి పట్టుదల నిరంతర సాధన ఫలితంగా సాధించిన ఈ విజయాలు మొత్తం సమాజానికి గౌరవం తెచ్చిపెట్టాయని ప్రజాప్రతినిధులు పేర్కొన్నారు. క్రీస్తు శేషులు నైదు జ్ఞాపకార్థంతో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు ఈ పోటీల్లో ఫైనల్ గెలుపొందిన యువ క్రీడాకారులు విశేష ప్రతిభ కనబరిచి పతకాలు సాధించారు కఠినమైన పోటీలోనూ ధైర్యంగా పోరాడి విజేతలుగా నిలవడం అభినందనీయమని పలువురు అభిప్రాయపడ్డారు గ్రామం,మండలం, జిల్లా స్థాయిలో ఈ విజయాలు గర్వకారణంగా మారాయి ఈ సందర్భంగా నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో మాట్లాడిన ముఖ్య అతిథులు క్రీడల ద్వారా యువత శారీరకంగా మానసికంగా దృఢంగా తయారవుతారని పేర్కొన్నారు క్రీడాకారుల విజయాలు చూసి మరింత మంది యువత క్రీడల వైపు అడుగులు వేయాలని,ప్రభుత్వము కూడా క్రీడలకు మరింత ప్రోత్సాహం ఇవ్వాలని వారు కోరారు,ఈ కార్యక్రమంలో మల్లాపూర్ సర్పంచ్ చిట్టేడి నరసింహారెడ్డి,మల్లాపూర్ తండా, మీనాక్షి దశరథ్ నాయక్,టిఆర్ఎస్ యువ నాయకులు పెళ్లి మడుగు రాజు గౌడ్,మైలారం నరేందర్,ఉపసర్పంచ్ శంకర్ నాయక్,వార్డు సభ్యులు జయేందర్ రెడ్డి,గూడూరు క్రీడాకారులు, క్రికెట్ అప్డేట్,రైజింగ్ ప్లేయింగ్ 11, సభ్యులు,పెంట రెడ్డి,పాపిరెడ్డి, దయానంద రెడ్డి,కృష్ణారెడ్డి,భరత్ రెడ్డి, నరేందర్ రెడ్డి,దామోదర్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి,నరేష్ నాయక్,మోహన్ నాయక్, ఆర్గనేషన్ మోహన్ నాయక్,చందు, క్రీడాకారులు అత్తాపురం నరేందర్ రెడ్డి,క్రాంతి,మైలారం నవీన్,జి అభిలాష్,భూపాల్‌రెడ్డి,ఉదయ్ కాంత్,జశ్వంత్,శ్రావణ్, తదితరులు పాల్గొన్నారు

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

మంగళవారం - 03 - మార్చి - 2026

## ఫోన్ పోయినట్లయితే సిఈఐఆర్ పోర్టల్ లో అప్లై చేసుకోవాలి

### మంథని ఎస్ఐ రమేష్




మంథని, మార్చి -02 నేటి శుభోదయ:: ఎవరైనా ఫోన్ పోగొట్టుకున్నట్లయితే దాన్ని సిఈఐఆర్ పోర్టల్ లో అప్లై చేసుకోవాలని మంథని ఎస్ ఐ రమేష్ ఒక ప్రకటన లో తెలిపారు. బాధితులు గత నెల రోజుల క్రితం మంథని లో ఫోన్ పోగొట్టుకోవడంతో దాన్ని సీఈఐఆర్ పోర్టల్ లో అప్లికేషన్ చేసుకోగా అట్టి ఫోన్ ఆచూకీ కనుగొని బాధితులకు అప్పగించడం జరిగింది. ఎవరైనా ఫోన్ పోగొట్టుకున్నట్లయితే దాన్ని సిఈఐఆర్ పోర్టల్ అప్లై చేసుకుని అట్టి రిసిప్ట్ మాకు అప్పగించగలరని, ఎవరైనా పోగొట్టుకున్న ఫోన్ ఎవరికైనా దొరికినట్లయితే దాన్ని పోలీస్ స్టేషన్లో అప్పగించగలరని తెలిపారు.

## ఘనంగా విజేత హైస్కూల్, ఫేర్వెల్ డే వేడుకలు




నేటిశుభోదయ:తలకొండపల్లి: రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండలం వెల్జల్ గ్రామం విజేత హై స్కూల్ పాఠశాల అనువల్ మరియు ఫేర్వెల్ డే సెలబ్రేషన్స్ మిడ్జిల్, ఎం వి ఎస్ గార్డెన్ లో విజత ఉన్నత పాఠశాల యాజ మాన్యం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తలకొండపల్లి మాజీ ఎంపీపీ సిఎల్ శ్రీనివాస్ యాదవ్ హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యార్థులు చేపట్టిన నృత్యాలు,సంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. పాఠశాల విద్యార్థిని విద్యార్థులు ఇంగ్లీషులో చక్కగా మాట్లాడారు,ప్రతి విద్యార్థి తనకంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకుని ఆ లక్ష్య సాధనకు నిరంతరం కృషి చేసినట్లయితే జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ తిరుమలేష్ గౌడ్,స్వప్న జిల్లాకు ఆప్షన్ మాజీ సభ్యుడు ముజే బార్ రెహమాన్,ఉప సర్పంచ్ విజయలక్ష్మి,విజయ్ కుమార్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎం డి ఆరిఫ్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.




## ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### - ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### ప్రజావాణిలో ప్రజల అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్




ఖమ్మం, నేటి శుభోదయ ::: ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి ప్రజల అర్జీలను స్వీకరించారు. కొణిజెర్ల మండలం దిద్దుపూడి గ్రామానికి చెందిన అమర్లపూడి భాస్కర రావు సర్వే నెంబర్ 82, 83 లో తమ భూమి ఉందని, సర్వే నెంబర్ 81లో ఉన్న తమ భూమిని సబ్ స్టేషన్ కోసం కేటాయించగా హైకోర్టు కేసు పెండింగ్ ఉండటంతో ఆ స్థలం నుంచి మార్చడం జరిగిందని, ప్రస్తుతం మున్సిపాలిటీ వారు అదే స్థలంలో ఎటు వంటి సర్వేలు చేపట్టకూడదని హైకోర్టు తీర్పు ఉన్నప్పటికీ డంపింగ్ యార్డ్ కు కేటాయించారని, దీనిని సరిచేసి తమ పేరు మీద పట్టా పాస్ పుస్తకాల జారీ చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నేలకొండపల్లి మండలం ముఠాపురం గ్రామం పెద్దతండకు చెందిన గిరిజనులు గత ప్రభుత్వం సర్వే నెంబర్ 663 నందు తమకు ఆరు ఎకరాల స్థలం కేటాయించిందని, అందులో నుంచి మా గ్రామస్తులకు బంజారా భవన్, సేవాలాల్ మందిరం కొరకు స్థలం కేటాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, నేలకొండపల్లి తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. చింతకాని మండలం పందిళ్ళపల్లె గ్రామానికి చెందిన లక్ష్మీ ప్రియ అనంతసాగర్ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్లు 181 లో వ్యవసాయ భూమి ఉందని, సర్వే నెంబర్ 182 లో ఉన్న మరో ఎకరం భూమి కూడా తాము వారసత్వంగా సాగు చేసుకుంటున్నా మని, తమ పట్టా పాస్ పుస్తకంలో ఆ భూమి వివరాలు కూడా నమోదు చేసి పట్టాదారు పాస్ పుస్తకం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, చింతకాని తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ప్రజావాణి కార్యక్రమంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాల సేవల అనంతరం ఘన వీడ్కోలు

### ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### నలుగురు ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ నేపథ్యంలో నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్



ఖమ్మం, నేటి శుభోదయ ::: దీర్ఘకాలం ప్రజలకు ప్రభుత్వ సేవలు అందించి, పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపి ఘనంగా వీడ్కోలు పలికారు.



కలెక్టరేట్ లో 2026 ఫిబ్రవరిలో పదవి విరమణ పొందిన నలుగురు ఉద్యోగుల పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి హాజరై ఉద్యోగుల సేవలను కొనియాడారు. పశు సంవర్ధక శాఖ లో వెటర్నరీ లైవ్ స్టాక్ ఆఫీసర్ గా పని చేసిన వి. మల్లేశ్వరి, పంచాయతీరాజ్ శాఖకు చెందిన టైపిస్టు షేక్ జానీ మియా, సోషల్ వెల్ఫేర్ శాఖలో వంటమనిషిగా పనిచేసిన పి. అంజమ్మ, వైద్య, ఆరోగ్య శాఖలో కార్యాలయ సబార్డినేట్ గా పనిచేసిన గిరిజ ల పదవి విరమణ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ 30 నుంచి 35 సంవత్సరాల పాటు ప్రజా సేవలో నిర్విరామంగా సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పదవీ విరమణ తర్వాత వారు జీవితం ప్రశాంతంగా, ఆరోగ్యవంతంగా జీవించాలని కలెక్టర్ ఆకాంక్షించారు. అనంతరం పదవి విరమణ పొందిన సిబ్బందిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, పదవి విరమణ పొందిన ఉద్యోగుల కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## “మృతునికి శ్రద్ధాంజలి ఘటించిన శ్రీశైలం నిర్వాసితల కమిటీ సభ్యులు

### రాలిపోయిన మరో శ్రీశైలం నిర్వాసితుడు ఇంకెంతమంది మృతులు అయితే ప్రభుత్వం మేలుకుంటుంది?

### వనపర్తి జిల్లా నేటి శుభోదయ. చిన్నంబాయి మండల్



పెబ్బేరు, వనపర్తి జిల్లా:(నేటి శుభోదయ): శ్రీశైలం ప్రాజెక్టు నిర్వాసితుల ఉద్యమంలో క్రియాశీలంగా పనిచేసిన గుమ్మడం గ్రామానికి చెందిన కురుమయ్య (65) గుండెపోటుతో సోమవారం తెల్లవారుజామున మృతిచెందారు. నాలుగు దశాబ్దాలుగా నిర్వాసితుడిగా జీవిస్తూ, జీవో నెంబర్--98 ప్రకారం ఉద్యోగం కోసం నిరంతరం పోరాడిన ఆయన మృతి నిర్వాసిత వర్గాల్లో తీవ్ర విషాదాన్ని నింపింది.ఈ విషయం తెలుసుకున్న వెంటనే శ్రీశైలం నిర్వాసితుల సంఘం సభ్యులు గుమ్మడం గ్రామానికి చేరుకుని మృతుని పార్థివదేహానికి పుష్పాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కురుమయ్య గ్రామంలో మంచి వ్యక్తిగా పేరుపొందినవారని, ఆయన మృతి గ్రామానికి తీరని లోటు అని నిర్వాసితులు ఆవేదన వ్యక్తం చేశారు.ఉద్యోగం కోసం అహర్నిశలు పోరాటం శ్రీశైలం ప్రాజెక్టు నీటిముంపుతో ఇల్లు, భూములు కోల్పోయిన నిర్వాసితులకు జీవో--98 ప్రకారం ఉద్యోగాలు కల్పించాలని కోరుతూ కురుమయ్య దశాబ్దాలుగా ఉద్యమంలో ముందుండి నడిచారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో 188 రోజులు నిరంతర రిలే నిరాహార దీక్షలు, రంగాపూర్ సమీపంలో జాతీయ రహదారి దిగ్బంధనం, రాష్ట్ర సచివాలయంలో మంత్రులు, ఐఏఎస్ అధికారులను కలవడం వంటి అనేక ఉద్యమ కార్యక్రమాల్లో కీలక పాత్ర పోషించారుతన వయసు దాటిపోతుందన్న ఆవేదనతో పాటు, టీఆర్ఎస్--కాంగ్రెస్ ప్రభుత్వాల నిర్లక్ష్య వైఖరి వల్ల తనకు ఉద్యోగం రాకపోవచ్చన్న బెంగతో కురుమయ్య తీవ్ర మానసిక క్షోభకు గురయ్యారని నిర్వాసితులు తెలిపారు. ఈ క్రమంలోనే గుండెపోటుతో ఆయన మృతిచెందడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని వారు ఆరోపించారు.'ఇది సహజ మరణం కాదు -- ప్రభుత్వ హత్య' కురుమయ్య మృతిని సాధారణ మరణంగా చూడలేమని, నిర్వాసితులపై కొనసాగుతున్న ప్రభుత్వ నిర్లక్ష్యమే ఇందుకు కారణమని ఉద్యమ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. మూడు తాలూకాల నుంచి పెద్ద సంఖ్యలో నిర్వాసితులు గుమ్మడం గ్రామానికి చేరుకుని కురుమయ్యకు ఘన నివాళులర్పించారు. శ్రీశైలం నిర్వాసిత కమిటీ సభ్యులు గోవిందు, శ్రీనివాసులు, సుధాకర్, ఈ సందర్భంగా మాట్లాడుతూ “జీవో--98ను పూర్తిగా అమలు చేసి అర్హులైన నిర్వాసితులందరికీ తక్షణమే ఉద్యోగాలు కల్పించాలి. నిర్వాసితుల న్యాయపోరాటానికి నిర్వాసితులు అండగా నిలిచి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తుంది. కురుమయ్య గారి ఆశయం కొనసాగుతుంది. నిర్వాసితుల పోరాటం ఆగదు” అని స్పష్టం చేశారు.ఇది కేవలం శ్రద్ధాంజలి కాదు...

**ఇది ఒక హెచ్చరిక.**

**ఇది ఒక ఉద్యమ నినాదం.**

ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే, కురుమయ్య మృతితో చెలరేగిన ఆవేదన ఒక ఉగ్ర ఉద్యమంగా మారడం ఖాయం. నిర్వాసితుల సహనానికి ఇది అంతిమ పరీక్ష.

**ఉద్యోగం దానం కాదు... హక్కు!**

ఆ హక్కు సాధించే వరకూ ఈ ఉద్యమం ఆగదు.ఈ కార్యక్రమంలో గోవిందు రంగస్వామి గుమ్మడం సుధాకర్ శ్రీకాంత్ విలేఖరి విష్ణు యస్.శ్రీనివాసులు యం.దామోదర్ ఉత్తరాయ గౌడ్ పురుషోత్తం రాఘవేంద్ర శ్రీనివాసులు కురుమయ్య తదితరులు పాల్గొన్నారు.

## పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి

### ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

### 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యాచరణ అమలు ప్రతి శాఖ ప్రాధాన్యతగా తీసుకోవాలి

### పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన, 99 రోజుల కార్యాచరణపై సమీక్షించిన జిల్లా కలెక్టర్




ఖమ్మం, నేటి శుభోదయ ::: పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకాన్ని ఉద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి సూచించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం, జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారులతో పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన, 99 రోజుల ప్రజాపాలన ప్రగతి పాలన కార్యాచరణపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి తో కలిసి సమీక్షించారు. పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకంపై సంపూర్ణ వివరాలను తెలంగాణ నార్త్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఎస్ఈ వివరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన పథకం ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం ఇంటి పై కప్పుపై సౌర ప్యానెల్స్ ఏర్పాటు చేసుకుంటే ఇంటి యజమానులకు సబ్సిడీ ఇస్తున్నదని అన్నారు. సోలార్ ప్యానెల్ ఏర్పాటు చేయడం వల్ల విద్యుత్ ఖర్చు తగ్గడంతో ప్రయోజనం కలుగుతుందని, అవసరమైన వారు ఒఒఒ.జూఎంబతీఖుర్రష్షుతీ.గ్రశీజ.అఅ వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. పర్యావరణ పరిరక్షణ, గ్రీన్ ఎనర్జీ వినియోగాన్ని ప్రోత్సహించడంలో ఈ పథకం ముఖ్య పాత్ర పోషిస్తుందని, ఇంటిపై 1 కిలో వాట్ సోలార్ ప్యానెల్ ఏర్పాటుకు 30 వేల రూపాయలు, 2 కిలో వాట్ ఏర్పాటుకు 60 వేల రూపాయలు, 3 కిలో వాట్ ఏర్పాటుకు 78 వేల రూపాయలు సబ్సిడీ వస్తుందని, మిగిలిన నిధులు బ్యాంకు లోన్ ద్వారా సమకూర్చుకోవచ్చని అన్నారు. ఆసక్తి గల వారు ముందస్తుగానే తమ ఇండ్ల రూఫ్ టాప్ పై సోలార్ ప్యానెల్ ఏర్పాటుకు ముందుకు రావాలని కలెక్టర్ తెలిపారు.



ప్రభుత్వం 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యాచరణ అత్యంత కట్టుదిట్టంగా చేపడుతుందని, మార్చి 6 నుంచి జూన్ 12 వరకు ప్రభుత్వ నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల అమలులో అన్ని శాఖల అధికారులు అప్రమత్తంగా ఉంటూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు.

**99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక**

కార్యాచరణలో మున్సిపల్, పంచాయతీ శాఖలతో పాటు అన్ని



శాఖలు ప్రాధాన్యత ఉంటుందని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించి అప్ డేట్ వివరాలు ఎప్పటికప్పుడు గూగుల్ షీట్ లో నమోదు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాన మంత్రి సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన కు సంబంధించి పోస్టర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, విద్యుత్ శాఖ ఎస్ఇ శ్రీనివాసా చారి, రెడ్కో జిల్లా మేనేజర్ అజయ్ కుమార్, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ను కలిసిన ఆర్ డి ఓ. శ్రీనివాస్



**ఖమ్మం, నేటి శుభోదయ ::: సోమవారం ఖమ్మం ఆర్డీవో గా బాధ్యతల స్వీకరణ అనంతరం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టిని మర్యాద పూర్వకంగా కలిసి పూలమొక్క అందించిన ఖమ్మం ఆర్ డి ఓ ఎన్. శ్రీనివాస్.**


## అధికారికంగా దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి




ఖమ్మం, నేటి శుభోదయ ::: శాసన సభ మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి వేడుకలను కలెక్టరేట్ లో సోమవారం నిర్వహించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో అధికారికంగా నిర్వహించిన జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి లు శ్రీపాదరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఉమ్మడి రాష్ట్రంలో శాసన సభ స్పీకర్ గా శ్రీపాదరావు అందించిన సేవలను స్మరిస్తూ, శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, జెడ్పి సిఇఓ దీక్షా రైనా, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ పంచాయతీల వార్డు సభ్యులకు శిక్షణ కార్యక్రమాలు

### ఎంపీడీవో శ్రీజా రెడ్డి



మంథని, మార్చి -02 నేటి శుభోదయ: మంథని మండలం గ్రామ పంచాయతీలలో నూతనంగా ఎన్నికైన గ్రామ పంచాయతీ ల వార్డ్ సభ్యులకు రెండవ బ్యాచ్ 2026, మార్చి 04 నుండి 2026, మార్చి -08 వరకు (5) రోజుల శిక్షణ కార్యక్రమము బుధవారం మార్చి -04 నుండి మండల పరిషత్ అభివృద్ధి అధికారి కంకణాల శ్రీజ రెడ్డి అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతున్నాదని ఒక ప్రకటనలో తెలిపారు.

## ఐటీ కారిడార్‌లో 6.30 ఎకరాల భూమిని కాపాడిన హైడ్రా


### రూ. 600ల కోట్ల విలువైన ప్రభుత్వ భూమి చుట్టూ ఫెన్సింగ్




రాజేంద్ర నగర్,మార్చి 02(నేటి శుభోదయ):ఐటీ కారిడార్‌కు ఆనుకుని గంధంగూడలో 6.30 ఎకరాల ప్రభుత్వ భూమిని హైడ్రా కాపాడింది.దీని విలువ రూ.600 కోట్ల వరకూ ఉంటుందని అంచనా.రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం గంధంగూడ సర్వే నంబరు 86/పి లో 6.30 ఎకరాల ప్రభుత్వ భూమిని జలమండలికి ప్రభుత్వం కేటాయించింది.అయితే ఈ స్థలంలో రకరకాల పేరిట ఆక్రమణలు చేస్తూ వస్తున్నారు. కొన్ని షెడ్డులు కూడా వేసి కబ్జా చేశారు.జలమండలి నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకు మున్సిపల్,రెవెన్యూ అధికారులతో హైడ్రా అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.సీవరేజ్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ కోసం ప్రభుత్వం కేటాయించినదిగా గుర్తించారు.ఆ భూమిని ఆక్రమించి కొంతమంది వేసిన షెడ్డులను తొలగించింది.మొత్తం 6.30 ఎకరాల జలమండలికి కేటాయించిన భూమి చుట్టూ హైడ్రా ఫెన్సింగ్ వేసింది.ప్రభుత్వ స్థలంగా పేర్కొంటూ హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది.

## మల్లిఖార్జున్ నాయుడు కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన

### గ్రామ సర్పంచు మాదగౌని కవిత ప్రభంజన్ గౌడ్



వనపర్తి జిల్లా వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం నేటి శుభోదయ: చిన్నంబావి మండల పరిధిలోని అమ్మాయి పల్లి గ్రామానికి చెందిన మల్లికార్జున నాయుడు కుమార్తె వేదశ్రీ (పాప) కు అనారోగ్యం తో గత కొన్ని రోజుల క్రితం నుంచి స్టార్ హాస్పిటల్ లో ఆరోగ్య శ్రీ కింద వైద్యం చేయించుకొని స్వగ్రామానికి వచ్చిన అనంతరం విషయం తెలిసిన వెంటనే గ్రామ సర్పంచ్ మాధగౌని కవిత ప్రభంజన్ గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, నరేష్ గౌడ్, సుకుమార్, దర్గయ్య, కార్యకర్తలతో కలిసి మల్లికార్జున నాయుడు కుటుంబాన్ని పరామర్శించి మానవత దృక్పథం తో పాప ఇతరాత్ర ఖర్చులకు ఆర్థిక సహాయం చేశారు. ఇకపై ఎలాంటి సమస్యలు ఉన్న మా దృష్టికి తీసుకురావాలని మా పరంగా మరియు ప్రభుత్వ పరంగా ఎలాంటి సహాయ సహకారాలు అయినా తప్పకుండ చేస్తామని మల్లికార్జున్ నాయుడు కుటుంబానికి హామి ఇచ్చారు. గ్రామంలో ప్రజలకు ఎటువంటి సమస్య లేకుండా సమస్యలు పరిష్కారం అయ్యే దిశగా చూసుకుంటానని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మోహన్ రెడ్డి, అనంత నరేష్ గౌడ్, బిట్టు, సుకుమార్, మోహన్ గౌడ్, దర్గయ్య, ఈశ్వరయ్య, తదితరులు పాల్గొన్నారు.

Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620